ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం 27.01.2026 | సంపుటి :12 సంచిక : 188 | పేజీలు :12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

# భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిన శకటాలు








## జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము

- ఆకట్టుకున్న సైనిక శకట ప్రదర్శన
- ప్రత్యేక ఆకర్షణగా ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థలు
- ముఖ్య అతిథులుగా ఆంటోనియో కోస్టా, ఉర్సులా వాన్‌డెర్ లేయెన్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఢిల్లీలో గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనిక దళాల కవాతు ప్రారంభమైంది. అపాచీతో పాటు ప్రచండ్ తేలికపాటి హెలికాప్టర్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోరులో ధరించే దుస్తులతో అశ్వికదళం తొలిసారి ఈ పరేడ్‌లో పాల్గొంది. ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక విభాగం కూడా ప్రదర్శనలిచ్చింది. దేశ అభివృద్ధి ప్రస్థానం, సాంస్కృతిక వైవిధ్యం, సైనిక బలం, ఆపరేషన్ సిందూర్‌లో వాడిన ప్రధాన ఆయుధ వ్యవస్థలు వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలను వీక్షించేందుకు వేలాది మంది విచ్చేశారు. ఈ సందర్భంగా నాలుగు ఎమ్‌ఐ-17 హెలికాప్టర్లు మిగతా 2లో..

### ప్రజలకు గణతంత్రదినోత్సవ శుభాకాంక్షలు

రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీల సందేశం

### భారత్‌కు ప్రపంచదేశాల శుభాకాంక్షలు

చైనా, రష్యా, అమెరికా తదితర దేశాల సందేశాలు

అంతరిక్ష కేంద్రంలో పరిశోధనలు

### శుభాంశు శుక్లాకు అశోకచక్ర ప్రదానం

వివరాలు 2వ పేజీల్లో..

"మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా తెలంగాణ సాగుతోంది. ప్రజాప్రభుత్వం ఇటీవలే రైజింగ్ తెలంగాణ డాక్యుమెంట్ ఆవిష్కరించింది. రైజింగ్ తెలంగాణ-2047లో సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుంది. హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచేలా తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ ఉంది. మూడు కీలక రంగాలకు ప్రత్యేకమైన 3 జోన్లను ఏర్పాటు చేస్తోంది"- జిష్ణుదేవ్ వర్మ, గవర్నర్

# అభివృద్ధిలో తెలంగాణ రైజింగ్

### ఫ్యూచర్ సిటీదే ఫ్యూచర్

### మూడు ఎకనమిక్ జోన్లుగా రాష్ట్ర విభజన


- తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో పెరిగిన ఇమేజ్
- మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయింపు
- 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ
- ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందచేత
- గణతంత్ర దినోత్సవంలో గవర్నర్ జిష్టుదేవ్ వర్మ



**హైదరాబాద్(జనంసాక్షి):** భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత అని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని గవర్నర్ ఎగరవేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని.. ఈ డాక్యుమెంట్ హైదరాబాద్ ఇమేజ్‌ను మరింత పెంచుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని మూడు ఎకనమిక్ జోన్లుగా విభజించి, కీలక రంగాలకు ప్రత్యేకమైన జోన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. మేడారం అభివృద్ధి కోసం రూ. 251కోట్లు కేటాయించినట్లు గవర్నర్ వెల్లడించారు. రైతులకు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, గతేడాది బతుకమ్మ వేడుకలు గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించాయని ఆయన పేర్కొన్నారు. 26 లక్షల మంది రైతులకు రూ. 2లక్షల వరకు రుణ మాఫీ చేసినట్లు, ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ. 1,780కోట్లు అందజేశామని గవర్నర్ తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని గర్వంగా చెప్పారు. భూ వివాదాలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం తీసుకొచ్చామని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. మిగతా 2లో..

#### తరగతులు ప్రారంభం..

## సీఎం రేవంత్ హార్వడ్ వర్సిటీ స్టూడెంట్



**కేంబ్రిడ్జ్(జనంసాక్షి):** అమెరికాలోని ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీకి చెందిన కెనెడీ స్కూల్‌లో (కేంబ్రిడ్జ్, మసాచుసెట్స్) ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదివారం మధ్యాహ్నం (స్థానిక కాలమానం ప్రకారం) హాజరయ్యారు. తొలి రోజు పరిచయ కార్యక్రమాలతో పాటు '21వ శతాబ్దంలో నాయకత్వం' కోర్సులో భాగంగా "అధికార విశ్లేషణ.. నాయకత్వం" అంశంపై మిగతా 2లో..



## లోక్‌భవన్‌లో గవర్నర్ ఎట్ హోం

హాజరైన మంత్రులు, ప్రముఖులు వార్త 2 లో

## యూరప్ తనపై యుద్ధానికి తానే నిధులు సమకూరుస్తోంది

### భారత్-ఈయూ వాణిజ్య ఒప్పందం వేళ అమెరికా కీలక వ్యాఖ్యలు



**న్యూయార్క్(జనంసాక్షి):** భారత్, యురోపియన్ యూనియన్‌ల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కొలిక్కి వచ్చిన వేళ.. అమెరికా ఆర్థికశాఖ మంత్రి స్కాట్ బెసెంట్ కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా చమురు విషయంలో తాము భారత్‌పై 25 శాతం సుంకాలు విధించామని, కానీ యురోపియన్లు ఆ దేశంతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్నారని చెప్పారు. భారత్ నుంచి శుద్ధి చేసిన రష్యన్ చమురు ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా ఐరోపా తనపై యుద్ధానికి తానే నిధులు సమకూరుస్తోందని ఓ ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. "రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై 25 శాతం సుంకాలను విధించాం. కానీ.. ఏం జరిగిందో చూశారా? యురోపియన్లు భారత్‌తో వాణిజ్య ఒప్పందంపై సంతకం చేశారు. రష్యన్ చమురు తొలుత భారత్‌కు వెళ్తోంది. అక్కడి నుంచి శుద్ధి చేసిన చమురు ఉత్పత్తులు బయటకు వస్తున్నాయి. వాటిని ఐరోపా వాసులు కొనుగోలు చేస్తున్నారు. తద్వారా తమపై యుద్ధానికి తామే నిధులు సమకూరుస్తున్నారు" అని బెసెంట్ పేర్కొన్నారు. మిగతా 2లో..

# యూరప్‌తో ట్రేడ్ డీల్


### లగ్జరీ కార్లపై 40 % తగ్గనున్న టారిఫ్‌లు!



భారతదేశం- ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం త్వరలో ఖరారయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. చర్చల దశలో ఉన్న ఈ ఒప్పందంలో లగ్జరీ కార్లపై టారిఫ్‌లకు సంబంధించిన కీలక ప్రతిపాదనలు ఉన్నట్లు తెలుస్తోంది. ఐరోపా యూనియన్ నుంచి దిగుమతి అవుతున్న ఆ కార్లపై భారత్ సుంకాలు తగ్గించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 110 శాతంగా ఉన్న టారిఫ్‌లు 40 శాతానికి తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించినట్లు సమాచారం. 9లో..

## భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌ను అడ్డుకున్నది ఆ ముగ్గురే..

ట్రంప్,జేడీ వాన్స్,పీటర్ నవారోలపై యూఎస్ సెనెటర్ తీవ్ర ఆరోపణలు 2లో..



## భారత్‌తో ప్రపంచం మరింత సుస్థిరం

### యురోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లెయెన్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** విజయవంతమైన భారత్ ప్రపంచాన్ని మరింత సుస్థిరంగా మారుస్తుందని యురోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లెయెన్ అన్నారు. భారత గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు కావడాన్ని జీవితకాల గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. దిల్లీలోని కర్తవ్యపథ్‌లో నిర్వహించిన పరేడ్‌కు సంబంధించిన వీడియోను ఆమె 'ఎక్స్' వేదికగా పంచుకుంటూ ఈమేరకు ట్వీట్ చేశారు. "విజయవంతమైన భారత్ ప్రపంచాన్ని మరింత సుస్థిరంగా, సుసంపన్నంగా, సురక్షితంగా మారుస్తుంది. దీంతో అందరూ ప్రయోజనం పొందుతారు" అని ఉర్సులా వ్యాఖ్యానించారు. మిగతా 9లో..

### అక్రిడిటేషన్ జీవో

## సవరణ

సవరణ జీవో నెంబర్ 103 జారీ

**హైదరాబాద్(జనంసాక్షి):** ప్రభుత్వం జారీచేసిన అక్రిడిటేషన్ల జీవోపై జర్నలిస్టుల నుంచి ఆందోళన వ్యక్తం కావడంతో ప్రభుత్వం దిద్దుబాటుకు పూనుకుంది. డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణ జీవో నెంబర్ 103 పై తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం హర్షం వ్యక్తం చేసింది. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ మాట్లాడుతూ గతంలో తీసుకువచ్చిన 252 జీవో పై టీయూడబ్ల్యూజే మిగతా 2లో..

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ది

## ధృతరాష్ట్రపాలన

### మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలి : కేటీఆర్



**హైదరాబాద్(జనంసాక్షి):** స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రపాత పోషిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మహాభారతంలో ధృతరాష్ట్రుడికి ఏమీ కనిపించనట్లు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సభాపతి అలానే వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని రాష్ట్ర ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో చేవెళ్ల నియోజకవర్గంలోని పలువురు బీజేపీ నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. రెండోసారి మోసపోతే.. మనం తప్పు చేసిన వాళ్లమవుతామని చెప్పారు. ఈసారి కేసీఆర్ సీఎం అయితే తెలంగాణలో మిగిలిన సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చేవెళ్లలో కాలె యాదయ్యను తన మనిషి అనుకుని కేసీఆర్ మిగతా 2లో..

## కర్రెగుట్టల్లో పేలిన మందుపాతరలు

### పదిమంది భద్రతా సిబ్బందికి తీవ్ర గాయాలు

**ములుగు(జనంసాక్షి):** తెలంగాణ సరిహద్దులో ఉన్న కర్రెగుట్టల్లో మావోయిస్టులు అమర్చిన ఐఈడీలు పేలి 10 మంది భద్రతా సిబ్బంది గాయపడ్డారు. కర్రెగుట్టల్లో మావోయిస్టుల కదలిక, ఐఈడీలు అమర్చినట్లు భద్రతా సంస్థలకు విశ్వసనీయ సమాచారం అందడంతో కూంబింగ్ చేపట్టారు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం అనేక ఐఈడీలు ఒకదాని తర్వాత ఒకటి పేలాయి. దీంతో జవాన్లు గాయపడ్డారు. వారిని ఆర్మీ హెలికాప్టర్‌లో రాయ్‌పూర్‌కు తరలించారు. వీరిలో 9 మంది డీఆర్‌జీ, మరొకరు మిగతా 9లో..



### ఫోన్ ట్యాపింగ్ కేసులో

## మాజీ ఎంపీ సంతోష్‌కు నోటీసులు



### ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో పరిణామం

### నేడు విచారణకు హాజరు కావాలని పిలుపు

**హైదరాబాద్(జనంసాక్షి):** సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో భాగంగా సిట్ అధికారులు తాజాగా బీఆర్ఎస్ మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ రావుకు నోటీసులు జారీ చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తులో భాగంగా, ఈ వ్యవహారానికి సంబంధించిన కొన్ని కీలక వాస్తవాలు సంతోష్ రావుకు తెలిసి ఉండవచ్చని భావిస్తున్నట్లు పోలీసులు నోటీసులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, విచారణ నిమిత్తం జనవరి 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జుబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో స్వయంగా హాజరు కావాలని జుబ్లీహిల్స్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. వెంకటగిరి ఆదేశించారు. ఇప్పటికే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులను విచారించిన సంగతి తెలిసిందే. ఐటీ చట్టం, ప్రభుత్వ ఆస్తుల నష్టం నిరోధక చట్టం మిగతా 2లో..



## చైనా మాంజా మెడకు చుట్టుకుని బాలిక మృతి

హైదరాబాద్ కూకట్‌పల్లిలో ఘటన

## భారత్‌కు ప్రపంచదేశాల శుభాకాంక్షలు

### చైనా, రష్యా, అమెరికా తదితర దేశాల సందేశాలు

న్యూఢిల్లీ(జనంసాక్షి): భారత 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షల సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. చైనా, రష్యా, అమెరికా, ఫ్రాన్స్, ఈయూ, ఇజ్రాయెల్, నేపాల్, ఆస్ట్రేలియా, భూటాన్ మొదలైన దేశాల నుంచి సందేశాలు అందాయి. భారత్‌తో బంధాన్ని మరింత బలోపేతం చేసుకొంటామని ఈసందర్భంగా ఆయా దేశాధినేతలు, మంత్రులు పేర్కొన్నారు. 'భారత్ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. చైనా, భారత్ ఎప్పటికీ మంచి పొరుగువారిగా,స్నేహితులుగా ఉంటాయి. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలను, సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని ఎదురుచూస్తున్నట్లు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సందేశమి-చ్చారు. భారత ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్, ప్రపంచంలో పురాతన ప్రజాస్వామ్య దేశం యూఎస్‌ల మధ్య చరిత్రాత్మక సంబంధం కొనసాగుతోంది. రక్షణ, ఇంధనం వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో భారత్ అమెరికాల మధ్య సహకారం మంచి ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నాం. రాబోయే రోజుల్లో ఉమ్మడి లక్ష్యాలను ముందుకుతీసుకెళ్లేందుకు ఎదురుచూస్తున్నాం అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొన్నారు. భారత ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. న్యూఢిల్లీ అంతర్జాతీయ అజెండాలోని కీలక సమస్యలను పరిష్కరించడంలో చురుకుగా వ్యవహరిస్తోంది. భారత్‌తో ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విలువైనదిగా భావిస్తున్నాం. మా ఉమ్మడి ప్రయత్నాల ద్వారా బహుళ రంగాలలో నిర్మాణాత్మక, ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ తెలిపారు. భారతీయులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. గతంలో భారత్‌లో గణతంత్ర వేడుకల్లో పాల్గొనడం ఎంతో విలువైన జ్ఞాపకం. భారత్, ఫ్రాన్స్‌ల బంధాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఫిబ్రవరిలో కలుద్దాం అంటూ ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ సందేశం వెలువరించారు. భారతీయులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ఈ ఏడాది గణతంత్ర వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొనడం ఆనందంగా ఉంది. భారత్-ఐరోపా యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే దిశగా పయనిస్తున్నాం. ఐరోపా యూనియన్‌తో భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత ముందుకువెళ్లాలని కోరుకుంటున్నాం యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లెయెన్ తెలిపారు.

## శుభాంశు శుక్లాకు అశోకచక్ర ప్రదానం

న్యూఢిల్లీ(జనంసాక్షి): అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో అడుగుపెట్టిన తొలి భారతీయుడు గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ అత్యున్నత శౌర్య పురస్కారం అశోక చక్రతో గౌరవించారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో కెప్టెన్ శుభాన్షు శుక్లాకు ఆమె ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లేందుకు యాక్సియమ్-4 మిషన్ చేపట్టిన సమయంలో గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా అసాధారణ ధైర్యంతో పాటు ఆయన సంకల్పానికి గౌరవంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సత్కరించారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. 2025 జూన్‌లో 'యాక్సియం-4' మిషన్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి శుభాన్షు శుక్లా అడుగుపెట్టారు. దాదాపు 18 రోజుల పాటు ఆయన అక్కడే ఉండి అంతరిక్ష పరిశోధనలకు అవసరమైన కీలక ప్రయోగాలు చేశారు. భూగోళంలో జీరో గ్రావిటీ పరిస్థితుల్లో మానవ కండరాలకు కలిగే నష్టం, మానవ జీర్ణ వ్యవస్థ ఎలా పని చేస్తుందనే అంశాలపై ఆయన వీడియో చిత్రీకరించారు. అలాగే అంతరిక్షంలో మానవ వ్యోమగాముల పరిస్థితిపై సైతం ఆయన అధ్యయనం చేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)ను సందర్శించిన తొలి భారతీయుడిగావ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా రికార్డుకెక్కారు. భారత్ సొంతంగా చేపట్టబోయే మానవసహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్‌కు ఎంపికైన మరో వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్ రెండో అత్యున్నత శౌర్య పురస్కారం 'కీర్తి చక్ర'ను అందజేశారు.

## యూరప్ తనపై యుద్ధానికి తానే నిధులు సమకూరుస్తోంది

దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో ఉక్రెయిన్- రష్యా యుద్ధానికి తెరపడుతుందని బెసెంట్ ధీమా వ్యక్తం చేశారు. దీనికి పరిష్కారం చూపేందుకు ట్రంప్ కృషి చేస్తున్నారని, ఈ వ్యవహారంలో ఐరోపా దేశాల కంటే అమెరికానే చాలా పెద్ద త్యాగాలు చేసిందని చెప్పారు. అయితే, ఆ త్యాగాలేంటో ఆయన వెల్లడించలేదు.భారత్- ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు ఈయూ నేతలు ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తున్నారు. యురోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్, యురోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాలు మంగళవారం ప్రధాని మోదీతో చర్చలు జరపనున్నారు. మరోవైపు.. భారత్‌పై అమెరికా విధించిన సుంకాలు సగానికి తగ్గే అవకాశం ఉన్నట్లు బెసెంట్ ఇటీవల సూచనప్రాయంగా వెల్లడించిన విషయం తెలిసిందే. "రష్యా చమురు కొనుగోళ్లను భారత్ తగ్గించుకుంది. అది భారీ విజయం. చమురు విషయంలో ఇప్పటికీ టారిఫ్‌లు అమల్లో ఉన్నాయి. వాటిని తొలగించడానికి ఒక మార్గం ఉందని అనుకుంటున్నాను" అని సుంకాల తొలగింపు ఎత్తివేత గురించి పరోక్షంగా వెల్లడించారు.

## భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌ను అడ్డుకున్నది ఆ ముగ్గురే..

### ట్రంప్,జేడీ వాన్స్,పీటర్ నవారోలపై యూఎస్ సెనెటర్ తీవ్ర ఆరోపణలు

న్యూయార్క్(జనంసాక్షి):భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌పై అనిశ్చితి కొనసాగుతోంది ఈనేపథ్యంలో అమెరికా సెనెటర్ టెడ్ క్రూజ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, శ్వేతసౌధం సలహాదారు పీటర్ నవారో భారత్‌తో డీల్‌ను బ్లాక్ చేసినట్లు ఆరోపించారు. ఈ మేరకు క్రూజ్ మాట్లాడినట్టుగా ఉన్న ఆడియో రికార్డింగ్ వెలుగులోకి వచ్చింది. దానిని ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.టారిఫ్‌లతో బెదిరింపులకు పాల్పడుతూ ట్రంప్ అనుసరిస్తున్న వ్యూహాలు అమెరికా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయొచ్చని క్రూజ్ ఆ ఆడియో క్లిప్‌లో పేర్కొన్నారు. ఈ టారిఫ్‌లపై పునరాలోచించుకోవాలని ఫోన్ చేసి అధ్యక్షుడిని కోరినట్లు చెప్పారు. అయితే ట్రంప్ తమపై తీవ్ర అసహనం వ్యక్తంచేశారని గుర్తుచేసుకున్నారు. రాబోయే ప్రమాదాల గురించి అప్పుడు తాను ఆయనతో మాట్లాడానన్నారు. "ప్రజల నిత్యావసర ధరలు పెరుగుతాయి. మీరు అభిశంసనలు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది" అని ఆయనకు చెప్పినా ప్రయోజనం లేకపోయిందన్నారు.

## మయన్మార్‌లో భారత కోవర్ట్ ఆపరేషన్..

### 'శౌర్యచక్ర'తో వెలుగులోకి..!

న్యూఢిల్లీ(జనంసాక్షి):మయన్మార్ భూభాగంలో భారత్ ఓ రహస్య ఆపరేషన్ చేపట్టింది. మిలిటెంట్లు లక్ష్యంగా మన సైన్యం గతేడాది ఆ కోవర్ట్ ఆపరేషన్‌ను నిర్వహించింది. తాజాగా 'శౌర్యచక్ర' పురస్కార ప్రకటనతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఇలాంటి ఆపరేషన్ గురించి కేంద్రం ధ్రువీకరించడం చాలా అరుదు.21వ పారా స్పెషల్‌ఫోర్స్‌కు చెందిన లెఫ్టినెంట్ కల్నల్ ఘటాగె ఆదిత్య శ్రీకుమార్‌కు కేంద్రం 'శౌర్యచక్ర అవార్డును ప్రకటించింది. మయన్మార్ లో అత్యంత కచ్చితత్వంతో ఆపరేషన్ చేపట్టి మిలిటెంట్ క్యాంప్‌ను ధ్వంసం చేసినందుకు గానూ ఆదిత్య శ్రీకుమార్‌ను ఈ పురస్కారంతో సత్కరించింది. అయితే, ఈ ఆపరేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలను కేంద్రం వెల్లడించలేదు. కేవలం దేశ వ్యతిరేక ముఠాలకు చెందిన శిబిరాలను లక్ష్యంగా చేసుకున్నామని మాత్రం వెల్లడించింది.2025 జులై 11 నుంచి 13 వరకు భారత్-మయన్మార్ సరిహద్దు ప్రాంతంలో ఈ ఆపరేషన్ జరిగింది. ఇందులో 9 మంది మిలిటెంట్ నాయకులు హతమయ్యారు.





# భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిన శకటాలు

పూల వర్షం కురిపించాయి. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకగా నిలిచిన ఆకాశ్ ఆయుధ వ్యవస్థ, బ్రహ్మోస్ క్షిపణి ప్రదర్శన, 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదించగలిగే సూర్యాస్త్ర రాకెట్ లాంఛర్ అతిథులను ఆకట్టుకున్నాయి. అర్జున్ యుద్ధ ట్యాంకు ప్రదర్శన కూడా ప్రత్యేక అట్రాక్షన్‌గా నిలిచింది. భారత్‌కు అత్యంత కీలకంగా మారిన ఎస్-400 క్షిపణి నిరోధక వ్యవస్థను కూడా ప్రదర్శించారు. అపాచీ, ప్రచండ్ హెలికాప్టర్లు, వివిధ యుద్ధ విమానాల గగనతల విన్యాసాలు మెప్పించాయి. డ్రోన్ ప్రదర్శన కూడా పరేడ్‌లో జనాలను అమితంగా ఆకట్టుకుంది. ఈ కవాతులో కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్ కూడా మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సైనిక కవాతుతో పాటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శకటాలు, కళా ప్రదర్శనలు దేశ సాంస్కృతిక వైవిధ్యతను చాటాయి. కేంద్ర ప్రభుత్వ విభాగాలకు చెందిన 30 శకటాలు దేశ ఖ్యాతిని ఇనుమడింపచేశాయి. ఈ వేడుకల్లో దేశం నలుమూలల నుంచి సుమారు 10 వేల మంది అతిథులు పరేడ్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు.

**గగనతలంలో 'సిందూర్'.. వాయుసేన విన్యాసాలు**

గణతంత్ర దినోత్సవ పరేడ్ సందర్భంగా భారత వాయుసేన గగనతలంలో అద్భుత రీతిలో విన్యాసాలు నిర్వహించింది. దీనికి సంబంధించిన వీడియోలను 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేసింది. గత ఏడాది 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై చేపట్టిన దాడుల దృశ్యాలనూ ఓ వీడియోలో పొందుపర్చింది. 'నూర్ ఖాన్ బేస్‌పై దాడి జరిగింది', 'క్షిపణి తాకింది' అనే మాటలు అందులో వినిపిస్తున్నాయి."గణతంత్ర వేడుకల సందర్భంగా ఆర్మీ, నౌకాదళాల సమన్వయంతో విన్యాసాలు నిర్వహించాం. కచ్చితమైన, సమయానుకూల కార్యకలాపాల ద్వారా.. సానుకూల సైనిక ఫలితాలను సాధించడంలో మా పాత్రను ఇవి చాటిచెప్పాయి" అని వాయుసేన ట్వీట్ చేసింది. 'ఆపరేషన్ సిందూర్'లో ఎయిర్‌ఫోర్స్ పోషించిన పాత్రకు గుర్తుగా నిర్వహించిన ప్రత్యేక విన్యాసంలో రెండు రఫేల్‌లు, రెండు మిగ్-29లు, రెండు సుఖోయ్-30 ఎంకేఐలు, ఓ జాగ్వర్ యుద్ధవిమానం భాగమయ్యాయి. 16 యుద్ధవిమానాలు, నాలుగు సరకు రవాణా విమానాలు, తొమ్మిది హెలికాప్టర్లు కలిపి మొత్తం 29 ఎయిర్‌క్రాఫ్ట్‌లు వాయుసేన విన్యాసాల్లో పాల్గొన్నాయి. గగనతలంలో అర్జన్, వజ్రాంగ్, వరుణ, విజయ్ తదితర ఆకృతులను ఏర్పరచాయి. ధ్రువ్ హెలికాప్టర్ 'సిందూర్' జెండాతో కనిపించింది.

## ప్రజలకు గణతంత్రదినోత్సవ శుభాకాంక్షలు

### ముర్ము, మోదీల సందేశం

న్యూఢిల్లీ(జనంసాక్షి):భారత 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో దేశ ప్రజలకు సందేశమిచ్చారు. 'మీ అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మీ జీవితం.. ఆనందం, శాంతి, భద్రత, సామరస్యంతో నిండి ఉంటుందని నేను గట్టిగా నమ్ముతున్నాను' అని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు .గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో ఒక సందేశం పోస్ట్ చేశారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా వికసిత్ భారత్‌ను నిర్మించాలనే మన సమష్టి సంకల్పంలో కొత్త శక్తిని, ఉత్సాహాన్ని అందించాలని ఆకాంక్షించారు మోదీ. గణతంత్ర దినోత్సవం మన స్వేచ్ఛ, రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలకు శక్తిమంతమైన చిహ్నమని ప్రధాని తెలిపారు. ఈ పండుగ దేశాన్ని కలిసి నిర్మించాలనే సంకల్పంతో ముందుకు సాగడానికి మనకు కొత్త శక్తిని, ప్రేరణను ఇస్తుందన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మన దేశవాసులందరికీ అనేకానేక శుభాకాంక్షలు. భారతదేశ గర్వం, కీర్తికి ప్రతీక అయిన ఈ జాతీయ పండుగ.. మీ అందరి జీవితాల్లో కొత్త శక్తిని, ఉత్సాహాన్ని నింపాలి. అభివృద్ధి చెందిన భారతదేశం కోసం సంకల్పం మరింత బలపడాలి' అని ఎక్స్ వేదికగా ప్రధాని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం ఎంతో స్ఫూర్తిదాయకమైనదని మోదీ అన్నారు. ఆమె ప్రసంగం ప్రతి పౌరుడు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, రాజ్యాంగ విలువలను రక్షించడానికి, ఇంకా అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి వారి నిబద్ధతను బలోపేతం చేయడానికి ప్రేరేపిస్తుందన్నారు.

## లోక్‌భవన్‌లో గవర్నర్ ఎట్ హోం

**హైదరాబాద్(జనంసాక్షి):**రిపబ్లిక్ డే సందర్భంగా లోక్‌భవన్‌లో ఎట్‌హోం కార్యక్రమం జరిగింది. నేతలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తేనీటి విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు సీజే ఏకే సింగ్, స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, కాంగ్రెస్, బీఆర్ఎస్, భాజపా నేతలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ అవార్డ్స్ ఫర్ ఎక్స్‌లెన్స్‌ను జిష్ణుదేవ్ వర్మ ప్రదానం చేశారు. ఎట్ హోం సందర్భంగా రాజ్‌భవన్ రోడ్డులో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

### తరగతులు ప్రారంభం..

## సీఎం రేవంత్ హార్వర్డ్ వర్సిటీ స్టూడెంట్

తొలి సెషన్ ప్రారంభమైంది. సోమవారం ఉదయం 7 గంటల నుంచే తరగతులు ప్రారంభమయ్యాయి. ఇందులో కేస్ అనాలిసిస్, వివిధ అంశాలపై తరగతులు, కన్సల్టేటివ్ గ్రూప్ వర్క్ వంటి కార్యక్రమాల్లో సభ్యులు పాల్గొన్నారు. సోమవారం సాయంత్రం ఆరు గంటల వరకు (స్థానిక కాలమానం ప్రకారం...) తరగతులు కొనసాగనున్నాయి. మరోవైపు బోస్టన్ ప్రాంతమంతా తీవ్ర శీతాకాల అత్యవసర పరిస్థితులు నెలకొన్నాయి. భారీ మంచు తుఫాను (ఫెర్న్) కారణంగా రెండు అడుగులకుపైగా (సుమారు 24 ఇంచులు) మంచు కురిసినట్లు సమాచారం. ఉష్ణోగ్రతలు మైనస్ 20 డిగ్రీల సెల్సియస్‌కి దిగువకు పడిపోయాయి.

## మాజీ ఎంపీ సంతోష్‌కు నోటీసులు

వంటి కఠిన సెక్షన్ల కింద కొనసాగుతున్న ఈ విచారణలో సంతోష్ రావుకు నోటీసులు అందడం రాజకీయ వర్గాల్లో పెను కలకలం రేపుతోంది. రేపు మధ్యాహ్నం జరగబోయే ఈ విచారణలో సిట్ అధికారులు సంతోష్ రావు నుండి ఎటువంటి సమాచారాన్ని రాబడతారనే అంశంపై ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

## అక్రిడిటేషన్ జివో సవరణ

చేసిన పోరాట ఫలితంగా జర్నలిస్టు సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసిందన్నారు. సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవరణ జీవో తేవడం, అందులో ప్రధానంగా అందరి జర్నలిస్టుల మాదిరిగానే డెస్క్ జర్నలిస్ట్ సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీచేస్తామని చేస్తున్నారని స్పష్టం చేయడం ముదావహం అన్నారు. మండల స్థాయిలో లక్షన్నరకు పైగా జనాభా ఉన్నచోట అదనపు కార్డులు ఇస్తామని పేర్కొనడంతోపాటు కల్చరల్, స్పోర్ట్స్, సినిమా జర్నలిస్టులకు సైతం ప్రత్యేకంగా కార్డులు జారీ చేస్తానని ప్రకటించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జీవో మారడం టీయూడబ్ల్యూజే సాధించిన విజయమని పేర్కొన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో వచ్చిన 239 జీవో ప్రకారం వచ్చినన్ని అక్రిడేషన్ కార్డులు ఈ సవరణ జీవో అనంతరం కూడా ఆ స్థాయిలో రావడంలేదని విషయం తేటతెల్లమైందన్నారు.

## చైనా మాంజా మెడకు చుట్టుకుని బాలిక మృతి

**హైదరాబాద్(జనంసాక్షి):** చైనా మాంజాకు మరో ప్రాణం బలి అయ్యింది. మాంజా మెడకు చుట్టుకుని ఐదేళ్ల బాలిక మృతి చెందింది. కూకట్‌పల్లిలో ఈ ఘటన చోటుచేసుకుంది. మేడ్చల్ జిల్లా ఖాజీపల్లి నుంచి తండ్రితోపాటు ఇద్దరు కుమార్తెలు ద్విచక్రవాహనంపై కూకట్‌పల్లి వస్తున్నారు. వివేకానందనగర్‌లో హైవే వద్ద చైనా మాంజా బాలిక నిష్విక ఆదిత్య మెడకు చుట్టుకుని కిందపడిపోయింది. మెడకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రపాలన

అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ గెలిపించిన కొన్ని రోజులకే.. ఆయన కాంగ్రెస్ గూటికి వెళ్లాడంటూ మండిపడ్డారు. యాదయ్య పార్టీ మారినట్లు ఆధారాలున్నాయని.. ఆయనపై వేటు వేయాలని స్పీకర్‌ను కోరామన్నారు. కానీ యాదయ్య.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని స్పీకర్ అంటున్నారని పేర్కొన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, యాదయ్యలు చిన్ననాటి నుంచీ దోస్తులని.. వీరిద్దరూ ఒకే బండిపై తిరిగేవారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. చేవెళ్లలో ఐదేళ్ల అబ్బాయిని అడిగినా.. కాలె యాదయ్య పార్టీ మారాడనే చెబుతారన్నారు. కానీ స్పీకర్ మాత్రం ఆయన బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని చెబుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు.. తాము పార్టీ మారామని చెప్పే దమ్ములేదని కేటీఆర్ అన్నారు.ఎన్నికల ప్రచార సమయంలో చేవెళ్లలో దళితులకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే చాలా హామీలు ఇచ్చారని చెప్పారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. ప్రతీ దళిత కుటుంబానికి రూ.12 లక్షలు కాదు కదా.. కనీసం 12 పైసలు కూడా ఇవ్వలేదన్నారు. వృద్ధులకు పింఛన్లు పెంచుతామని చెప్పి మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అందరినీ కడుపులో పెట్టుకుని చూసేవారని వివరించారు. నాట్లు వేసే సమయంలో టింగ్ టింగ్‌మంటూ రైతుల అకౌంట్‌లలో రైతుబంధు పడేదంటూ ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై నిలదీస్తుంటే.. తమపై కేసులు పెట్టి బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. బూతులు తమకూ వచ్చన్న ఆయన.. మాట్లాడేందుకు సంస్కారం అడ్డొస్తోందన్నారు. ప్రజల దయతో తామంతా మంత్రులమయ్యామని కేటీఆర్ చెప్పారు.

## భారత్ నూలుపై సుంకాలు విధించాల్సిందే

### బంగ్లా వస్త్రవ్యాపారుల డిమాండ్

**ఢాకా(జనంసాక్షి):**బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథిగా మహమ్మద్ యూనస్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి భారత్-బంగ్లాల మధ్య దౌత్య, వాణిజ్య సంబంధాలు వేగంగా క్షీణిస్తూ వచ్చాయి. మరోవైపు ఆ దేశంలోని హిందువులపై దాడులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌కు వ్యతిరేకంగా అక్కడి వస్త్ర పరిశ్రమ వర్గాలు మరో డిమాండ్‌ను తెర పైకి తీసుకువచ్చాయి. ఇప్పటివరకు భారత నూలుకు బంగ్లాదేశ్‌లో ఉన్న డ్యూటీ-ఫ్రీ సౌకర్యం తొలగించాలని పట్టుబట్టాయి. లేదంటే ఫిబ్రవరి 1 నుంచి కర్మాగారాలు మూసివేస్తామని బంగ్లా ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. ఈ మేరకు ఆ దేశ వాణిజ్యశాఖ నుంచి నేషనల్ బోర్డ్ ఆఫ్ రెవెన్యూకు లేఖ అందినట్లు యూనస్ ప్రభుత్వం పేర్కొంది. జనవరి చివరి నాటికి భారత నూలుకు సుంకం లేని దిగుమతి సౌకర్యాన్ని ఉపసంహరించుకోకపోతే దేశవ్యాప్తంగా అన్ని స్పిన్నింగ్ యూనిట్లలో కార్యకలాపాలు నిలిపేస్తామని దేశీయ మిల్లర్లు హెచ్చరించారు. చాలా ఏళ్లుగా సుంకం లేకుండా భారత్ నుంచి చౌకగా నూలును దిగుమతి చేసుకుంటుండడం వల్ల స్థానిక స్పిన్నింగ్ యూనిట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని వారు లేఖలో పేర్కొన్నారు.

# అభివృద్ధిలో తెలంగాణ రైజింగ్

గ్రూప్-1, 2, 3 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని, ఇప్పటివరకు 62 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ఆయన తెలిపారు. ఐటిఐలను అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్లుగా మార్చి, తెలంగాణను గ్లోబల్ స్కిల్ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని గవర్నర్ పేర్కొన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని గవర్నర్ తెలిపారు. బ్యాంకుల ద్వారా మహిళలకు రూ.40 వేల కోట్లు సమకూర్చామని, మహిళలను పెట్రోల్ బంక్‌లు, ఆర్టీసీ అ÷-దదె బస్సులకు ఓనర్లుగా చేశామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటికే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని వెల్లడించారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం.. 27 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం చేపట్టిందని గవర్నర్ తెలిపారు. తెలంగాణలో 1.30 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో 3.35 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గానికి 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, చేనేత కార్మికులకు రూ.5లక్షల బీమా పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, హిల్ట్ పాలసీతో కాలుష్య పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తామని గవర్నర్ వెల్లడించారు. రిపబ్లిక్ డే వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. అమెరికా పర్యటనలో ఉండటంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే పరేడ్‌కు హాజరుకాలేదు. సీఎం రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే సందర్భంగా తెలంగాణ ప్రజలకు సోషల్ మీడియా ద్వారా సందేశమిచ్చారు. రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం ఆమోదించబడిన ఈ రోజును భారతదేశ చరిత్రలో ముఖ్యమైన సందర్భంగా సీఎం అభివర్ణించారు.

## భారత్ వైమానిక శక్తికి తాళలేకే పాక్ కాల్పుల విరమణ

- 'ఆపరేషన్ సిందూర్'పై స్విట్జర్లాండ్‌కు రక్షణరంగ అధ్యయన సంస్థ సీహెచ్‌పీఎం సంచలన నివేదిక
- మొదలు పెట్టిన నాలుగో రోజే పాక్ కాల్పుల విరమణ చేయాలని కోరిందని వెల్లడి

న్యూఢిల్లీ(జనంసాక్షి):'ఆపరేషన్ సిందూర్'పై స్విట్జర్లాండ్‌కు చెందిన రక్షణరంగ అధ్యయన సంస్థ 'సెంటర్ ఫర్ మిలిటరీ హిస్టరీ అండ్ పర్‌స్పెక్టివ్ స్టడీస్' (సీహెచ్‌పీఎం) సంచలన నివేదికను విడుదల చేసింది. పాకిస్థాన్‌కు షాకిచ్చే పలు పచ్చి నిజాలను ఈ నివేదికలో ప్రస్తావించింది. భారత వాయుసేన శక్తి సామర్థ్యాల వల్లే, భారత్ ఆపరేషన్ సిందూర్‌ను మొదలుపెట్టిన నాలుగో రోజునే(2025 మే 10న) కాల్పుల విరమణ మహా ప్రభో అంటూ పాక్ చర్చలకు వచ్చిందని సీహెచ్‌పీఎం వెల్లడించింది. వైమానిక శక్తి సామర్థ్యాల విషయంలో పాక్‌పై భారత్ స్పష్టమైన ఆధిక్యాన్ని ఆనాడు కనబర్చిందని పేర్కొంది. ఆ కీలక పరిణామం దక్షిణాసియా ప్రాంతంలో వైమానిక శక్తి సామర్థ్యాల రేసులో వచ్చిన నిర్ణయాత్మక మార్పును వెలుగులోకి తెచ్చిందని విశ్లేషించింది.

సీహెచ్‌పీఎం సంస్థ తరపున స్విట్జర్లాండ్‌కు చెందిన సైనిక వ్యవహారాల చరిత్రకారుడు అడ్రియెన్ ఫాంటనెల్లాజ్ సారథ్యంలోని నిపుణుల టీమ్ ఆపరేషన్ సిందూర్‌పై సమగ్ర అధ్యయనం చేసింది. ఇందులో భాగంగా 2025 మే 7 నుంచి మే 10 వరకు 88 గంటల వ్యవధిలో భారత్, పాక్ మధ్య వివిధ చోట్ల జరిగిన సైనిక ఘర్షణల సమాచారాన్ని సేకరించి విశ్లేషించారు. ఏయే చోట్ల ఎలాంటి సైనిక ఘర్షణ జరిగింది? ఏయే తరహా ఆయుధాలతో దాడులు చేసుకున్నారు? ఏ దేశ సైన్యం ఆధిపత్యాన్ని కనబర్చింది? అనే అంశాలను పరిశోధకులు గుర్తించారు. ఈ వివరాలన్నీ కలిపి రూపొందించిన నివేదికను తాజాగా సీహెచ్‌పీఎం సంస్థ ప్రచురించింది.

**ఒక్క రాఫెల్‌ను కూల్చేసి పాక్ ప్రగల్భాలు**

"ఆపరేషన్ సిందూర్‌ను మొదలుపెట్టిన తొలి రోజున (మే 7న) తెల్లవారుజామున ఒక రాఫెల్ యుద్ధ విమానాన్ని భారత్ కోల్పోయింది. దాన్ని పాక్ సైన్యం కూల్చేసింది. భారత్‌కు జరిగిన ఈ ఒక్క నష్టాన్ని ఆనాడు పాక్ ఆర్మీ పెద్దదిగా చేసి చూపించింది. ఆపరేషన్ సిందూర్ ఆదిలో ఉండగానే విజయాన్ని, ఆధిపత్యాన్ని క్లెయిమ్ చేసుకొని మీడియాలో పతాక శీర్షికలకు ఎక్కేందుకు పాక్ పాకులాడింది. దీనివల్ల తదుపరి రోజుల్లో(మే 8, 9, 10 తేదీల్లో) భారత్ సాధించిన అంతకంటే విలువైన ఫలితాలు పెద్దగా కనిపించకుండా పోయాయి. భారత్ ప్రణాళికాబద్ధంగా, వ్యూహాత్మకంగా వ్యవహరించి పాకిస్థాన్ గగనతల రక్షణ వ్యవస్థలను ధ్వంసం చేసింది. తద్వారా పాక్ వైమానిక శక్తి సామర్థ్యాలను చాలావరకు తగ్గించింది. మొత్తం మీద ఆపరేషన్ సిందూర్‌లో పాక్‌పై భారత్ పూర్తిస్థాయి పైచేయిని సాధించింది" అని సీహెచ్‌పీఎం సంస్థ అధ్యయన నివేదికలో పేర్కొన్నారు.

**త్రివిధ దళాలకు స్వేచ్ఛను ఇవ్వడం కలిసొచ్చింది!**

"ఆపరేషన్ సిందూర్ కోసం ప్రణాళిక రచించేందుకు త్రివిధ దళాలకు భారత ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛను ఇవ్వడం గొప్ప విషయం. ఈ ఛాన్స్ ఇచ్చినందు వల్లే పాక్ ప్రతిఘటనను ఎదుర్కొనే వ్యూహాలను భారత త్రివిధ దళాలు ముందస్తుగా సిద్ధం చేసి ఉంచగలిగాయి. అందుకే పాక్ వద్ద అణ్వస్త్రాలు ఉన్నాయని తెలిసినా, భారత్ నిర్భయంగా దాడులు చేయగలిగింది. మే 7న తెల్లవారుజామున పాక్‌లోని బహవల్‌పూర్, మురిద్కేలలో ఉన్న జైషే మహ్మద్, లష్కరే తోయిబా ఉగ్రవాద శిబిరాలు, ప్రధాన కార్యాలయాలపై భారత్ అత్యంత కచ్చితత్వంతో మెరుపు దాడులు చేసింది. ఈ దాడుల్లో చాలా భవనాలు ధ్వంసమయ్యాయి. ఎంతోమంది ఉగ్రవాదులు చనిపోయారు. భారత త్రివిధ దళాలు సంయుక్తంగా ఈ ఎటాక్స్ చేశాయి" అని సీహెచ్‌పీఎం నివేదిక తెలిపింది.

## అమెరికా సరిహద్దుల్లో అరెస్టుల పరంపర

### రోజుకు 65 మంది భారతీయుల అరెస్ట్

**వాషింగ్టన్(జనంసాక్షి):**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసలపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆ దేశ సరిహద్దుల వద్ద రోజుకు 65 మంది భారతీయులు అరెస్టు అవుతున్నట్లు యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ విభాగం వెల్లడించింది. 2025 జనవరి- డిసెంబర్ మధ్యలో 23,830 మంది భారతీయులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపింది. 2024లో ఈ సంఖ్య 85,119గా ఉంది. గతేడాది అదుపులోకి తీసుకున్న వారి సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ.. ఇలా పట్టుబడుతున్న అక్రమ వలసదారుల్లో అత్యధికులు భారతీయులు ఉండటం ఆందోళన కలిగిస్తోంది.ఉద్యోగాలు, మెరుగైన వేతనం కోసమే భారత్‌తో సహా పలు దేశాలకు చెందినవారు అమెరికాలోకి అక్రమంగా వచ్చేందుకు యత్నిస్తున్నారు. అయితే వారిలో ఒక్కోసారి ఎలాంటి తోడు లేని పిల్లలు కనిపిస్తుండటం ఆందోళన కలిగిస్తుందని యూఎస్ అధికారులు తెలిపారు. సరిహద్దు వద్ద నిబంధనలను కఠినంగా అమలు చేస్తుండటంతో సరిహద్దులు దాటుతున్న వారి సంఖ్య తగ్గినప్పటికీ.. పూర్తిస్థాయిలో మాత్రం ఆగిపోలేదు. ఇదిలా ఉంటే.. అక్రమంగా అమెరికా వెళ్లడానికి మెక్సికో ఒక మార్గంగా ఉంది. అయితే 2025 నుంచి పలువురు మెక్సికో కాకుండా కెనడాను ఎంచుకుంటున్నారని మీడియా కథనాలు పేర్కొన్నాయి. "దుబాయ్, ఇస్తాంబుల్ నుంచి మెక్సికో, కెనడా మీదుగా యూఎస్‌లోకి వెళ్లేందుకు యత్నిస్తున్నారు. అయితే ఇప్పుడు ఆ మార్గాల్లో ఆటంకం ఏర్పడుతుండటంతో.. అత్యంత ప్రమాదకరమైన కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారు" అని వెల్లడించాయి.



## డిజిపి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



హైదారాబాద్: జనవరి 26 (జనంసాక్షి) : డిజిపి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం జరిగాయి. అడిషనల్ డిజిపి డి.ఎస్. చౌహన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీసు సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. శాంతి భద్రతల విభాగం ఏఐజీ రమణ కుమార్, లీగల్ ఎస్పీ సతీష్, సీఎస్ఓ యోగేశ్వరరావు, డీఎస్పీ వేణుగోపాల్ , డిజిపి కార్యాలయానికి చెందిన అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా సెట్విన్ సేవల విస్తరణ

**సెట్విన్ చైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డి**



హైదరాబాద్ (జనంసాక్షి) : రాష్ట్ర వ్యాప్తంగా సెట్విన్ సేవలను మరింత విస్తరింపచేయబోతున్నట్లు ఆ సంస్థ చైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డి అన్నారు. సోమవారం పురానీహవేలీ లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ ప్రధాన కార్యాలయంలో 77 వ గణతంత్ర దినోత్సవం సందర్బంగా ఆ సంస్థ చైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డి జాతీయ జెండాను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణుగోపాల్ రావు తో కలిసి ఆవిష్కరించి ప్రసంగించారు. ఇటీవల మక్తల్ లో సంస్థ 31 వ శిక్షణ కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించడం జరిగిందన్నారు. మరికొన్ని ప్రాంతాలలో సంస్థ శిక్షణ కేంద్రాలను విస్తరింప చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ జగనాథన్, ట్రైనింగ్ ఇంచార్జి నవీన్ కుమార్, అసిఫ్ అలీ, సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు. సంస్థ ఉద్యోగులు సంస్థ పురోభివృద్ధికి కృషి చేయాలన్నారు.

## సర్పంచ్‌లకు హైస్కూల్ సన్మానం



సింగరేణి, జనవరి 26 (జనంసాక్షి) : భారత్ 77వ గణ తంత్ర దినోత్సవాల సందర్భంగా బాజుమల్లాయిగూడెం హై స్కూల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో సోమవారం తమ పరిధిలోని బాజు మల్లాయిగూడెం, చీమల పహాడ్ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు కోరం కోటమ్మ, పోతురాజు ఉపేంద్ర, మాలోత్ లలిత, గుజ్జర్ల పూడి స్వాతి, నాను నగర్ తండా సర్పంచ్ మాలోత్ విజయ కుమారిలను సన్మానించింది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు మాధవ్ మాట్లాడుతూ హైస్కూల్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ చదువు ఆవశ్యకతను వివరించారు. విద్యనభ్యసించే పిల్లలలో క్రమ శిక్షణతోపాటు వారి తల్లి దండ్రులు కూడా తమ పిల్లల ప్రోగ్రెస్ మీద దృష్టి పెట్టాలని సూచించారు. భవిష్యత్తుకు బాటలు వేసే విద్యను బోధించే ఉపాధ్యాయుల పట్ల గౌరవ భావం కలిగి ఉండాలని, అప్పుడే పిల్లలు ఉన్నత శిఖరాలను అధిరోహించ గలరని హితవు చెప్పారు. ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో 10/10 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందచేస్తామని పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి సిలివేరు రమేష్ తెలిపారు. రాజకీయాలకతీతంగా సాధ్యమైనంత వరకూ హైస్కూల్ అభివృద్ధికి నెమ్మదిగా చర్యలు తీసుకోవడానికి మాత్రమే పూర్వ విద్యార్థుల సంఘం పని చేస్తుందని పూర్వ విద్యార్థి బస్వా సురేష్ బాబు స్పష్టం చేశారు. రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల విజేతలకు 1986 బ్యాచ్ పూర్వ విద్యార్థులు బహుమతులు ప్రదానం చేశారు. సీనియర్ పూర్వ విద్యార్థులు వేల్పుల ధన రాజు, తాటికొండ రాణిలతోపాటు సిలివేరు ఆది నారాయణ, మంద అమృతరావు, కల్లోజి సాల్మన్, గుజ్జర్ల పూడి మాధవ రావు, ఉంగరాల సుధాకర్, మాలోత్ భావ్ సింగ్, మాలోత్ స్వామి, అజ్మీరా శోభన్, పాటి కిష్టయ్య, కోరం రాజేంద్ర ప్రసాద్, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు గుర్రం జగ్గయ్య, మన్నెం బ్రహ్మయ్య, ఉపాధ్యాయులు సీత్యా నాయక్, కనక రాజు, మస్తాన్, సామ్రాజ్య లక్ష్మి, జాషువా తదితరులు పాల్గొన్నారు.

## ముంబైలో కార్మికులచే గణతంత్ర దినోత్సవం



హైదరాబాద్ (జనంసాక్షి) : గణతంత్ర దినోత్సవం భారతదేశంలో జరుపుకునే ఒక జాతీయ పండుగ. రాజ్యాంగ సభలో 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమోదించి, 1950 జనవరి 26న అమలులోకి వచ్చింది అంటే ఇది ప్రజాస్వామ్యం గణతంత్ర రాజ్యానికి నిదర్శనం. దేశభక్తి, జాతీయ సమైక్యతను పెంచే సంబురమంటూ వక్తలు పేర్కొన్నారు. సోమవారం ఉదయం ముంబై పశ్చిమ విలేపార్లే నాకా/ అడ్డా వద్ద మజ్దూర్ మజ్దూర్ భాయి భాయి మజ్దూర్ సంఘటన ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జర్పారు. మొదలు త్రివర్ణ జాతీయ జండాను స్థానిక పి.ఎస్.ఐ పోలీస్ గోవింద్ వానే, కొనస్టేబుల్ పాటిల్ చేతుల మీదుగా ఎగురవేశారు. జాతీయ గీతం ఆలపించారు. తదుపరి రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్, శివాజీ మహారాజ్ చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళి అర్పించారు. అతిథులుగా రాంమిలన్ యాదవ్, పోర్ల లింగప్ప యాదవ్, కుప్పి నారాయణ, బి.కె శివానిదిది, సునీల్ షా, కేతన్ భాయిమోట, సంఘటన/యూనియన్ అధ్యక్షులు రమేష్ చౌవల్, నరపాక లక్ష్మణ్, తాటపెల్లి బాబు, శ్రీనివాస్ అంజి గోనేపల్లి, విజయభాయి, ఎం.మాలజీ తదితరులు పాల్గొన్నారు. చివర్లో కార్మికులకు తినుబండారాలు పంపిణి చేశారు.

## మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధిస్తాం: ఎమ్మెల్యే

జహీరాబాద్, జనవరి26 (జనంసాక్షి) : మున్సిపల్ ఎన్నికల్లో జయకేతనం ఎగురవేసి ఛైర్మన్ పీఠాన్ని దక్కించుకుంటామని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. సోమవారం దత్తగిరి కాలనీలో ఒకటో వార్డుకు చెందిన మదూర్ వేణుగోపాల్ సాగర్ ఆధ్వర్యంలో నాయకులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన నాయకులు, ప్రైవేటు ఉద్యోగులకు డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ శివకుమార్‌తో కలిసి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యేతో పాటు నాయకులు మహ్మద్ తంజీమ్, శుభాష్, విష్ణువర్ధన్, లక్ష్మీకాంతాచారి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ భద్రతకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి

- సురక్షిత నగరంగా నిలబెట్టడానికి పోలీసు శాఖ కృషి
- గణతంత్ర వేడుకల్లో నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్



హైదరాబాద్, జనవరి26 (జనంసాక్షి) : దేశ భద్రత కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌ను దేశంలోనే కాదు.. అంతర్జాతీయ స్థాయిలో సురక్షిత నగరంగా నిలబెట్టడానికి పోలీసు శాఖ కృషి చేస్తోందని సీపీ సజ్జనార్ తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో భాగంగా పేట్లబురుజులోని కార్ హెడ్‌క్వార్టర్స్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన సీపీ.. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేడు అత్యంత పవిత్రమైనదని, స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. దేశ భద్రత కోసం వేలాది మంది పోలీసులు తమ ప్రాణాలను అర్పించారని పేర్కొన్నారు. ఇందుకోసం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని, ప్రజల భద్రతే తమ తొలి ప్రాధాన్యమని వివరించారు. పోలీసింగ్‌లో మానవీయ దృక్పథం ఉందన్న ఆయన.. విక్టిమ్, సిటిజన్ సెంట్రిక్ అప్రోచ్‌తో బాధితులకు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా బాధితుల ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు చేసే వ్యవస్థను దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో అమలు చేశామని గర్వంగా పేర్కొన్నారు. మహిళలు, చిన్నారుల కేసుల్లో తక్షణ చర్యలు, 24/7 స్పందన ఉంటుందని తెలిపారు. యాప్ ద్వారా ప్రజల భద్రతను మరింత బలోపేతం చేస్తున్నామని సజ్జనార్ వివరించారు. కేసులు నమోదు చేయడమే కాదు.. బాధితులకు న్యాయం అందేవరకూ పోలీసులదే బాధ్యత అని స్పష్టం చేశారు. నేరాల నివారణెళి లక్ష్యంగా విధానాన్ని అనుసరిస్తున్నామన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో కఠిన చర్యలు తీసుకుంటున్నామని, అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ ద్వారా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సీపీ తెలిపారు. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి చేశామని.. ప్రాణ రక్షణెళి ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు సీపీ. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై జీరో టాలరెన్స్ దిశగా కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రత్యేక నిఘా, వేగవంతమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల విశ్వాసమే పోలీసింగ్‌కు బలమని, శాంతి భద్రతల పరిరక్షణలో టెక్నాలజీ వినియోగాన్ని పెంచామని చెప్పారు. ప్రజల సహకారంతోనే సురక్షిత సమాజం సాధ్యమని ఆయన అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ విలువల పట్ల అందరూ నిబద్ధత చూపాలని తెలిపారు. చట్టం అందరికీ సమానమని, న్యాయం అందరి హక్కు అని సజ్జనార్ స్పష్టం చేశారు.

## మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

- హుస్నాబాద్‌లో జెండా ఊపి ప్రారంభించిన మంత్రి పొన్నం



సిద్దిపేట, జనవరి26 (జనంసాక్షి) : తెలంగాణ కుంభమేళాగా పిలవబడే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బస్ స్టేషన్‌లో మేడారం స్పెషల్ బస్సులను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం తీసుకుంటున్న పలు కీలక నిర్ణయాలను ఆయన వెల్లడించారు. జాతరకు వెళ్లే భక్తులకు ఎక్కడా రవాణా ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4000 ఆర్టీసీ బస్సులను కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఒక్క హుస్నాబాద్ డిపో నుండే మేడారానికి 50 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రయాణికుల రద్దీని బట్టి బస్సుల సంఖ్యను పెంచడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని, ఎవరూ ఇబ్బంది పడకుండా గమ్యస్థానాలకు చేరుకోవాలని మంత్రి సూచించారు. ఆర్టీసీ బస్సు ప్రయాణం అత్యంత సురక్షితమైనదని, ప్రైవేట్ వాహనాల కంటే ఆర్టీసీ బస్సులకు ఒక ప్రత్యేక సౌకర్యం ఉందని మంత్రి వివరించారు. భక్తులు నడక సాగించే అవసరం లేకుండా, నేరుగా అమ్మవార్ల గద్దెల వరకు వెళ్లగలిగే రవాణా సౌకర్యం కేవలం ప్రభుత్వ బస్సులకే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేట్ వాహనాలలో రద్దీ , ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు ప్రజలు ఆర్టీసీని ఎంచుకోవాలని కోరారు. జాతరలో లక్షలాది మంది భక్తులు పాల్గొనే క్రమంలో చిన్న పిల్లలు తప్పిపోయే ప్రమాదం ఉంటుంది. దీనిని నివారించేందుకు పోలీస్ శాఖ , ఆర్టీసీ సంయుక్తంగా ఒక వినూత్న చర్య చేపట్టాయి. జాతరకు వచ్చే ప్రతి చిన్న బిడ్డ చేతికి పేరు , తల్లిదండ్రుల ఫోన్ నంబర్ నమోదు చేసిన ఒక ప్రత్యేక బ్యాండ్‌ను కడతారు. ఒకవేళ రద్దీలో పిల్లలు తప్పిపోయినా, ఈ బ్యాండ్ ఆధారంగా వారిని వెంటనే తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి వీలవుతుంది. ఈ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని మంత్రి సూచించారు.

## సంతోష్ కుమార్‌కు సిట్ నోటీసులకు తీవ్ర ఖండన

- దక్షిణాఫ్రికా బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ అధ్యక్షులు నాగరాజకు గుర్రాల

హైదరాబాద్ (జనంసాక్షి) : ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో మాజీ ఎంపీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సంతోష్ కుమార్‌కు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నోటీసులు జారీ చేయడం తీవ్రంగా ఆందోళన కలిగించే అంశమని దక్షిణాఫ్రికా బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ అధ్యక్షులు నాగరాజకు గుర్రాల పేర్కొన్నారు. ఇది న్యాయపరమైన దర్యాప్తు కంటే, పూర్తిగా రాజకీయ కక్ష సాధింపులో భాగంగా జరుగుతున్న చర్యగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజాసేవలో నిరంతరం నిబద్ధతతో పనిచేసిన సంతోష్ కుమార్‌పై ఆధారాలు లేకుండా, రాజకీయ ఒత్తిళ్లతో నోటీసులు ఇవ్వడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. అధికారంలో ఉన్నవారు దర్యాప్తు సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం దురదృష్టకర మన్నారు. బీఆర్ఎస్ పార్టీపై, మా నాయకులపై జరుగుతున్న ఈ విధమైన దాడులను మేము తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. చట్టం తన పని తాను చేయాలి గానీ, రాజకీయ ప్రేరణలతో వ్యక్తులను లక్ష్యంగా చేసుకోవడం సమంజసం కాదన్నారు. న్యాయం మీద, న్యాయవ్యవస్థ మీద మాకు పూర్తి విశ్వాసం ఉంది. నిజం తప్పకుండా బయటపడుతుందని, ఈ తరహా చర్యల ద్వారా ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించాలన్న ప్రయత్నాలు ఫలించవవని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు మేము ఎల్లప్పుడూ పోరాడుతూనే ఉంటామన్నారు.

## సేవాగుణం ఉంటేనే రాజకీయాల్లోకి రావాలి

**బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం**

నిజామాబాద్, జనవరి26 (జనంసాక్షి) : ప్రజలకు సేవ చేసే ఆలోచన ఉంటేనే రాజకీయాల్లోకి రావాలని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. రాజకీయాలంటే ఏదో అనుకుని ఆలామంది భ్రపడతారని అన్నారు. ప్రజలకు సేవచేయడం, ప్రధాన లక్ష్యం కావాలన్నారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని 12వ వార్డు బేతాళ స్వామి కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధి జరిగిన నియోజకవర్గాల్లో బాన్సువాడ ఒకటన్నారు. పట్టణాభివృద్ధికి రూ.600 కోట్లు వెచ్చించామన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో వార్డు అభివృద్ధికి ఇచ్చిన హామీలు అమలు జరిగితేనే ఓటు వేయాలని ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ జంగం గంగాధర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్‌ను ఢీకొన్న లారీ

మహబూబ్‌నగర్ (జనంసాక్షి) : మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం దివిటిపల్లి వద్ద ప్రమాదం చోటుచేసుకుంది. బెంగళూరు జాతీయ రహదారిపై అదుపుతప్పి ఓ లారీ డివైడర్‌ను ఢీకొంది. దీంతో హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. దాదాపు 5 కి.మీ మేర వాహనాలు నిలిచిపోయాయి. దివిటిపల్లి-భూత్పూర్, దివిటిపల్లి-జడ్చర్ల మధ్య వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. సెలవుల తర్వాత హైదరాబాద్‌కు తిరిగి వెళ్తున్న ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు ఎమ్మెల్సీ మల్క కొమరయ్య అభినందనలు

- పద్మశ్రీలు వారి సేవలకు దక్కిన నిజమైన గౌరవం
- విభిన్న రంగాల్లో తెలంగాణ ప్రతిభ జాతీయ గుర్తింపు
- భవిష్యత్ తరాలకు ప్రేరణగా పద్మశ్రీలు



హైదరాబాద్ (జనంసాక్షి) : 2026 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ పురస్కారాలలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఏడుగురు ప్రముఖులు పద్మశ్రీ అవార్డులకు ఎంపిక కావడం పట్ల బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య హర్షం వ్యక్తం చేశారు. మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 131 మంది ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలు ప్రకటించగా, అందులో తెలంగాణ నుంచి ఏడుగురు పద్మశ్రీ అవార్డులు పొందడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. విభిన్న రంగాల్లో తెలంగాణ ప్రతిభకు జాతీయ గుర్తింపు లభించిందని, సైన్స్, వైద్యం, కళలు, పశుసంవర్ధక వంటి రంగాల్లో అసాధారణ ప్రతిభను చాటి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం అత్యంత అభినందనీయమని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య అన్నారు. సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో విశిష్ట పరిశోధనలు చేసిన గడ్డమానుగు చంద్రమౌళి, కృష్ణమూర్తి బాలసుబ్రహ్మణియన్ మరియు కుమారస్వామి తంగరాజ్?, ప్రముఖ సర్జన్ గూడూరు వెంకట్ రావు, ప్రముఖ క్యాన్సర్ నిపుణులు పాలకొండ విజయ్ ఆనంద్ రెడ్డి (వైద్య విభాగం), దీపికా రెడ్డి (కళా రంగం), రామారెడ్డి మామిడి (పశుసంవర్ధక విభాగం) గార్లకు పద్మశ్రీ పురస్కారాలు లభించడం వారి మేధస్సుకు దక్కిన గౌరవమని తెలిపారు. వారికి లభించిన ఈ పద్మశ్రీ పురస్కారాలు భవిష్యత్ తరాలకు గొప్ప స్ఫూర్తిగా నిలవడమే కాకుండా, మరింతమంది వివిధ రంగాల్లో సేవలందిస్తూ తెలంగాణ ఖ్యాతిని, దేశ కీర్తిని మరింత ఇనుమడింపజేసేలా ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు.

## దేవరకద్ర కాంగ్రెస్‌లో 'ఏకపక్ష' రాజకీయం

- డీసీసీ వైపు కన్నెత్తి చూడని దేవరకద్ర నియోజకవర్గ ఆశావహులు
- ఎమ్మెల్యే కనుసన్నల్లోనే అంతా!
- పార్టీతో పనేముంది? నేనే సుప్రీం..
- మూడా చైర్మన్ ఎంపికలో ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడలు








మహబూబ్‌నగర్ బ్యూరో జనవరి 26(జనం సాక్షి) : మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) టిక్కెట్ల కేటాయింపు ప్రక్రియను అధికారికంగా ప్రారంభించింది. వివిధ మున్సిపాలిటీల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తూ జిల్లా కార్యాలయం నోటీసు జారీ చేసింది. అయితే, ఈ ప్రక్రియలో దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని మున్సిపాలిటీల తీరు ఇప్పుడు జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. నియోజకవర్గ ఎమ్మెల్యే జిఎంఆర్ మరియు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ మధ్య దూరం ఇప్పుడు పార్టీ ఉనికినే ప్రశ్నార్థకం చేస్తోంది.

### డీసీసీకి వెళ్తే టిక్కెట్ హుష్‌కాకి

మహబూబ్ నగర్ కార్పొరేషన్ కోసం ఆశావహులు బారులు తీరుతుంటే, దేవరకద్ర, కొత్తకోట, భూత్పూర్ మున్సిపాలిటీల నుంచి దరఖాస్తులు అందకపోవడం చూస్తుంటే సదరు నేత ప్రభావం నియోజకవర్గం మీద ఏమాత్రం ఉంటుందో ఇట్టే అర్థం అవుతుంది. ఎమ్మెల్యేను కాదని జిల్లా అధ్యక్షుడి వద్దకు వెళ్లి దరఖాస్తు చేసుకుంటే తమకు టిక్కెట్ రాకుండా ఎమ్మెల్యే అడ్డుకుంటారనే భయం ఆశావహుల్లో నెలకోవడంతోనే డీసీసీ కార్యాలయానికి సైతం ఆశవాహులు రావలంటే జంఖుతున్నారు అనే చర్చ జిల్లాలో సాగుతుంది.

### దేవరకద్ర ఎమ్మెల్యే తీరుపై ప్రజల్లో చర్చ

రెండు రోజుల క్రితం భూత్పూరు మండలంలో జరిగిన చేరికల సందర్భంగా జిల్లా అధ్యక్షుడి ఫోటోలను ఫ్లెక్సీల నుంచి మాయం చేయడం,అక్కడక్కడ పోటోను ఏర్పాటు చేసిన తనకు చివరకి నెట్టేయడం చూస్తుంటే జిల్లా అధ్యక్షుడి దేవరకద్ర ఎమ్మెల్యేకు మధ్య గల దూరం ఇట్టే కనిపిస్తుంది.ఆయనకు వేదిక మీద తగిన గౌరవం ఇవ్వకపోవడం మీదకు ఆహ్వానించకపోవడం వంటి ఘటనలు ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు పంపుతున్నాయి. ఎమ్మెల్యే జిఎంఆర్ తన వ్యక్తిగత ఎదుగుదల కోసం పార్టీని సైతం తక్కువ చేసి చూపిస్తున్నారనే చర్చ జిల్లా కాంగ్రెస్‌లో బలంగా వినిపిస్తోంది.

### పార్టీతో సంబంధం లేకుండా 'సొంత' ప్రకటన

సాధారణంగా నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ మరియు రాష్ట్ర పార్టీ నాయకత్వం చర్చించి తుది నిర్ణయం తీసుకుంటాయి. ఎమ్మెల్యే జిఎంఆర్ మాత్రం ఎవరితోనూ సంప్రదించకుండా, మూడా చైర్మన్‌కు సంభంధించి తానే సొంతంగా నిర్ణయం తీసుకోవడమే కాకుండా దానిని భూత్పూర్ పార్టీ జాయినింగ్ సందర్భంగా బహిరంగంగా ప్రకటించడం విమర్శలకు తావిస్తోంది. పార్టీ ప్రోటోకాల్‌ను తుంగలో తొక్కి, జిల్లా అధ్యక్షుడితో పాటుగా ఇతర ఎమ్మెల్యేలను సైతం సంప్రదించకుండా తీసుకున్న నిర్ణయంపై సీనియర్ నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

### దేవరకద్ర కాంగ్రెస్ లో మంటగలుస్తున్న ప్రజాస్వామ్య ప్రక్రియ

కాంగ్రెస్ పార్టీ నిబంధనల ప్రకారం టిక్కెట్ల కేటాయింపులో జిల్లా కమిటీ పాత్ర కీలకం. కానీ దేవరకద్రలో మాత్రం ఈ ప్రక్రియ ఎక్కడా కనిపించడం లేదు. పార్టీ వ్యవస్థ కంటే వ్యక్తులే సుప్రీం అన్నట్లుగా ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ వ్యవహరిస్తున్న తీరుపై జిల్లా కాంగ్రెస్ నాయకత్వం గుర్రుగా ఉంది. జిల్లా పదవుల వ్యవహారం నుండి టిక్కెట్ల పంపిణీ వరకు ఎమ్మెల్యే అంతా తానే అయి నడిపిస్తుండటం, పార్టీ సీనియర్లను సంప్రదించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### వ్యక్తిగత ప్రతిష్ట కోసం పార్టీ బలి

తాను వ్యక్తిగతంగా ఎదిగే క్రమంలో పార్టీ వ్యవస్థను, జిల్లా అధ్యక్షుడి హోదాను ఎమ్మెల్యే తక్కువ చేసి చూపిస్తున్నారనే చర్చ సాగుతోంది. మున్సిపల్ ఎన్నికల వేళ కలిసికట్టుగా వెళ్లాల్సిన సమయంలో ఎమ్మెల్యే ఇలా 'ఒంటెద్దు పోకడలు' పోవడం వల్ల పార్టీ శ్రేణుల్లో అయోమయం నెలకొంది. పార్టీని నమ్ముకున్న వారికంటే, తన మాట వినేవారికే ఎమ్మెల్యే ప్రాధాన్యత ఇస్తున్నారని సొంత పార్టీ నేతలే బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు.

# కాలం మారినా దళితుల సమస్యలకు ముగింపు లేదు

ఆధునిక సమాజంలో మానవ జీవితాన్ని టెక్నాలజీ అద్భుతంగా మార్చివేసింది.అయినా ఈ శతాబ్దంలో కూడా, మన సమాజంలో కులం అనే స్టిగ్మా బలంగా పాతుకుపోయిఉంది.మన భారత రాజ్యాంగం తన ప్రజలందరికీ స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం ,సమాన గౌరవం, న్యాయం మొదలైన ఉదాత్త భావాలను ప్రసాదించింది. ప్రాథమిక హక్కుల రక్షణకు హామీ కూడా ఇచ్చింది. అయినప్పటికీ, దళిత సముదాయాలు తరతరాలుగా కుల హింస, సామాజిక బహిష్కరణ, సంస్థాగత వివక్షతలను ఎదుర్కొంటూనే ఉన్నాయి. ఇది యాదృచ్ఛికం కాదు. ఇది నిర్మాణాత్మకమైన, క్రమబద్ధమైన, రాజకీయ-సామాజిక అధికార వ్యవస్థల ద్వారా ఉద్దేశపూర్వకంగా, పప్రణాళికా బద్ధంగా, రూపొందిచబడి సిస్టమాటిక్ గా అమలు చేయబడుతున్న సమస్య.

ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో సంభవించిన నాలుగు దారుణ సంఘటనలను పరిశీలిస్తే ఈ వ్యవస్థాగత దౌర్జన్యానికి స్పష్టమైన నిదర్శనాలు. ప్రేమ వివాహం జరిపిన తమ్ముడికి సంబంధించి ఒక యువకుని సజీవంగా దహనం చేయడం, లాకప్ డెత్, కులం కారణంగా వివాహాన్ని నిరాకరించబడిన వైద్య విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం, పిరియడ్స్ కారణంగా అవమానించబడిన ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య. ఈ మరణాలన్నీ వేర్వేరు సందర్భాలలో జరిగినా, అన్నింటిలోనూ ఒకే సామాజిక దుష్ట ప్రవృత్తి పనిచేస్తుంది. వ్యవస్థాగత కుల వైషమ్యం. ప్రభుత్వం యొక్క పరోక్ష సహకారం లేదా నిర్లక్ష్యం లేకుండా ఇవి జరగే అవకాశం లేదు. దురదృష్టకరం ఏమిటంటే, ఈ దారుణ ఘటనలను ఎదుర్కోవడానికి అవసరమైన సమిష్టి, సంఘటిత శక్తి దళిత సమాజంలోనే బలహీనపడింది. భిన్న అభిప్రాయాలు, రాజకీయ విభజనలు, సామాజిక ఒత్తిళ్ల కారణంగా, అంబేద్కర్ సూత్రాలతో ప్రేరణ పొందిన ఏకీకృత పోరాటం అనే భావన మసకబారుతోంది. సవాలును ఎదుర్కోవడానికి బదులుగా, మతోన్మాద శక్తులతో రాజకీయ ఒప్పందాలు చేసుకోవడం వల్ల మూల సమస్య అయిన కుల భావజాలంపై సమిష్టి ఆలోచన, ప్రతిఘటనల దాడులు మందగించాయి.రాజ్యం విసిరిన మత ఉచ్చులో చిక్కుకుని యువత మోసపోతుంది.ఉద్యమాలు వెనుకంజ పడ్డాయి.ప్రజల స్పందన పేలవంగా ఉంది.

చారిత్రాత్మకంగా, ఈ లోపాన్ని పూరించే పాత్ర పౌర సమాజ సంస్థల (సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్స్)పై ఉంది. అవి అణగారిన వర్గాలకు ఒక గొంతుగా, న్యాయం కోసం పోరాడే సాధనంగా గతంలో చురుగ్గా పనిచేశాయి. అయినప్పటికీ, ప్రస్తుతం ఈ సంస్థలు సైతం గణనీయంగా బలహీనపడినట్లు కనిపిస్తోంది. దళితులపై జరిగే కులపరమైన దాడులు, లైంగిక హింసలు, రాజకీయ ప్రతీకార చర్యల పై వాటి ప్రతిస్పందన చాలా నీరసంగా ఉంటుంది. లేదా అసమర్థంగా ఉంది. పాలనా విధానాలలో పాల్గొనడానికి, అన్యాయాలను ప్రశ్నించడానికి ప్రజలను ప్రోత్సహించే బలమైన ఉద్యమాలు లేకపోవడం, బాధితులకు న్యాయం దూరమవడానికి కారణం అవుతుంది. ఇక ప్రభుత్వ పాత్ర పరిశీలిస్తే, పాలనా స్థాయిలో గణనీయమైన లోపాలు కనిపిస్తాయి. 'ప్రజాపాలన' ఘోషణలు ఉన్నప్పటికీ, దళితులపై జరిగే అత్యాచారాలకు న్యాయం వేగంగా లభించడం అరుదు. పోలీసులు తరచుగా సంఘర్షణను 'సెటిల్మెంట్' చేయడంపై దృష్టి పెడుతున్నారు, నేరస్థులను శిక్షించడంపై కాదు. మానవ హక్కుల కార్యకర్తలపై ఉల్టా తప్పుడు కేసులు బనాయిస్తున్నారు.బెదిరిస్తున్నారు.దళితులకు నాయకత్వం వహించే వారిని నిర్బంధించడం వంటి పద్ధతులు అనుసరిస్తున్నారు. ప్రశ్నించే గొంతులను అణచివేయడానికి, బెయిల్ దొరకని నూతన ,కఠిన చట్టాలు, సెక్షన్లు ఉపయోగించబడుతున్నాయి. జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్.హెచ్.ఆర్.సీ.) రిపోర్టులు చూపినట్లుగా, దళితులపై నమోదయ్యే అత్యాచారాల సంఖ్య (ఏప్రిల్-డిసెంబర్లో 66,492 కేసులు) ఈ సమస్య యొక్క వ్యాప్తిని స్పష్టం చేస్తుంది. చట్టపరమైన భద్రతలు ...రాజ్యాంగం, ఎస్సీ/ఎస్టీ (అత్యాచార నివారణ) చట్టం, (ఎన్.హెచ్.ఆర్.సీ.) ఉన్నాయి. కానీ అవి సరైన అమలు, సామాజిక చైతన్యం లేనిదే సమర్థవంతంగా అమలు కావు. లావణ్య, కర్ల రాజేష్ లాంటి సంఘటనలలో సమిష్టి న్యాయపోరాటం లోపించింది. రోహిత్ వేముల వంటి కేసులలో న్యాయం ఆలస్యం అవుతోంది. చివరిగా ఈ సంక్షోభాన్ని అధిగమించాలంటే మూడు స్థాయిలలో చర్య అవసరం. సామాజిక స్థాయిలో కుల భావజాలాన్ని తొలగించడానికి నిరంతరం చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం. యువతరం మధ్య సమానత్వ భావనలు పాతుకు పోయేలా విద్యా సంస్కరణలు చేపట్టడం. రాజకీయ స్థాయిలో దళిత సమాజం అంతర్గత విభజనలను అధిగమించి, అంబేద్కర్ సిద్ధాంతాల ఆధారంగా ఏకీకృతమైన హక్కుల ఉద్యమాన్ని పునరుద్ధరించడం. ప్రభుత్వ/న్యాయ స్థాయిల్లో పోలీసు మరియు న్యాయ వ్యవస్థలలో పక్షపాతాన్ని తొలగించడం, చట్టాలను సక్రమంగా అమలు చేయడం, మరియు మానవ హక్కుల రక్షకులను రక్షించడం. ఆధునికత అంటే సాంకేతిక పురోగతి మాత్రమే కాదు, సామాజిక , ఆర్థిక, సాంస్కృతిక మానవీయ, నైతిక విలువల పురోగతి కూడా. కుల వ్యవస్థ అనే అంధకారాన్ని ఎదుర్కోవడం భారతదేశం యొక్క ప్రజాస్వామ్య భవిష్యత్తుకు, రాజ్యాంగం ఇచ్చిన వాగ్దానానికి, రక్షణలు కీలకం. ఇది ప్రతీ ఒక్కరి గౌరవానికి, స్వేచ్ఛకు సంబంధించిన పోరాటం.




డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496

# భారత రాజ్యాంగమే భారతీయుల తల్లితండ్రి

భారతదేశ చరిత్ర గురించి చెప్పుకోవాల్సి వస్తే భారత రాజ్యాంగానికి ముందు భారత రాజ్యాంగం తర్వాత అని చెప్పుకోక తప్పని చారిత్రక సత్యం. ఎందుకంటే భారత రాజ్యాంగం అమలుకు ముందు భారతదేశంలో నివసిస్తున్న ప్రజల అందరి మధ్య స్వేచ్ఛ సమానత్వ సోదరభావ ప్రజాస్వామ్య గణతంత్ర భావాలు లేవు. దానికి ప్రధాన కారణం ఏంటంటే హిందూ వ్యవస్థలో ఉన్న కులం కారణంగా భారతీయ సామాజిక వ్యవస్థ మొత్తం నిట్ట నిలువగా చీలిపోయి ఉన్నది, అది ఎలా అంటే 10% ఉన్న అగ్రవర్ణాలు, 90% ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీల మధ్య సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక తారతమ్య భేదాలు ఉన్నాయి. రాజ్యాంగానికి ముందు ఉన్న మనువు రాసిన మనుస్మృతి ప్రకారమే భారత పరిపాలన వ్యవస్థ నడిచేది కాబట్టి 10% ఉన్న అగ్రవర్ణాలు మాత్రమే విద్యను అభ్యసిస్తూ రాజ్యాన్ని పాలిస్తూ దేశ సంపాదని అనుభవిస్తూ 90% బీసీ ఎస్సీ ఎస్టీ లను సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా సాంస్కృతికంగా అణచివేస్తున్న పరిస్థితులు. అలా దాదాపు 2000 సంవత్సరాలుగా ఉన్న సామాజిక రుగ్మతలను రూపు మాపడానికి తరతరాలుగా మనుషులుగా కూడా గుర్తింపు లేని బీసీ ఎస్సీ ఎస్టీ లకు మనిషిగా గుర్తింపు ఇచ్చి సామాజిక గౌరవం, మానవ హక్కులు ఇవ్వడానికి దేవుని వలే వచ్చిన ఒకే ఒక్కడు మహనీయులు డా. అంబేద్కర్ మాత్రమే. తాను రాసిన భారత రాజ్యాంగం మూలంగానే దేశంలో నివసిస్తున్న మెజార్టీ ప్రజలైన పిడితులైన 90% బీసీ ఎస్సి ఎస్టి లకి నిజమైన స్వాతంత్ర ఫలాలు అందినాయి. నేడు ఆధునిక సమాజంలో కూడా దేశ పౌరులకు స్వాతంత్ర దినోత్సవానికి, గణతంత్ర దినోత్సవానికి తేడా తెలియకపోవడం ప్రధాన కారణం స్వాతంత్రనంతరం దేశాన్ని పాలిస్తున్న అగ్రవర్ణ పాలనకుల అసమర్థత మూలంగానే దేశ పౌరులకు స్వాతంత్రం, గణతంత్ర దినోత్సవనికి మధ్య వ్యత్యాసం తెలవకుండా పోయింది. కొందరు అగ్రవర్ణ మేధావులు విభేదించిన కూడా చారిత్రక సత్యం ఏంటంటే గాంధీ నాయకత్వంలోని స్వాతంత్ర పోరాటం మూలంగా బ్రిటిష్ వారిని వెళ్లగొట్టి దేశ భూగోళనికి స్వతంత్రం తెచ్చుకుంటే, సాధించుకున్న స్వాతంత్రానంతరం మరల దేశ పాలన వ్యవస్థ, అధికారం అంతా కూడా 10% ఉన్న అగ్రవర్ణ పాలకుల చేతిలోనే ఉన్నది.కానీ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగ అమలు అనంతరం అంటే జనవరి 26.1950 నుండి దేశంలో నిజమైన సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక పరివర్తనకి పునాది పడడం జరిగింది. అంటే గాంధీ నాయకత్వంలో దేశ భూగోళానికి స్వాతంత్రం వస్తే, అంబేద్కర్ నాయకత్వంలో భారత రాజ్యాంగ అమలు తదనంతరం దేశ భూగోళంలో నివసిస్తున్న కుల, మతాలకతీతంగా ప్రజలందరికీ కూడా నిజమైన స్వాతంత్రం లభించిందని చరిత్ర రుజువు చేస్తున్నది.

నేటి దేశ ఆధునిక రాజకీయ పరిస్థితులకి, భారత రాజ్యాంగానికి అన్వయించి మాట్లాడుకోవాల్సి వస్తే మనకంటే ఆలస్యంగా స్వాతంత్రాన్ని పొందిన చైనా దేశం అభివృద్ధిలో ప్రపంచం లోనే రెండవ స్థానంలో ఉంటే, ప్రపంచంలో ఏ దేశానికి లేని గొప్పనైన రాజ్యాంగం భారతదేశంలో ఉన్నప్పటికీ కూడా అంబేద్కర్ ఆశించిన స్థాయిలో నేడు దేశంలో ప్రజల అభివృద్ధి లేదనే చెప్పక తప్పని పరిస్థితి. ఎందుకంటే స్వాతంత్ర, గణతంత్ర దేశాన్ని సాధించుకొని 75 సంవత్సరాలు పూర్తి ఐన కూడా నేటికీ కూడా దేశంలో కోట్ల మంది జనాభాకి ప్రభుత్వల ద్వారా నాణ్యమైన విద్య అందడం లేదు, నాణ్యమైన ప్రభుత్వ వైద్యం అందడం లేదు, దేశ పౌరులకి ఉపాధి లభించడం లేదు, కోట్ల మంది కుటుంబాలకి ఉండటానికి సౌకర్యవంతమైన ఇండ్లు లేవు, కోట్ల మంది కుటుంబాలకి వ్యవసాయం చేసుకోవడానికి కనీస సాగు భూమి లేదు.అంటే మౌలిక సదుపాయాలు 75 ఏళ్ల స్వాతంత్ర, గణతంత్ర దేశంలో దేశ పౌరులకి ఇవ్వలేకపోతున్నామంటే, స్వాతంత్రానంతరం దేశాన్ని పాలిస్తున్న అన్ని రాజకీయ పార్టీలు, ఆయా పార్టీల అగ్ర నాయకుల అసమర్థత పాలనా మూలంగానే నేడు దేశంలో కోట్ల మంది కుటుంబాలకి మౌలిక సదుపాయాలు కల్పించలేకపోతూ, మానవ అభివృద్ధి సూచిలో అత్యంత వెనుకబడిన దేశంలో భారతదేశం ఉండటం ఒక విధంగా ప్రపంచ జనాభాలో రెండవ స్థానంలో ఉన్నప్పటికీ ఏ దేశానికి లేని మానవ వనరులు, సహజ సంపద భారతదేశంలో ఉన్నప్పటికీ దేశ పౌరులకి మౌలిక సదుపాయాలు కల్పించలేకపోతున్నాం, అందు మూలంగా అభివృద్ధి చెందిన దేశంగా భారతదేశాన్ని ప్రపంచ దేశాల ముందు గర్వంగా చెప్పుకోలేకపోతున్నందుకు, దేశ పాలకుల అసమర్థత మూలంగా సామాన్య పౌరులు అందుకు అనేక విధాలుగా సామాజిక రాజకీయ ఆర్థిక వైఫల్యాలని చూస్తున్నారు. కానీ అంబేద్కర్ చెప్పిన వాక్యం ఏంటంటే రాజ్యాంగం ఎంత గొప్పది అయినప్పటికీ దాన్ని అమలుపరిచే పాలకులు తాత్వికులు కాకుంటే రాజ్యాంగ లోపంగా ప్రజలు చూస్తారు. కానీ రాజ్యాంగం ఉన్నతంగా లేనప్పటికీ



పాలకులు తాత్వికులైతే దేశ పౌరుల జీవన విధానం గొప్పగా ఉంటదని అంటాడు. అంతేకాకుండా నేను రాసిన భారత రాజ్యాంగం దేశంలో ఏలాంటి రక్తపాతం లేకుండా శాంతియుత మార్గంలో సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక విప్లవాన్ని తీసుకొస్తుందని భారత రాజ్యాంగాన్ని ఉద్దేశించి అంబేద్కర్ అంటాడు. బహుశా అంబేద్కర్ చెప్పిన విధంగా దేశంలో బలమైన సామాజిక రాజకీయ సాంస్కృతిక విప్లవలు రాకుండా ఉండటానికి దేశ పాలకులు దేశ పౌరులకి రాజ్యాంగ అక్షరాస్యతని నేర్పించడంలో దేశ పాలకులుగా ఆయా పార్టీల నాయకులు వారి దృష్టిలో సఫలమవ్వచ్చు గాక, కానీ కొందరు స్వార్థ పాలకుల మూలంగా దేశ పౌరులకి రాజ్యాంగ అక్షరాస్యత పూర్తిగా లేకపోవడం మూలంగా పౌరులకి తమ ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు నేటికీ కూడా సక్రమంగా తెలవకపోవడం మూలంగానే భారతదేశం వెనుకబాటుకు గురవుతూ అభివృద్ధి చెందిన దేశంగా నిలదొక్కుకోలేకపోతున్నది.

ఇగో అందుకే తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక విప్లవాన్ని తీసుకురావడానికి గత 15 సంవత్సరాలుగా దళిత్ శక్తి ప్రోగ్రాం(డిఎస్పి) వేదిక ద్వారా సాంస్కృతిక ఉద్యమాన్ని నడిపిన "డా. విశారదన్ మహారాజ్" మార్చి.15.2023 న "ధర్మ సమాజ్ పార్టీ" పెట్టిన తదనంతరం తమ పార్టీ ప్రధాన ఎజెండాగా,పార్టీ మ్యానిఫెస్టోగా భారత రాజ్యాంగం లోని పీఠికనే భావించడం గమనార్హం. తెలంగాణ రాష్ట్రంలో ఒక సామాజిక,రాజకీయ, సాంస్కృతిక విప్లవాన్ని తీసుకురావడానికి సంకల్ప బద్ధులైన విశారదన్ మహారాజ్ 5000 కిలో మీటర్లు, 10000 కిలోమీటర్ల పాదయాత్రలు చేసి, ప్రస్తుతం బీసీ ఎస్సి ఎస్టి జేఏసీ వేదికగా ఒక లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్రని రాష్ట్రంలో చేస్తూ, తద్వారా తెలంగాణలో సామాజిక న్యాయం కోసం, 90% బీసీ ఎస్సి ఎస్టి మరియు అగ్రకుల పేదల, మత మైనార్టీల రాజ్యాధికారం కోసం విశారదన్ మహారాజ్ అన్ని యాత్రల్లో కూడా "భారత రాజ్యాంగ" గ్రంథాన్ని పట్టుకొని అందులోని విషయలని ప్రజలకి స్పష్టంగా వివరిస్తూ, గత 7 ఏండ్ల నుండి తెలంగాణ ప్రజలకి రాజ్యాంగ అక్షరాస్యతని నేర్పిన విశారదన్ మహారాజ్ చేసిన చైతన్యం మూలంగానే నేడు తెలంగాణ సమాజంలో 56% పైగా ఉన్న బీసీలు 75 ఏళ్ల స్వతంత్ర, గణతంత్ర భారతంలో సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా సాంస్కృతికంగా ఎలా వెనుకబాటుకి గురవుతున్నమనే సత్యాన్ని తెలుసుకొని అన్ని అగ్రకుల పార్టీలని ప్రశ్నిస్తూ తమ హక్కులను అడుగుతూ స్వశక్తిగా స్వధర్మంతో ఉద్యమిస్తున్నారు, అంటే ఈ ప్రతిఫలం రావడంలో విశారదన్ మహారాజ్ చేసిన చైతన్యమే ప్రముఖంగా కీలకమైనదని సమాజంలో అనేకమంది మేధావుల, సామాన్యుల ఏకభిప్రాయం కావడం గమనార్హం.ఎందుకంటే దేశ పౌరులకి రాజ్యాంగ పట్ల అవగాహన లేకుంటే దేశ పౌరులుగా సమాజంలో ఎలా ఉండాలో ఎలా ఉండకూడదో అవగాహన లేకపోవడం మూలంగానే దేశ పౌరులు ఎంత ఉన్నతంగా చదువుకొని గొప్ప ఉద్యోగం చేసినప్పటికీ ఒక పౌరుడిగా రాజ్యాంగం చెప్తున్న విధంగా ఎలా ప్రవర్తించలో తెలియక దేశంలో రోజురోజుకీ అవినీతి పెరుగుతూ నైతిక విలువలు, మానవ విలువలు నశిస్తున్నాయి. కానీ అదే భారత రాజ్యాంగం పట్ల దేశ పౌరులకి పూర్తి అవగాహన ఉంటే తాము ఏమి చేయాలో ఏమి చేయకూడదో భయం భక్తితో నడుచుకుంటూ దేశ అభివృద్ధికి, సామాజిక పురోగతికి దేశ పౌరులుగా బాధ్యతాయుతంగా ఉంటూ ప్రవర్తిస్తారు. ఒక విధంగా చెప్పాలంటే నేటి దేశ పాలకుల అసమర్థత మూలంగా దేశ పౌరులకు సంపూర్ణమైన మౌలిక సదుపాయాలు లేకపోవడం మూలంగా భారత రాజ్యాంగ ఆత్మ ఘోషిస్తున్నది దుఃఖిస్తున్నది బాధ పడుతున్నది చెప్పక తప్పని అనివార్య పరిస్థితి నెలకొన్నది.ఏది ఏమైనా ప్రపంచ దేశాలతో భారతదేశం అన్ని రంగాల్లో పోటీపడి అత్యంత వేగంగా దేశం అభివృద్ధి చెందాలంటే భారతదేశాన్ని పాలించే నాయకులు పార్టీలకతీతంగా రాజ్యాంగానికి పూర్తి స్థాయిలో అనుకూలులై కృతజ్ఞులై ఉంటూ రాజ్యాంగంలోని అంశాలని సంపూర్ణంగా అమలు చేస్తే, డా. అంబేద్కర్ ఆశించిన విధంగా భారతదేశమే ప్రపంచ దేశాలకు పెద్దన్నగా ఉంటది అంతేకాకుండా దేశ పౌరులకు బ్రతికుండగానే భారత రాజ్యాంగ సంపూర్ణ అమలుతో భూలోక స్వర్గాన్ని చూపించవచ్చును.

కానీ కొందరు అగ్రవర్ణ నాయకులు విభేదించిన సరే చారిత్రక సత్యం ఏంటంటే భారత రాజ్యాంగం అమలు తదనంతరం అనగా జనవరి 26.1950 "రిపబ్లిక్ డే" నుండే దేశంలో మెజార్టీగా 100 కోట్ల మంది పైగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ లకు అగ్రవర్ణ నిరుపేదలకి, సామాన్యులకి గణతంత్రం ద్వారానే నిజమైన స్వాతంత్రం లభించిందనేది చారిత్రక సత్యం. కానీ దేశాన్ని పాలిస్తున్న పాలకులు భారత రాజ్యాంగానికి ప్రాచుర్యం రాకుండా ఎన్ని ఉచిత పథకాలు ప్రవేశపెట్టిన రాజ్యాంగం మూలంగానే నేడు కుల, మతాలకతీతంగా అంతంత మాత్రన మౌలిక సదుపాయాలు అందుతున్నాయి. కానీ పాలకులు అది రాజ్యాంగ గొప్పతనంగా చెప్పకుండా తాము ఇస్తున్న ఉచితాలుగా ప్రచారం చేసుకుంటున్నారు. ఎందుకంటే రాజ్యాంగం చెప్పంది కాబట్టి పాలకులుగా ప్రజలకి మేము అన్ని కల్పిస్తున్నామంటే, అప్పుడు అంబేద్కర్ మరియు భారత రాజ్యాంగమే హీరో అవుతుంది, పాలకులు జీరో లుగా ప్రజల ముందు నిరూపణ కబడుతారు. కాబట్టి దేశాన్ని పాలిస్తున్న పాలకులు, రాజ్యాంగ ఔన్నత్యాన్ని ఉద్దేశపూర్వకంగానే తక్కువ చేసి చూపిస్తున్నట్టుగా నిరూపణ కాబడుతున్నది. కానీ ఏది ఏమైనా పాలకులు రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకు తెలియకుండా ఎన్ని జాగ్రత్తలు వహించిన అంతిమంగా దేశ ప్రజలపై, పాలకులపై సర్వ అధికారి భారత రాజ్యాంగం మాత్రమే అనే సత్యాన్ని ఎవరు రూపుమాపలేరు. ఎంత పెద్ద కోటేశ్వరుడైన, ప్రధానమంత్రి, రాష్ట్రపతి, ముఖ్యమంత్రి, గవర్నర్లు న్యాయమూర్తులు, ఉన్నత ఉద్యోగులు, మేధావులు, విద్యావంతులు, సామాన్యులు "భారత రాజ్యాంగానికి" కృతజ్ఞులై ఉండటమే రాజ్యాంగానికి మనమిచ్చే నిజమైన గౌరవమని గ్రహించాల్సిన చారిత్రక సత్యం.



పుల్లెంల గణేష్
(సోషల్, పొలిటికల్ ఏనాలిస్ట్)
9553041549

# సమాన అవకాశాల గణతంత్రం ఇంకెప్పుడు..?

భారతదేశ మౌలిక శాసనం భారత రాజ్యాంగం. ప్రపంచ రాజ్యాంగాలన్నిటిలోకెల్లా మహోన్నతమైనది. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 2025 జనవరి 26 నాటికి 77 ఏళ్ళు అవుతుంది. 1947 ఆగస్టు 15న ఈ దేశ మట్టికి స్వాతంత్ర్యం లభిస్తే 1950 జనవరి 26 మనుష్యులకు స్వాతంత్ర్యం లభించింది. ఈరోజునే మనం గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటాము. మనమందరం గర్వించే ఒక చారిత్రాత్మకమైన రోజు. భారతదేశంలో చారిత్రకంగా మానవనిర్మిత అడ్డుగోడలై కుల ,మత, భాష ,ప్రాంతం బేదాలను కూకటివేళ్లతో పెకలించి మానవ విలువలతో అత్యున్నత చట్టం అమల్లోకి వచ్చింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచనలో ముసాయిదా కమిటీ చైర్మన్ గా కీలకపాత్ర పోషించాడు. ఆయనను రాజ్యాంగ పితామహుడుగా పేర్కొంటారు. దాదాపు 60 దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి తన రక్త మాంసాలు ధారపోసి అత్యున్నతమైన గ్రంథాన్ని మనకు అందించాడు. రాజ్యాంగం ద్వారానే కోట్లాది ప్రజలకు విముక్తి లభించింది. ఓటు హక్కు అనే ఆయుధం ద్వారా పౌరులందరికి రాజకీయ భాగస్వామ్యాన్ని కల్పించడం దేశ చరిత్రలోనే గొప్ప విప్లవం అని చెప్పవచ్చు. పటిష్టమైన వ్యవస్థల సమాహారంతో అక్షరరూపం దాల్చిన "భారత రాజ్యాంగం" సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య , గణతంత్ర విలువలతో 1950 జనవరి 26న అమల్లోకి వచ్చింది. దేశవ్యాప్తంగా ఈ రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటాం. ప్రజలందరికీ శిరోధార్యమైన సజీవమైన లిఖిత పత్రం.

భారత రాజ్యాంగం వేల సంవత్సరాలుగా అణచివేతకు గురైన 90 శాతం బీసీ ఎస్సీ ఎస్టీలకు ఇచ్చిన పట్టా కాగితం. రాజ్యాంగం అమలై 77 వసంతాలైనప్పటికీ అమలుకు నోచుకోవడం లేదు. ఇప్పటికీ దేశ పౌరులందరికీ నాణ్యమైన విద్య, వైద్యం, ఉపాధి కల్పించడంలో పాలకులు విఫలమయ్యారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో బలపడుతున్న బీసీ రిజర్వేషన్ల ఉద్యమం ఇందుకు నిదర్శనమే. మెజారిటీ ప్రజలకు ఈ భూమి, సంపద, రాజ్యంపై హక్కులు లేవు. ఆధిపత్య వర్గాల చేతుల్లోనే సమస్త రంగాలు ఉన్నాయి. ఇది రాజ్యాంగ స్ఫూర్తిగా విరుద్ధం. ఆది జాంబవ మహారాజ్ స్వేచ్ఛా, సమానత్వం, సోదర భావం వంటి మానవ విలువలతో ఆధునిక గణతంత్రానికి పునాది వేశాడు. ఈ విలువలను భారత రాజ్యాంగం ఇమిడి ఉన్నాయి. గణతంత్రం అంటేనే ప్రతి తలను లెక్కించి సమాన పంపిణీ చేయడం. కుల గణనతో విద్య ఉద్యోగ, రాజకీయాల్లో అవకాశాలు కల్పించాలి. కానీ భారతదేశంలో ఇప్పటికి ఎవరెంతో వారికంత వాటా దక్కలేదు. భూమి పుత్రులుగా ఉన్న మెజారిటీ వర్గాలు శ్రమను నమ్ముకొని జీవిస్తున్నారు. అధికారంలో భాగం కాలేకపోతున్నారు. గ్రామాలను కట్టిన బహుజనులు బానిసలుగా మిగిలారు. ఇప్పటికీ కుల వివక్షత, వెనకబాటు తనం పోలేదు, దాడులు ఆగలేదు. దీనికి ప్రధాన కారణం కులాధిపత్య రాజకీయాలే. బహుజనులు పాలకులుగా మారినప్పుడే ఈ వివక్షత జాడ్యం తొలగిపోతుంది. భారత రాజ్యాంగం ఓటు హక్కు అనే వజ్రాయుధంతో అందరికీ రాజకీయ అవకాశం లభించింది. బహుజనులకు ఓటు హక్కును సంపాదించిన తర్వాత అంబేద్కర్" వెళ్లి గోడల మీద రాయండి మీరే ఈ దేశానికి పాలకులు కాబోతున్నారని" అన్నాడు. ఆయన తత్వాన్ని అర్థం చేసుకున్న కాన్షిరామ్ బహుజన రాజ్య రాజ్యానికి పునాదివేసి చరిత్ర సృష్టించాడు. రాజ్యాంగాన్ని కనీసం 20 శాతం అమలుపరిచిన ఈ దేశం భూతల స్వర్గంగా మారేది. రాజ్యాంగం అంటే ప్రకరణాలు, నిబంధనల సమాహారం మాత్రమే కాదు. ఇది నవీన నాగరికతకు నాంది పలికే ఒక సజీవ పత్రం. మారుతున్న ప్రపంచంలో ప్రజా అవసరాలు, డిమాండ్లకు అనుగుణంగా మార్చుకోగల సరళత కలిగివుంది. ఇప్పటివరకు ప్రజా అవసరాల దృష్ట్యా 106 రాజ్యాంగ సవరణలు జరిగాయి. పీడిత వర్గాల రక్షణకు బలమైన ఆయుధం రాజ్యాంగమే. బుద్ధుడు హృదయంతో నిర్మాణమైన అశోక సామ్రాజ్యాన్ని తిరిగి పునర్జీవింపచేయడమే రాజ్యాంగ లక్ష్యం. రాజ్యాంగ ఆశయాలైన స్వేచ్ఛ, సమానత్వం సోదరభావం వంటి విలువలను జంబుద్వీప గణ రాజ్యం నుంచి తీసుకున్నారు. కావున రాజ్యాంగ సమానత్వాన్ని సాధించాలంటే బహుజనలంతా ఏకమై సమిష్టిగా మరోసారి రాజ్యాంగ ఆయుధాలతో హక్కులు, అధికారం కోసం యుద్ధం చేయాలి. ఈ క్రమంలో అంబేద్కర్ కాన్షిరాం వారసత్వంతో బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ చైర్మన్ డాక్టర్ విశారదన్ మహారాజ్ బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యాధికార సాధనకు తెలంగాణలో గ్రామ గ్రామాన తిరుగుతున్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చేటప్పుడు రాజ్యాంగ శిల్పి డాక్టర్ అంబేద్కర్ ఒక చుక్క రక్తం చిందించకుండా భారత ప్రజల్లో సామాజిక, ఆర్థిక, రాజకీయ విప్లవని సృష్టించడమే నా భారత రాజ్యాంగ లక్ష్యం అన్నాడు. భారతదేశంలో ఎన్నో రకాల విప్లవాలు వస్తున్నాయి. అనేక విప్లవాల్లో భాగమై తన విముక్తి కోసం సాగే పోరాటానికి మాత్రం దూరము ఉంటున్నాం. దీనికి ప్రధాన కారణం రాజ్యాంగ మూల సూత్రం మెజార్టీ ప్రజలకు అర్థం కాకపోవడమే. ఈ క్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే రోజున తెలంగాణలో ప్రతి జిల్లా కేంద్రంలో రాజ్యాంగ రథయాత్ర కార్యక్రమం నిర్వహించడం అందరం గర్వించదగ్గ కార్యక్రమం. తద్వారా రాజ్యాంగం సమానత్వ విప్లవ పాఠం ప్రజల గుండెల్లోకి చేరనుంది.



సంపతి రమేష్ మహారాజ్
సామాజిక విశ్లేషకులు
7989579428

# మరణాన్నీ జయించిన జాతీయ మంత్రం-వందేమాతరం

స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో వందేమాతరం గేయానికి విశిష్టమైన స్థానం ఉంది.బంకించంద్ర ఛటర్జీ రాసిన ఈ సంస్కృత, బెంగాలీ గీతం కేవలం ఒక సాహిత్య సృష్టి మాత్రమే కాకుండా, భారత జాతి ఆత్మగౌరవానికి, పోరాట చైతన్యానికి ప్రతీకగా నిలిచింది. భారతదేశం బ్రిటిష్ వలస పాలన కింద ఉన్న కాలంలో దేశభక్తిని రగిలించిన గేయంగా, ఉద్యమకారులకు ధైర్యాన్ని నూరిపోసిన యుద్ధ నినాదంగా వందేమాతరం మారింది. ఈ గేయం ప్రజల్లో జాతీయ భావాన్ని పెంపొందించి, సామాన్య ప్రజానీకాన్ని కూడా సమరయోధులుగా మార్చిన అపూర్వమైన శక్తిగా నిలిచింది.వందేమాతరం గేయం మొదటగా 1875 నవంబరు 7న బంకించంద్ర ఛటర్జీ రాశారు. అనంతరం ఆయన రాసిన ప్రసిద్ధ బెంగాలీ నవల ఆనందమఠ్ (1882)లో భాగంగా ఇది ప్రచురితమైంది. ఈ గేయం స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో విస్తృతంగా ప్రచారం పొందింది. ముఖ్యంగా 1905 బెంగాల్ విభజన ఉద్యమ కాలంలో వందేమాతరం నినాదం దేశవ్యాప్తంగా ప్రతిధ్వనించింది. మదన్మోహన్ మాలవ్య, లాలా లజపతిరాయ్, బిపిన్ చంద్రపాల్, అరవింద ఘోష్ వంటి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రసంగాలలో, ఉద్యమాలలో ఈ గేయాన్ని ప్రజలలో చైతన్యాన్ని కలిగించే ఆయుధంగా వినియోగించారు. 1947లో స్వాతంత్ర్యం అనంతరం భారత ప్రభుత్వం వందేమాతరం గేయానికి జాతీయగేయ హోదాను కల్పించింది. జాతీయగీతమైన 'జనగణమన'కు ఎంత గౌరవం ఇచ్చారో, వందేమాతరానికి కూడా అంతే సమాన స్థాయిలో గౌరవాన్ని కేటాయించారు. దేశ గౌరవానికి ప్రతీకగా నిలిచిన ఈ గేయం ఇప్పటికీ ప్రతి జాతీయ వేడుకలో, విద్యాసంస్థలలో, ప్రజాసభలలో ప్రతిధ్వనిస్తూ భారతీయుల గుండెల్లో దేశభక్తి జ్వాలలను రగిలిస్తోంది.

**వందేమాతరం గేయం-చారిత్రక నేపథ్యం :** బంకించంద్ర ఛటర్జీ (1838-1894) బెంగాలీ సాహిత్య చరిత్రలో ఆధునిక నవలా రచనకు ఆద్యుడిగా చెబుతారు. ఆయన రాసిన ఆనందమఠ్ నవల సన్యాసి తిరుగుబాటును నేపథ్యంగా తీసుకుని, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ పోరాటాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ నవలలో భాగంగా వచ్చిన వందేమాతరం గేయం, భారతదేశాన్ని 'తల్లి'గా ప్రతిష్ఠిస్తూ, మాతృభూమి పట్ల అపారమైన భక్తి, త్యాగభావాన్ని ప్రతిఫలిస్తుంది.ఈ గేయంలోని ప్రతి పాదం భారతీయుల మనసులను తాకే శక్తిని కలిగి ఉంది. మాతృభూమిని దేవతా స్వరూపంగా చిత్రీకరించడం ద్వారా దేశభక్తిని ఆధ్యాత్మిక అనుభూతిగా మలిచారు. ఈ విధానం అప్పటి ఉద్యమ కారులకు అపూర్వమైన ప్రేరణగా మారింది.

**స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం పాత్ర :** వందేమాతరం గేయం స్వాతంత్ర్య ఉద్యమంలో కేవలం నినాదంగా మాత్రమే కాక, ఒక మానసిక విప్లవానికి మూలంగా నిలిచింది. బెంగాల్ విభజన (1905) అనంతరం ప్రారంభమైన స్వదేశీ ఉద్యమంలో ఈ గేయం విస్తృత ప్రచారం పొందింది. విద్యార్థులు, యువకులు, రైతులు, కార్మికులు అందరూ వందేమాతరం నినాదంతో వీధుల్లోకి వచ్చి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు (సుమిత్ సర్కార్, Modern India, 1983).లాలా లజపతిరాయ్ తన ప్రసంగాలలో వందేమాతరం గేయాన్ని భారతీయుల హృదయ స్పందనగా పేర్కొన్నారు. బిపిన్ చంద్రపాల్ దీనిని జాతీయ చైతన్యానికి ప్రాణస్వరూపమని అభివర్ణించారు. అరవింద ఘోష్ తన పత్రిక వందేమాతరం ద్వారా ఈ గేయాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తూ యువతలో విప్లవాత్మక ఆలోచనలను నాటారు

**వందేమాతరం గేయంలోని భావార్థం, ప్రతీకలు, అలంకారాలు**

"వందే మాతరం" అనే పదబంధం సంస్కృత భాషలో గాఢమైన అర్థాన్ని కలిగి ఉంది. 'వందే' అంటే నమస్కరిస్తున్నాను, 'మాతరం' అంటే తల్లిని. అనగా మాతృభూమికి నమస్కరిస్తున్నాను అనే అర్థం వస్తుంది. ఈ గేయంలో దేశాన్ని సస్యశ్యామలంగా, నదులతో, పర్వతాలతో, సంపదలతో నిండిన తల్లిగా వర్ణించడం కనిపిస్తుంది. ఇది భారతదేశాన్ని జీవంతమైన దేవతగా చిత్రీకరించే ప్రతీకాత్మక శైలి.ఈ గేయంలో ఉపమాలం కారం, రూపకాలంకారం, ప్రతీకాలంకారం విస్తృతంగా వినియోగించబడ్డాయి. దేశాన్ని "శుభ్రజ్యోత్స్నాపులకిత యామిని"గా వర్ణించడం ద్వారా భారతదేశ సౌందర్యాన్ని కవితాత్మకంగా ఆవిష్కరించారు. ఇది కేవలం భౌతిక వర్ణనే కాకుండా, ఆధ్యాత్మిక మహిమను కూడా ప్రతిబింబిస్తుంది. స్వాతంత్ర్యానంతర కాలంలో వందే మాతరం గౌరవ స్థానం 1947లో భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత, రాజ్యాంగ సభ వందేమాతరం గేయానికి జాతీయగేయ హోదా కల్పించింది. రాజ్యాంగంలో దీనికి ప్రత్యేక స్థానం ఇచ్చారు. ఇది జాతీయగీతం 'జనగణ మన'తో సమానంగా గౌరవింపబడు తుంది. ప్రతి ప్రభుత్వ కార్యక్రమం, పాఠశాలల జాతీయ వేడుకలు, ప్రజాసభలలో వందేమా తరం గేయం వినిపించడం పరిపాటిగా మారింది.

**వందేమాతరం ప్రేరణతో తెలుగు సాహిత్యంలో ప్రతిఫలనం**

వందేమాతరం గేయం ప్రభావంతో తెలుగు సాహిత్యంలో కూడా అనేక దేశభక్తి గేయాలు, కవితలు, నాటకాలు, వ్యాసాలు వెలువడ్డాయి. గురజాడ అప్పారావు, దేశభక్తి రమణయ్య, దాశరథి కృష్ణమాచార్య, శ్రీశ్రీ వంటి కవులు తమ రచనల్లో మాతృభూమి మహిమను వందేమాతరం భావప్రవాహంతో అనుసంధానించారు.

**బంకించంద్ర ఛటర్జీ - భారత జాతీయ చైతన్యానికి శిల్పి :** ఆధునిక భారతీయ సాహిత్య చరిత్రలో బంకించంద్ర ఛటర్జీ (1838-1894)అగ్రగణ్య స్థానాన్ని ఆక్రమించిన మహాకవి, నవలా రచయిత, వ్యాసకర్త, సంపాదకుడు, సాహిత్య విమర్శకుడు. పంతొమ్మిదవ శతాబ్దం ఉత్తరార్థంలో ఆయన ప్రారంభించిన సాహిత్య ఉద్యమం, ఇరవయ్యో శతాబ్దం తొలి దశ వరకూ మాత్రమే కాకుండా, ఆ తరువాతి భారతీయ సాహిత్య వికాసానికీ పునాది వేసింది.బెంగాలీ సాహిత్యానికే పరిమితం కాకుండా, ఆయన రచనలు సమస్త భారతీయ భాషా సాహిత్యాలపై ప్రభావం చూపాయి. ముఖ్యంగా దేశభక్తి, జాతీయ భావన, మాతృభూమి ఆరాధన వంటి అంశాలను సాహిత్యంలో స్థిరపరచిన ఘనత బంకించంద్రకే దక్కుతుంది.ప్రపంచ సాహిత్య చరిత్రలో జాతుల విముక్తి పోరాటాల సందర్భంలో ఒక మహాకవి రాసిన గీతం తన జాతి ప్రజలను సమరానికి ప్రేరేపించి, స్వాతంత్ర్య ఉద్యమాన్ని తీవ్రతరం చేసిన అపూర్వ సంఘటనగా వందేమాతరం నిలుస్తుంది.బంకించంద్ర అసలు కుటుంబ నామం "ఛటోపాధ్యాయ్". బ్రిటిష్ అధికారులు ఈ పదాన్ని సరిగా ఉచ్చరించలేక "ఛటర్జీ"గా మార్చి పిలవడం ప్రారంభించారు. కాలక్రమంలో ఈ రూపమే విస్తృతంగా ప్రచారం పొందింది.ప్రపంచవ్యాప్తంగా కూడా ఆయనను "బంకించంద్ర ఛటర్జీ" అనే పేరుతో గుర్తించడం మొదలైంది.ఇది వలస పాలన కాలంలో భారతీయ నామాల వికృతీకరణకు ప్రతీకగా నిలిచే ఉదాహరణగా పరిగణించబడుతుంది (నిఖిల్ సర్కార్, Colonial Bengal and Cultural Identity, 1998). బంకించంద్ర ఛటర్జీ సాహిత్య ప్రతిభ బహుముఖమైనది. ఆయన నవలలు, వ్యాసాలు, సాహిత్య విమర్శ, తత్త్వ చింతన, వ్యాఖ్యాన రచనలు అన్నింటిలోనూ కొత్త దారులను తెరిచారు. ముఖ్యంగా ఆధునిక భారతీయ నవలా సంప్రదాయానికి ఆద్యుడిగా బంకించంద్రను సాహిత్య చరిత్రకారులు గుర్తిస్తారు.దుర్గేశనందిని, కపాలకుండల, మృణాళిని, ఆనందమఠ్, దేవీ చౌధురాణి, సీతారాం వంటి నవలలు ఆయన సృజనాత్మక ప్రతిభకు సాక్ష్యాలుగా నిలుస్తాయి. వంగదేశంలోని సాహిత్య విమర్శకుల అభిప్రాయం ప్రకారం, ఆధునిక కాలంలో బంకించంద్ర వంటి నవలా రచయిత మరొకరు లేరని, ఆయన సృష్టించిన పాత్రలు కేవలం కాల్పనిక వ్యక్తులు కాకుండా, సమకాలీన సమాజాన్ని ప్రతిబింబించే జీవంత స్వరూపాలని పేర్కొంటారు.బంకించంద్ర రాసిన ఆనందమఠ్ (1882) భారత స్వాతంత్ర్య ఉద్యమ సాహిత్యంలో ఒక మైలురాయి.ఈ నవల సన్యాసి తిరుగుబాటును నేపథ్యంగా చేసుకుని, విదేశీ పాలనకు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటాన్ని చిత్రిస్తుంది.ఇందులోని పాత్రలు-మహేంద్ర, కళ్యాణి, జిబానానంద, శాంతానంద-భారతీయుల త్యాగబుద్ధికి, వీరత్వానికి ప్రతీకలుగా నిలుస్తాయి.ఈ నవలలో భాగంగా వచ్చిన "వందేమాతరం" గీతం, దేశభక్తి సాహిత్యంలో విప్లవాత్మక మార్పును తెచ్చింది. ఈ గేయం భారత స్వతంత్ర సమరశంఖంగా పనిచేసింది. వందేమాతరం గీతం భారతదేశాన్ని మాతృస్వరూపంగా ప్రతిష్ఠిస్తూ, దేశభక్తిని ఆధ్యాత్మిక అనుభూతిగా మార్చింది.ఈ గేయంలోని ప్రతీకలు, రూపకాలు, వర్ణన నైపుణ్యం భారతీయ కవితా సంప్రదాయంలో అపూర్వమైన శిల్పాన్ని ప్రతిబింబిస్తాయి. (తరువాయి రేపు..)



డా.ఐ.చిదానందం
తెలుగు అధ్యాపకులు
చరవాణి - 8801444335

# పారదర్శకత, స్వేచ్ఛ, సామాజిక న్యాయమే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా అభివృద్ధి కోసం అందరూ సహకరించాలి
- క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలు
- మహిళల అభివృద్ధికి మరిన్ని పథకాలు
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 26 (జనం సాక్షి) :** జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుటకు అందరి సహకారం ఎంతైనా అవసరమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. 77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా లు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రపంచంలోనే గొప్ప సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా భారతదేశమును నిలుపుకునేందుకు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారథ్యంలో భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి తెచ్చుకున్నామన్నారు. ప్రజా పాలన, పారదర్శకతతో సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ సామాజిక న్యాయము సమాన అవకాశాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఆడపడుచులు ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 5 కోట్ల 15 లక్షల మంది మహిళలు ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రూపాయల వరకు 849 కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందని ఆయన తెలిపారు. రైతు బీమా ద్వారా మరణించిన రైతులకు 5 లక్షల చొప్పున 367 కోట్ల రూపాయలను నామిని ఖాతాల్లో జమ్మ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇండ్లు లేని నిరుపేదలు 265269 మంది దరఖాస్తు చేసుకోగా ఇప్పటివరకు 12863 గృహాలు నిర్మించుకోవడానికి ఆమోదించినట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద జిల్లాలో 19888 కుటుంబాలకు 12 కోట్ల చెల్లింపులు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గృహ జ్యోతి కింద 142932 కుటుంబాలకు 70 కోట్ల 44 లక్షల సబ్సిడీని ప్రభుత్వ అందజేసిందని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో 119735 మంది లబ్ధి చేకూరుతుందని ఇప్పటికీ ప్రభుత్వం 10.40 కోట్ల రూపాయల సబ్సిడీ అందించిందని నేను తెలిపారు. జిల్లాలో నూతనంగా 43589 కొత్త రేషన్ కార్డు జారీ చేసి 162000 యూనిట్లకు అదనపుదేసిన మంజూరు చేయడం జరిగిందని, 284607 ఆహార భద్రత కార్డులలో 9709656 యూనిట్ల గాను ప్రతి మాసము 5826 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అధిక పాల ఉత్పత్తికి గాను 37 లక్షల 50 వేల విలువ గల 10 టన్నుల హైబ్రిడ్ జాతి గడ్డి విత్తనాలు 75 శాతం సబ్సిడీపై పంపిణీ చేయబడ్డాయని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఇప్పటివరకు 31695 మంది పేదల చికిత్స నిమిత్తం 86 కోట్ల 29 లక్షల రూపాయలను చెల్లించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద 3 వేల 2 వందల లబ్ధిదారులకు 32 కోట్ల రూపాయలు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల సహకారంతో అటవీ శాఖ ద్వారా 47.86 నాటినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా పరిధిలో పది కోట్ల రూపాయలతో అనంతగిరి కోట్ల పల్లి గుట్లపల్లి అంతారం బొమ్రాజ్ పెట్ జాఫర్ పల్లి లలో అర్బన్ పార్కులు మంజూరు చేయడం జరిగిందని వీటిలో అనంతగిరి అర్బన్ పార్క్ పనులు 80% పూర్తి అయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు వివిధ సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. రోడ్డు వారోత్సవాల సందర్భంగా రోడ్డు ప్రమాదాలపై నిర్వహించిన అవగాహన, అదేవిధంగా నేరస్థులను పసిగట్టే డాగ్ స్క్వాడ్ ప్రదర్శన ఎంతగానో ఆకర్షించబడ్డాయి. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో శాసనసభ్యులు కాలే యాదయ్య, బి.మనోహర్ రెడ్డి, అదనపు కలెక్టర్ లు రాజేశ్వరి, సుధీర్ లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సెలబ్రిటి క్లబ్‌లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్



**శామీర్‌పేట్, జనవరి 26 (జనం సాక్షి) :** గ్రేటర్ హైద్రాబాద్ లోని శామీర్ పేట డివిజన్లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సెలెబ్రిటి క్లబ్లో స్టేట్ ఇన్ కంట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ సుబ్రమణ్యం, సెలెబ్రిటి క్లబ్ డైరక్టర్ సరోజినిరెడ్డిలు విచ్చేసి మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సెలబ్రిటీ క్లబ్ ను రంగు రంగుల జెండాలతో అతి సుందరంగా డిజిటల్ కాంతులతో ముస్తాబు చేశారు. పండగ వాతా వరణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను అంబ రాన్నంటిన సంబరాల మధ్య ఘనంగా జరుపు కున్నారు. అనంతరం క్లబ్ సిబ్బందికి స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి అందరికి గణతంత్ర దినోత్సవ శుభా కాంక్షలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సెలెబ్రిటి క్లబ్లో ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించారు. త్రివర్ణ రంగుల్లో తయారు చేసిన పలు రకాల స్వీట్లను స్టాల్స్ లో పెట్టారు. ఈ స్టాల్స్ ను రాష్ట్ర ఇన్ కంట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ సుబ్ర మణ్యం, క్లబ్ డైరక్టర్ సరోజిని రెడ్డిలు ముఖ్య అతిదులుగా విచ్చేసి ప్రారంబించారు. వినూత్నంగా తయారుచేసిన స్వీట్లు, పండ్ల రకాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సెలెబ్రిటి క్లబ్ జనరల్ మేనెజర్ విజయ్ భరత్, ఆర్ఎం హరి జోసఫ్, సెలెబ్రిటి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను మహారాణులుగా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు, జనవరి 26 (జనంసాక్షి) :** మహిళలను మహారాణులుగా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మెప్మా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరై, చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రేవంతన్న సర్కారు మహిళలకు పెద్దపీట వేస్తుంది. పట్టణంలో ఉన్న మహిళ సంఘాలకు వడ్డీలేని రుణాలు, బ్యాంక్ లీంకేజీ ద్వారా ఇప్పటికే దాదాపు రూ. 25 కోట్ల అందించాం. ప్రజా ప్రభుత్వంలో మహిళలను పారిశ్రామిక వేత్తలను చేయడమే లక్ష్యం. ప్రజాప్రభుత్వంలో ఏ పథకం తెచ్చిన మహిళలకు ప్రత్యేక ప్రధాన్యత ఉంటుంది. మున్సిపల్ అభివృద్ధిలో ఆర్.పీ ల పాత్ర కీలకం. గతంలో మాదిరిగా కాకుండా నాణ్యమైన చీరలు పంపిణీ చేస్తున్నాం. ఉగాది పండగ వరకు అందరికి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తాం. మహిళలను మహారాణులుగా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. కొంత మంది చేసే తప్పుడు ప్రచారాలు నమ్మల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత



**తాండూరు, జనవరి 26 (జనంసాక్షి) :** ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్థ్య విఠల్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం కర్ణాటక రాష్ట్రం సేడం రాఘవపూర్ గ్రామంలో తిప్పయ్య ముత్య పూజారి ఆధ్వర్యంలో శివ మహా పడిపూజ కార్యక్రమం అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్థ్యవిఠల్ నాయక్ హాజరై మహా పడిపూజ లో పాల్గొన్నారు. తిప్పయ్య ముత్యను దర్శించుకుని తరించారు. తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్థ్య విఠల్ నాయక్ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో పరమేశ్వరుని కొలవాలని పేర్కొన్నారు. నియమ నిష్ఠలతో పంచాక్షరి మంత్రాలు పటిస్తే సకల శుభాలు చేకూరుతాయని తెలిపారు. అనంతరం శివ మహా పడిపూజ సందర్భంగా భక్తులను దృష్టిలో పెట్టుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేడం మాజీ ఎమ్మెల్యే రాజ్ కుమార్ , కళాకారులు శివానంద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల రక్షణకు ప్రభుత్వ ప్రాధాన్యత

- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**జడ్చర్ల, జనవరి 26 (జనంసాక్షి) :** పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న శానిటేషన్ సిబ్బంది ఆరోగ్యం, భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని జడ్చర్ల శాసన సభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ జి. లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు రక్షణ సామాగ్రిని నిత్యావసర వస్తువులను క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పని చేసే కార్మికులు ప్రమాదాలకు గురికాకుండా ఉండటానికి, ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ పొందడానికి నాణ్యమైన భద్రతా పరికరాలను అందజేస్తున్నట్లు తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం మున్సిపాలిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్మికుల అవసరాల నిమిత్తం ఒక్కొక్కరికి 2 రేడియం జాకెట్లు, ఒక జత బూట్లు, 2 చేతి గ్లౌజులు, 2 జతల బట్టలు, 2 చీరలు, 2 టవల్స్, 24 సంతూర్ సబ్బులు, 24 సర్ఫ్ ఎక్సెల్ సబ్బులు, 1 లీటర్ కొబ్బరి నూనె అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, కౌన్సిలర్లు కుమ్మరి రాజు, చైతన్య చౌహాన్, రమేష్, జ్యోతి, ఉమాదేవి, నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కార్ అంటేనే పేదల ప్రభుత్వం

- ప్రభుత్వ సంక్షేమ పథకాలే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తాయి
- కాంగ్రెస్ పార్టీకి ఓటేసి అభివృద్ధి లో భాగస్వాములు కండి
- మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతరావ్



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 26 (జనం సాక్షి) :** కాంగ్రెస్ సర్కార్ అంటేనే పేదల ప్రభుత్వమని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలే కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీ తో గెలిపిస్తాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతరావ్ తెలిపారు. సోమవారం మెదక్ పట్టణం అవుసులపల్లిలోని ముత్యాలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పల్లు వార్డులలో మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి అభివృద్ధి లో భాగస్వాములు కావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన రెండు సంవత్సరాల కాలంలోనే ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఒక్కొక్క హామీని అమలుపరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళు తున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పట్టణంలో కోట్లది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నామని గుర్తు చేశారు. గత పాలకులు పట్టణాన్ని దోచుకున్నారని అభివృద్ధిని గత పాలకులు మర్చిపోయారని విమర్శించారు. పట్టణంలో ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వారిని సొంతింటి వారిని చేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అని నిరుపేదలకు కాంగ్రెస్ సర్కార్ అండగా ఉంటుందని తెలిపారు. ప్రతి వార్డులో పార్టీ క్యాడర్ సమన్వయంతో పనిచేయాలని కోరారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాలిటీ చైర్మెన్ తోడుపునూరి చంద్రపాల్ మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు, బ్లాక్, మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

# దేవాలయాలు పాఠశాలలను అభివృద్ధి చేసుకుందాం



**మొయినాబాద్, జనవరి 26 (జనం సాక్షి) :** పాఠశాలల అభివృద్ధితో పేద విద్యార్థుల అభివృద్ధి విద్యను అందించేందుకు అందరం కృషి చేసిన వారు అవుతామని కేతిరెడ్డిపల్లి సర్పంచ్ గడువు యాదయ్య అన్నారు దేవాలయాలు పాఠశాలలు రెండు సమానమేనని దేవాలయాలలో మనశ్శాంతి ప్రశాంతత లభిస్తుందని పాఠశాలల్లో విద్యా విజ్ఞానం పెంపొందుతుందని ఇందుకు ఈ రెండు అభివృద్ధి చేసేందుకు పార్టీలకతీతంగా ఎవరు ముందుకు వచ్చిన కాదనకుండా అభివృద్ధి చేసుకుందామని సర్పంచ్ గొడుగు యాదయ్య పేర్కొన్నారు సోమవారము మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామస్తులు సుజాత వార్డ్ నెంబర్ ప్రాథమిక జిల్లా పరిషత్ పాఠశాలలకు సొంత నిధులతో పాఠశాలలో అన్ని కొత్త రంగుల తో పాటు వివిధ బోర్డులను ఏర్పాటు నిర్వహించారు అదేవిధంగా గ్రామానికి చెందిన సయ్యదామత్ ప్రాథమిక పాఠశాలకు గేటుని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పాఠశాలలో పలు కార్యక్రమాలను గ్రామ సర్పంచ్ యాదయ్య ప్రారంభించి ఆయన మాట్లాడుతూ పాఠశాలలు దేవాలయాలని దేవాలయాలు మనశ్శాంతికి భక్తులకు నిలయమని తెలిపారు పాఠశాలల్లో విద్యాబుద్ధులు నేర్పించడంతో పాటు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు దేవాలయాల్లో భక్తునికి మనశ్శాంతి ప్రశాంతత కలుగుతుందని ఈ రెండు ప్రజలకు ఎంత అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజలు సమాజం కోసం అభివృద్ధి చేయడానికి పార్టీలకు అతీతంగా ముందుకు రావాలని పేర్కొన్నారు కేతిరెడ్డిపల్లి గ్రామంలో పాఠశాలలు దేవాలయాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని మరింత అభివృద్ధి చేసేందుకు అందరు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కృష్ణారెడ్డి గుడ్ గట్టిగా రమేష్ దారేది కృష్ణారెడ్డి వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# క్రీడల్లో గెలుపు, ఓటములు సమానంగా స్వీకరించాలి

- ఫ్యూచర్ సిటీ అదనపు సిపి చందన దీప్తి
- విజేతలకు బహుమతుల అందజేత



**యాచారం, జనవరి 26 (జనం సాక్షి) :** క్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని ఫ్యూచర్ సిటీ అదనపు సిపి తన దీప్తి అన్నారు. మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో నవీన్ రెడ్డి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రధానోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యువత సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ శివారెడ్డి టీం హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి చౌదర్పల్లి 50,000, రెండో బహుమతి 25,000 గడ్డ మల్లయ్య గూడ టీమ్స్ గెలుచుకున్నాయి సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్పూర్తిని ప్రదర్శించి పోటీలలో మెరుగైన ప్రతిభను కనబరచాలన్నారు. క్రీడలతో స్నేహభావం, గెలుపు ఓటములను సమానంగా తీసుకోవడం, ఏకాగ్రత పెరుగుతుందని, శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసం కలుగుతాయని పేర్కొన్నారు. యువత చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలని, క్రీడలతో క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు. క్రీడలు ఆడటం వల్ల అనేక రుగ్మతలు తొలగిపోతాయని అన్నారు. క్రీడల వల్ల స్నేహ, సంబంధాలు పెరుగుతాయని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా యువత డ్రగ్స్, గంజాయి, చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దని సూచించారు. యువత క్రీడలవైపు ఆసక్తి చూపుతూ క్రీడల్లో రాణించి, శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగాలని ఆకాంక్షించారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవ పురస్కారం అందుకున్న ఏఈఓ శ్రీపతి రెడ్డి



**కొడంగల్, జనవరి 26 (జనం సాక్షి) :** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పి స్నేహ మెహ్రా ఐపీఎస్ చేతుల మీదుగా రుద్రారం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీపతి రెడ్డి ఉత్తమ సేవ పురస్కారం అందుకున్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి



**మొయినాబాద్, జనవరి 26 (జనంసాక్షి) :** విద్యార్థులకు సృజనాత్మక నాణ్యమైన విద్యను అందించినప్పుడే విద్యార్థులు అభివృద్ధి చెందేందుకు వీలుంటుందని, మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ లు పేర్కొన్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు గ్రామ పరిధిలో శ్రీ శివ సాయి హై స్కూల్ 25వ వార్షికోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాఠశాల కరస్పాండెంట్ గోపాలరావు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి విద్యార్థులు రేపటి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత పాఠశాల యాజమాన్యంపై ఆధారపడి ఉంటుందని, అన్నారు. డబ్బేకు ప్రాధాన్యత ఇస్తూ.. నడుపుతున్న పాఠశాలలకు చమర గీతం పాడి.. విద్యార్థుల భవిష్యత్తు కొరకు పాటుపడవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు. తను శ్రీ శివ సాయి పబ్లిక్ పాఠశాలకు 13సార్లు వచ్చి ఇలాంటి కార్యక్రమంలో పాల్గొన్నడం నాకు ఎంతో గర్వకారణమని, సబిత ఇంద్రారెడ్డి అన్నారు. మాజీ ఐపీఎస్ అధికారి జేడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించే బాధ్యతను తీసుకోవాలని జేడీ లక్ష్మీనారాయణ తెలిపారు. మారుమూల గ్రామంలో పేద విద్యార్థులను తీర్చిదిద్దుతున్న యాజమాన్యాలను అభినందించారు. తను ఈ కార్యక్రమానికి హాజరుకావడం తను చిన్ననాటి పాఠశాలల్లో చదువుకున్న విద్య గుర్తుకొస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, బీజపురం సుమలత, బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వప్న సతీష్, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లగొల్ల అశోక్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త నరసింహారెడ్డి, ముదిగొండ రవి యాదవ్, షాబాద్ శ్యామ్ రావు, కొత్త మాణిక్ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ పల్లగొల్ల కృష్ణ యాదవ్, స్థానిక నాయకులు మరియు ప్రగతి రిసార్ట్స్ జీవీ.కే రావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు పాఠశాలలో మంచి మార్కులు ర్యాంకులు సాధించిన వారికి బహుమతులను అందించారు.

# ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజల చెంతకు చేర్చిన ఎమ్మెల్యే



**వనపర్తి బ్యూరో, జనవరి 26 (జనంసాక్షి) :** 77గణతంత్ర దినోత్సవ సందర్భంగా వనపర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన వనపర్తి నియోజకవర్గ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, జూఎషె సభ్యులు శంకర్ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు తదితలు పాల్గొన్నారు.

### అమ్మ చెరువుకు పునర్జీవం

వనపర్తి పట్టణ కలుషిత నీటితో పూర్తిగా కలుషితమైపోయిన అమ్మ చెరువుకు పునర్జీవనం పోసేందుకు అమృత్ 2.0 పథకం ద్వారా 3 కోట్ల 14 లక్షల 60 వేలు కేటాయించినట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం అమ్మ చెరువు పునర్జీవ పనులకు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ చెరువు పూర్తిగా కలుస్తమైపోయిందని చెరువును పూర్వకాలం మాదిరిగా పూర్తిస్థాయిలో స్వచ్ఛమైన వర్షపు నీరు నిలువ ఉండేలాగా పునరుద్ధరణ చేస్తామని వారు పేర్కొన్నారు.వనపర్తి పట్టణం నుంచి వచ్చే కలుషిత నీటిని చెరువులో కలవకుండా దారి మళ్లించి చెరువును పరిరక్షించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభం

వనపర్తి మండలం పెద్దగూడెం తండా రూ. 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేనరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా ఎన్నుకోబడ్డ వాళ్య నాయక్ ని సర్పంచ్ చాంబర్లో శాలువాలు పూలమాలలతో సత్కరించి సన్మానించారు.గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు పనిచేయాలని,పార్టీలకు అతీతంగా వ్యవహరించాలని వారు సూచించారు.గ్రామాభివృద్ధికి కావలసిన పనుల మంజూరిలో ఎల్లవేళలా సహకరిస్తామని ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, మండలాధ్యక్షుడు రవి కిరణ్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మార్కెట్ మాజీ అధ్యక్షులు ఎత్తం రవి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### నాగులకుంట పునర్జీవ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

పెబ్బేరు మున్సిపాలిటీ 11వ వార్డులో గల నాగులకుంటలో అమృత్ స్కీం 2.0 ద్వారా రూ. 3 కోట్ల 14 లక్షల 60 వేల రూపాయలతో చేపట్టిన పునర్జీవ పనులకు సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శంకుస్థాపన చేశారు.దినదిన అభివృద్ధి చెందుతున్న పెబ్బేరు పట్టణంలోని మురికి ఈ కుంటలోకి చేరి గుంట పూర్తిగా కనిష్టమైపోయింది.ఈ క్రమంలో గుంట నీటిని శుద్ధి చేసి గుంటకు పునర్జీవనం ఇవ్వడానికి అమృత్ స్కీం 2.0 ద్వారా పనులు చేపట్టిన ఎమ్మెల్యే తెలిపారు.దీంతో కుంట పూర్తిగా స్వచ్ఛమైన నీటితో నిండటమే కాకుండా కొట్టడానికి శోభయామనంగా మారనిందని మినీ ట్యాంక్ బండ్ లాగా కారు ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని నాణ్యవంతంగా చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదుని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నాయకులు రంజిత్, దయాకర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి. సురేందర్ గౌడ్ పట్టణ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### వస్త్ర దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

వనపర్తి పట్టణంలోని భగీరథ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన,మన ట్రెండ్స్ మచ్చా,వస్త్రదుకానాన్ని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ వస్త్ర దుకాణాన్ని ఏర్పాటు చేసుకున్న హైదరాబాద్‌కు చెందిన యువకులు శాంతి వర్ధన్, రాహుల్లను ఎమ్మెల్యే అభినందించారు. దినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణంలో ఇలాంటి వ్యాపార సముదాయాల ఏర్పాటు లాభదాయకంగా ఉంటుందని యువకులు ఉద్యోగ కల్పనతో పాటు ఇలాంటి ఉపాధి, వ్యాపార అవకాశాలపై కూడా దృష్టి సారిస్తే భవిష్యత్తు బాగుంటుందని, అభిప్రాయపడ్డారు.యువకులు చెడు మార్గాలలో కాకుండా భవిష్యత్తు బాగుండే మార్గాలను ఎంచుకొని ముందుకు నడవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

### వికలాంగులకు ఉపకరణాల అందించిన ఎమ్మెల్యే

పెబ్బేరు మున్సిపాలిటీకి చెందిన పలువురు దివ్యాంగులకు సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పలు ఉపకారణాలను అందజేశారు.ప్రభుత్వ సంక్షేమ శాఖ నుంచి మంజూరైన స్కూటీ బ్యాటరీసైకిల్, ట్రై సైకిల్, లాప్టాప్ లాను అందజేశారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదుని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నాయకులు రంజిత్, దయాకర్ రెడ్డి,యుగేందర్ రెడ్డి.సురేందర్ గౌడ్ పట్టణ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నూతన అంగన్వాడి భవనానికి శంకుస్థాపన

వనపర్తి మండలం మెంటే పల్లి గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, వనపర్తి డీసీసీ అధ్యక్షులు శివసేన రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన వారికి గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో బాణాసంచా కాల్చి ఘనంగా స్వాగతం పలికారు.అన్ని విధాల గ్రామ అభివృద్ధి సాధించేలా ఇటీవల ఎన్నికైన సర్పంచ్‌లు పనిచేయాలని వారన్నారు. గ్రామాభివృద్ధికి ఎలాంటి సహాయ సహకారా లభించాలని ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ప్రతి సమస్య వాళ్ళ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని వారు సర్పంచ్ రాములు కు సూచించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, మండలాధ్యక్షుడు రవి కిరణ్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మార్కెట్ మాజీ అధ్యక్షులు ఎత్తం రవి, ఖిల్లా ఘణపురం మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో ముదిరాజులకు స్థానం కల్పించాలి

- ఎమ్మెల్యేకు వినతి



**పెబ్బేరు, జనవరి 26 (జనం సాక్షి) :** పెబ్బేర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్ సీట్ల కేటాయింపుల్లో ముదిరాజులకు అవకాశాలు కల్పించాలని పెబ్బేరు మత్స్యకార ముదిరాజ్ సంఘం నాయకులు సోమవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. పెబ్బేరు మున్సిపాలిటీలో ముదిరాజ్ ఓటర్ లు రెండవ స్థానంలో ఉన్నామని అందువల్ల మున్సిపాలిటీ ఎన్నికలలో ముదిరాజ్ సామాజిక వర్గానికి సీట్ల కేటాయింపులు న్యాయం చేయాలని రాజకీయంగా ఎదగడానికి సహకరించాలని వారు ఎమ్మెల్యేను కోరడం జరిగింది. ఉ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు మాజీ ఎంపిటిసి చింతకాయల కర్రెన్న, గోనెల బాలస్వామి, కటికల ఆనంద్ , కటికల వినోద్, గోనెల కురుమూర్తి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరంగాపూర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు యు బాలరాజు ఏకగ్రీవ ఎన్నిక



**శ్రీరంగాపూర్, జనవరి 26 (జనం సాక్షి) :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో సోమవారం నాడు ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీలో ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా యు. బాలరాజు, గౌరవ అధ్యక్షుడిగా రంగస్వామి నాయుడు, ఉపాధ్యక్షులుగా శివసాగర్, ప్రధాన కార్యదర్శిగా నారాయణ, కోశాధికారిగా నరేష్ గౌడ్, ప్రచార కార్యదర్శిగా శరత్ కుమార్, కార్యవర్గ సభ్యులు హరీష్ గౌడ్, శ్రీనివాసులు, నరేష్ ,భాష , మదిలేటి లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలరాజు మాట్లాడుతూ శ్రీరంగాపురం మండలంలో విలేకరుల ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్య ప్రెస్ క్లబ్ నూతన భవనం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు నిరుగంటి వెంకటేష్ గౌడ్, రవీందర్ గౌడ్, వేణుగోపాల్, పాల్గొన్నారు.

## జనంసాక్షి 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన పందెం సుఖేందర్ రెడ్డి



**రేవల్లి, జనవరి 26 (జనంసాక్షి) :** ఏదుల మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని రేవల్లి మండల జనంసాక్షి రిపోర్టర్ శేఖర్ సమక్షంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పందెం సుఖేందర్ రెడ్డి జనంసాక్షి 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ జనంసాక్షి పత్రిక ప్రజలకు, ప్రతినిధులకు మధ్య వారధిగా పని చేస్తూ, నిజాలు నిర్భయంగా వెలికితీస్తూ నిర్భయంగా వార్తలను ప్రచురితం చేస్తూ, ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను ప్రజలకు అందే విధంగా చూస్తున్న పత్రిక జనంసాక్షి పత్రిక అని అన్నారు. ఈ సందర్భంగా జనంసాక్షి యజమాన్యానికి, వనపర్తి జిల్లా బ్యూరో మాధవరావు, జిల్లా జనంసాక్షి జర్నలిస్టులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏదుల మండల సర్పంచ్ పరశురాములు యాదవ్, ఉపసర్పంచ్ శేషిరెడ్డి, గ్రామ వార్డు మెంబర్లు ఉప్పరి వెంకటయ్య, శివ లీల, వీరపాగ కురుమూర్తి, పిల్లెల బంగారమ్మ, ఎర్రమోని కాశమ్మ, దండు వెంకటస్వామి, మధు, కొమ్మ మల్లేష్, దేవర రాముడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పందెం సుఖేందర్రెడ్డి, ఏదుల మండల ఎమ్మార్వో మల్లికార్జున్, ఎంపీడీఓ రఘు రాములు, డా. బీ. ఆర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మద్దిలేటి, బీజేపీ నాయకులు రాములు యాదవ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ గౌతమి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్

- గుప్తనిధుల బాలరాజు గా పేరు తెచ్చుకున్నది నువ్వే
- ఉప్పునుంతల సర్పంచ్ చింతగల శ్రీనివాసులు



**ఉప్పునుంతల, జనవరి 26 (జనం సాక్షి) :** నల్లమల్ల ముద్దుబిడ్డ డిసిసి అధ్యక్షులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణపై తప్పుడు ఆరోపణలు చేయడానికి వ్యతిరేకిస్తూ మండల కేంద్రమైన ఉప్పునుంతల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉప్పునుంతల సర్పంచ్ చింతగల శ్రీనివాసులు మాట్లాడుతూ గువ్వల బాలరాజు నువ్వు గతంలో నీవు అచ్చంపేటకు వచ్చినప్పుడు నీ ఆస్తుల విలువ ఎంత ఎమ్మెల్యే అయిన తర్వాత నీ ఆస్తుల విలువ ఎంత గుర్తుపెట్టుకోవాలి నీవు నల్లమల్ల ఫారెస్ట్ ఆధ్వర్యంలో ఉన్న అన్ని పురాతన ఆలయాలను తవ్వి లబ్ది పొంది కెసిఆర్ మెప్పుకోసం ఆ రోజులో తవ్వకాల్లో లబ్ధి పొంది ,లబ్ది పొందడమే కాకుండా 100 కోట్లకు అమ్ముడుపోయి అచ్చంపేట ప్రజల ఆత్మగౌరవని తాకట్టు పెట్టిన వ్యక్తివి నువ్వు బువ్వ పెట్టిన టిఆర్ఎస్ పార్టీ నీ బుగ్గిపాలు చేసి నీవు బిజెపి పార్టీలో చేరితే కనీసం నీ వెంట ఒక వార్డ్ నెంబర్ కూడా రాలేదు ఇప్పటికైనా కళ్ళు తెరుచుకొని వాస్తవాలు మాట్లాడు లేకపోతే ప్రజలే నీకు బుద్ధి చెప్తారు అనంతరం మండల పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి మాట్లాడుతూ అచ్చంపేట ప్రాంత ప్రజలు 50 వేల మెజార్టీతో గెలిపించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పై ఆరోపణలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు గతంలో గుంతల బాలరాజు గా పేరు తెచ్చుకున్న నువ్వు పేద ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా ఎమ్మెల్యేగా ఎంతో బిజీగా ఉన్నప్పటికీ అనేక ఆరోగ్య క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న వ్యక్తి డాక్టర్ వంశీకృష్ణ అదేవిధంగా గతంలో 2006 సంవత్సరంలో సొంత అన్నను పట్టపగలే మావోయిస్టులు కాల్చివేశారు ఒక్కసారి ఆరోపణలు చేసే ముందు ఆలోచించి చేయాలని ప్రజలను రెచ్చగొట్టే విధంగా నల్లమల్ల ముద్దుబిడ్డ డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పై మరోసారి తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలే నీకు మళ్ళీ బుద్ధి చెప్తారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర డైరెక్టర్ బొల్లె లక్ష్మయ్య కొత్త అచ్యుతా రెడ్డి శేఖర్ రెడ్డి బీసీ సెల్ మండల అధ్యక్షులు తిరుపతి గౌడ్ మాజీ ఎంపిటిసి రామచంద్రయ్య గారు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మేడమ్ భాస్కర్ యువజన నాయకులు శేఖర్ గౌడ్ కొండలు బొల్లె వెంకటయ్య తదితర పాల్గొన్నారు.


## పాఠకుల మన్ననలు పొందుతున్న జనంసాక్షి పత్రిక

- మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి
- రాయికోడులో జనం సాక్షి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**రాయికోడు, జనవరి 26 (జనం సాక్షి) :** ప్రజాస్వామ్యంలో ప్రజల రక్షణకు, దేశ అభివృద్ధి కొరకు పత్రికలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని, ప్రజా సమస్యలను ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకుపోవడంలో పత్రికలు కీలకమని ప్రస్తుత తరుణంలో పాత్రికేయ రంగం మరింత దృష్టి సారించాలని రాయికోడు మునిపల్లి మండలాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూరి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం రైకోడ్ లోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో వైస్ చైర్మన్ వినయ్ కుమార్.సూపర్వైజర్ మమత.మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్. మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు.వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి. పలువురు డైరెక్టర్ లతో కలిసి జనం సాక్షి 2026 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనం సాక్షి పత్రిక దినదిన అభివృద్ధి చెందుతూ మెరుగైన సమాజం కొరకు మరింతగా కృషి చేస్తూ పాఠకులకు మరింతగా చేరువ అవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జి విట్టల్,బక్కప్ప, జి పనిరాజ్, మహేష్, మైపాల్, సిద్ధన్న, చంద్రమ్మ, తోపాటు నాయకులు రాజు గౌడ్, సంగమేష్, భీమన్న, డాక్టర్ వెంకటేష్, సుభాష్, నగేష్, కార్యాలయ ఉద్యోగులు రమేష్, సంగమేశ్, సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## 'జనం సాక్షి' క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీ సురేష్ శెట్కార్



**నాగలిగిద్ద, జనవరి 26 (జనం సాక్షి) :** జనం సాక్షి దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఇవాళ అట్టహాసంగా జరిగింది. జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ వారి స్వగృహంలో జనం సాక్షి నూతన 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ మాట్లాడుతూ... దశాబ్దాల కాలంగా జనం సాక్షి పత్రిక విలువలతో కూడిన జర్నలిజం చేస్తూ, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. పత్రికలు సమాజానికి అద్దం పడతాయని, జనం సాక్షి నిష్పక్షపాత వార్తలతో ప్రజలకు చేరువకావడం సంతోషకరమన్నారు. నూతన సంవత్సరంలో జనం సాక్షి మరెన్నో విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ శంకరయ్య స్వామి, మనూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ రావు పటేల్, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాలి పటేల్ శివకాంత్, నాగలిగిద్ద యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బిరాదర్ సంతోష్ పటేల్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సాయిచరణ్ గౌలి, యూత్ కాంగ్రెస్ నాయకులు బిరాదర్ నాగేష్,దూదగొండ ఉపసర్పంచ్ అనిల్ కుమార్, బానాపూర్ వార్డు సభ్యులు దుర్గయ్య, జనం సాక్షి మండల ప్రతినిధి ప్రశాంత్, సుధాకర్, యూత్ కాంగ్రెస్ నాయకులు మంత్రి వీరేష్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోటి విలువైన 10 టన్నుల నకిలీ ఎచ్‌టి పత్తి విత్తనాలు పట్టివేత

- నకిలీ పత్తి విత్తనాల వ్యాపారంపై ఉక్కుపాదం
- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 26 (జనం సాక్షి) :** నారాయణపేట జిల్లాలో రైతు లను మోసం చేస్తూ నకిలీ ఎచ్‌టి పత్తి విత్తనాలను అక్రమంగా విక్రయిస్తున్న వారిపై నారాయణపేట జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపారు.సోమవారం నారా యణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పత్రిక సమావేశం నిర్వహించి, జిల్లాలో పట్టుకు న్న నకిలీ పత్తి విత్తనాల వివరాలను వెల్లడించారు.ఈ నెల 25 న సాయంత్రం నారా యణపేట మండలం బండ గొండ, మద్దూరు మండలం కొత్తపల్లి గ్రామలలో జిల్లా పోలీసులు, టాస్క్ ఫోర్స్ ప్రత్యేక పోలీసు బృందం వ్యవసాయ శాఖ సంయు క్తంగా నిర్వహించిన దాడుల్లో, సుమారు రూ.1 కోటి విలువైన 10 టన్నుల నకిలీ ఎచ్ టి పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.భూనీడు మండలం కొత్తపల్లి కి చెందిన వి. బాలకృష్ణ నాయుడు ఎ 1 ముద్దాయి అని, నారాయ ణపేట మండలం బండగొండ కు చెందిన ఎ2: శశివర్ధన్ నాయుడు అని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు, మద్దూరు పోలీస్ స్టేషన్‌లో మరో కేసు చొప్పున మొత్తం రెండు కేసులు నమోదు చేయబడినట్లు ఎస్పీ తెలిపారు.విచారణలో, నిందితులు నకిలీ ఎచ్ టి పత్తి విత్తనాలను అక్రమంగా రవాణా చేసి, నారాయణపేట జిల్లాలో రైతులకు అధిక ధరలకు విక్రయిస్తూ భారీగా లాభాలు పొందుతున్నట్లు తేలిందన్నారు. ఎ1 నిందితుడు గతంలో మద్దూ రు, నర్వ, దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా ఇలాంటి నేరాలకు పాల్పడి నట్లు తేలిందన్నారు. ఆ కేసులన్నీ ప్రస్తుతం కోర్టుల్లో విచారణలో ఉన్నాయనీ తెలిపారు. వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న రైతు లను మోసం చేసే నకిలీ విత్తనాల వ్యాపారంలో ఎవరైనా పాల్గొంటే, రవాణా చేసినా, సరఫరా చేసినా లేదా అధిక ధరలకు విక్రయించినా, వారిపై చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు ప్యాకింగ్ లేని లేదా అనుమానాస్పద విత్తనాలను కొనుగోలు చేయవద్దని, నకిలీ విత్తనాల వ్యాపారం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు లేదా వ్యవసా య శాఖ అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవ సాయ అధికారి జాన్ సుధాకర్ మాట్లాడుతూ ఇప్పుడు పట్టుకున్న నకిలీ పత్తి విత్తనాలు సుమారు మూడు మండలాల్లో పంటలు వేయడానికి సరిపడే పరిమా ణంలో ఉన్నాయని తెలిపా రు. రైతులు గుర్తింపు పొందిన ఫర్టిలైజర్ షాపులలోనే విత్త నాలు కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా బిల్ తీసుకో వాలని, లాట్ నెంబర్ ఉన్న విత్తనాలనే కొనాలని సూచిం చారు. ఎక్కడైనా అక్రమంగా నకిలీ విత్తనాలు అమ్మితే వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించినందుకు, డీఎస్పీ నల్లపు లింగయ్య పర్యవేక్ష ణలో సమర్థవంతంగా పనిచేసిన నారాయణపేట , కోస్గి సీఐలు, శివశంకర్, సైదులు, నారాయణపేట రూరల్ ,మద్దూరు ఎస్ఐలు విజయ్ కుమార్, రాముడు, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ పురుషోత్తం, ప్రత్యేక పోలీసు బృందం, వ్యవసాయ శాఖ అధికారుల ను జిల్లా ఎస్పీ వినీత్ ఐపీఎస్ అభినందించారు.

# జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

- నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జిల్లాలో రాజ్యాంగ విలువలతో కూడిన సమగ్రాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, అర్హులందరికి నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు చేరవేస్తున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ముందుగా పోలీసులు, సాయుధ దళాలు, ఎన్ సీసీ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికీ జిల్లా కలెక్టర్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1950 జనవరి 26న భారతదేశం స్వతంత్ర, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిన సందర్భంగా ఈ రోజును పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. మన రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, రాజ్యాంగ సభ సభ్యుల కృషి అభినందనీయమని, ప్రతి భారతీయుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం కల్పించే గొప్ప రాజ్యాంగం మనదని కలెక్టర్ అన్నారు. స్వాతంత్ర్య సాధనలో ప్రాణత్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకుంటూ, జిల్లా అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఇప్పటి వరకు కోటి 85 లక్షల 97 వేల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేయగా, రూ.97 కోట్ల 43 లక్షలు మహిళలకు ఆదా అయిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.88 కోట్ల 13 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని, రైతు బరోసా పథకం ద్వారా జిల్లాలోని 1,24,496 మంది రైతులకు రూ.96 కోట్లు చెల్లించామని చెప్పారు. ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, సబ్సిడీ గ్యాస్, 277 రేషన్ దుకాణాల ద్వారా 1,37,950 కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు బ్యాంకు లింకేజి ద్వారా ఇప్పటి వరకు రూ.240 కోట్లకు పైగా రుణాలు, 1,17,220 ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసినట్లు చెప్పారు. భూపాలపల్లి మున్సిపాల్టీలో రూ.113 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, పట్టణ మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజి, వ్యక్తిగత రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. మారుమూల గ్రామాలు, నిరుపేదల సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, పార్లమెంట్, శాసన మండలి, శాసన సభ్యులకు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు, జిల్లా ప్రజలకు, ప్రభుత్వ యంత్రాంగానికి, మీడియా మిత్రులకు జిల్లా కలెక్టర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. తదుపరి ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందచేశారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేసిన స్టాళ్ల పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, ఆర్డిఓ బాలకృష్ణ, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మాతృభూమి కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేసిన ఫలితంగా మనకు లభించిన భారత రాజ్యాంగం అమూల్యమైనదని పేర్కొన్నారు. ఆ మహనీయుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ప్రతి పౌరుడిపై ఉందన్నారు. రాజ్యాంగ విలువలు, ఆశయాలకు లోబడి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుత పౌరులుగా జీవించాలని, ఎలాంటి భేదాభిప్రాయాలు లేని భారత నవసమాజ నిర్మాణమే రాజ్యాంగ లక్ష్యమని జిల్లా ఎస్పీ అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని, ప్రతి బాధితుడికి న్యాయం అందినప్పుడే భారత రాజ్యాంగానికి సార్థకత చేకూరుతుందని తెలిపారు. విధులను అంకితభావంతో నిర్వహించి ప్రజల మనసులు గెలవాలని సూచించారు. అనంతరం పోలీస్ విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 46 మంది పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, ఆర్ఐలు, ఎస్?ఐలు, ఆర్?ఎస్?ఐలు, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జనం సాక్షి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**మరిపెడ జనవరి 26 (జనంసాక్షి) :** మరిపెడ మండల కేంద్రంలో సోమవారం మండల పరిషత్ ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వ్యవసాయ రాయితీ పరికరాల పంపిణీ కార్యక్రమంలో రెవెన్యూ ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ముఖ్య అతిథిలు గా పాల్గొని అనంతరం జనం సాక్షి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. జనం సాక్షి క్యాలెండర్ ఆవిష్కరణలో భాగంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైందని, సమాజానికి, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ స్వచ్ఛమైన సమాచారాన్ని అందించాలని వారు అన్నారు ప్రజలకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, కేసముద్రం మార్కెట్ వాయిస్ చైర్మన్ ఆవిలిమల్లు యాదవ్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ తాజుద్దీన్, సీనియర్ నాయకులు రామ్ లాల్, అంబరీష, కాలం రవీందర్ రెడ్డి, ఆత్మ మరిపెడ డివిజన్ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి, లక్ష్మీపతి, అఫ్జల్, అధికారులు రెవెన్యూ అధికారులు ఎమ్మార్వో, ఏవోలు, ఏ ఈ ఓ లు, అధికారులు జనం సాక్షి మండల రిపోర్టర్ రేఖ అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## భారత గణతంత్ర వజ్రోత్సవాల మదింపు పుస్తకావిష్కరణ



**హనుమకొండ ప్రతినిధి జనవరి 26 (జనం సాక్షి) :** భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా హనుమకొండ బ్రాహ్మణ వీధిలో శారదా కృష్ణ సాహితీ సాంస్కృతిక సమితి పక్షాన భారత గణతంత్ర వజ్రోత్సవాల మదింపు పుస్తకావిష్కరణ సభ డాక్టర్ వై.నాగయ్య అధ్యక్షతన జరిగింది. బహుగ్రంథకర్త డాక్టర్ కె వెంకటి పుస్తకావిష్కరణ గావిస్తూ కాంపిటేటివ్ పరీక్షలు రాసే ఉద్యోగార్థులకు ఇందలి విషయాలు పనికి వస్తాయన్నారు.ప్రధాన వక్తగా పాల్గొన్న ఆచార్య బన్న అయిలయ్య ప్రసంగిస్తూ దేశంలోని చారిత్రాత్మక నాయకుల సమగ్ర ఆలోచనా పరంపరలు,వారి వ్యక్తిగత విషయాలు రచయిత వెలికి తీసి చెప్పాడన్నారు. అధ్యక్షత వహించిన డాక్టర్ నాగయ్య దేశ సేవలో ఏ మహనీయుని పాత్ర ఎంత ఉందో పుస్తకంలో సరిగ్గా అంచనా వేయబడింద న్నారు. కార్యక్రమ నిర్వాహకుడు డా.పల్లేరు వీరస్వామి తొలుత రచయిత సాహితీ సేవలను,వారి ఇతర రచనలను ఉటంకించారు.ఈ కార్యక్రమంలో బూర భిక్షపతి,పల్లేరు కళాధర్,మీరాస్వామి, మీసా రాజ మల్లయ్య,ఇజ్జిగిరి మల్లయ్య, నిరంజన్,కాసర్ల కవిత,ఓరుగంటి శోభ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**హనుమకొండ ప్రతినిధి జనవరి 26 (జనం సాక్షి)** :హనుమకొండ లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్?లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించినారు. ఈ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , పోలీస్ కమిషనర్ శ్రీ సన్ ప్రీత్ సింగ్, వరంగల్ ఎంపీ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి,కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## అవగాహన లోపమా.... ఆదిపత్యమా...!?

- అధికారులు ఉన్నప్పటికీ జెండా ఆవిష్కరించిన కొందరు సర్పంచులు
- ప్రోటోకాల్ ఉల్లంఘనపై గ్రామాల్లో చర్చ

**రేగొండ, జనవరి 26 (జనం సాక్షి):** అవగాహన లోపము ఆధిపత్యం చెలాయించాలని ఆలోచన కానీ కొంతమంది సర్పంచులు గణతంత్ర దినోత్సవం రోజే అధికారులను ఇబ్బందులకు గురిచేస్తూ మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని కొన్ని గ్రామాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ప్రోటోకాల్?కు విరుద్ధంగా జరిగింది దీంతో గ్రామంలో చర్చకు దారి తీసింది. గణతంత్ర దినోత్సవం రోజు దేశ రాజధానిలో రాష్ట్రపతి, రాష్ట్రంలో గవర్నర్, జిల్లా హెడ్ క్వార్టర్ లో కలెక్టర్లు, మండల పరిషత్ కార్యాలయాలలో ఎంపీడీవోలు జెండాలను ఆవిష్కరిస్తారు. అలాగే ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీకి సంబంధించిన అధికారి అంటే పంచాయతీ కార్యదర్శి జెండాని ఆవిష్కరించాల్సిన అవసరం ఉంది. కానీ కొన్ని గ్రామాలలో సంబంధిత అధికారులు హాజరై ఉన్నప్పటికీ జెండా ఆవిష్కరణను సర్పంచ్ ల చేతుల మీదుగా నిర్వహించడం వివాదాస్పదంగా మారింది. కార్యక్రమం ప్రారంభ సమయంలో అధికారులు జెండా ఆవిష్కరణ తామే నిర్వహిస్తామని సూచించినప్పటికీ, ఆ సూచనలను సర్పంచ్ లు పరిగణనలోకి తీసుకోలేదు. దీంతో ప్రోటోకాల్ ప్రకారం జరగాల్సిన కార్యక్రమం భిన్నంగా జరిగిందని గ్రామంలో చర్చ నడుస్తోంది. ఈ ఘటనపై కొందరు ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జాతీయ పండుగల సందర్భంగా నిర్దిష్ట నిబంధనలు పాటించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. కాగా, ఈ వ్యవహారంపై సంబంధిత అధికారుల నుంచి అధికారికంగా ఎలాంటి వివరణ వెలువడలేదు. గణతంత్ర దినోత్సవం పై నూతనంగా ఎన్నికైన సర్పంచులకు అవగాహన లేదా, అవగాహన ఉన్నప్పటికీ పెత్తనం చెలాయించాలని ఆలోచనతో జెండాను ఆవిష్కరించారా అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. రాజ్యాంగం ప్రకారం జెండాను ఎప్పుడు ఎవరు ఎలా ఆవిష్కరించాలో అవగాహన కలిగి ఉంటే ఇలాంటివి పునర్వృతం కావని మండలంలోని కొంతమంది మేధావులు అభిప్రాయపడుతున్నారు.

## ఎన్టీఆర్ మినీ స్టేడియంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ బ్యూరో, జనవరి26,(జనంసాక్షి)** : శనివారం, పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ముందుగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి, పోలీసు పరేడ్ వాహనంపై పరేడ్ నిర్వహించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వివిధ శాఖలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరాలను వెల్లడించారు.ఆ తర్వాత కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలల విద్యార్థులచే దేశభక్తి ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. పోలీసుల ఉత్తమ సేవలకు గాను పలువురికి మెడల్స్ అందించారు. ఉత్తమ పనితీరుకు ప్రశంసా పత్రాలు కొలమానమని తెలిపారు. రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచాలని అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్ళను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిళ, అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, భైంసా ఎఎస్పీ రాజేష్ మీనా, అదనపు ఎస్పీలు సాయికిరణ్, ఉపేంద్రా రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజలు, ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

## జనగామలో 77 వ గణతంత్ర దినోత్సవం

- జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష.
- గణతంత్ర దినోత్సవం గొప్ప జాతీయ పండుగ



జనగామ ప్రతినిధి, జనవరి 26(జనంసాక్షి): జిల్లా కేంద్రం లో స్థానిక మినీ స్టేడియం లో 77వ భారత గణతంత్ర దినోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన జాతిపిత మహాత్మాగాంధీ, లాలా లజపతిరాయ్, బిపిన్ చంద్రపాల్, బాలగంగాధర్ తిలక్, భగత్ సింగ్, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్, లాల్ బహదూర్ శాస్త్రి, గోపాల కృష్ణ గోఖలే, మౌలానా అబుల్ కలాం ఆజాద్ వంటి ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా 1947 ఆగస్టు 15న మన దేశానికి స్వాతంత్ర్యం లభించిందని, ప్రజాస్వామ్యం, సామ్యవాదం, లౌకికవాదం పునాదిగా మన భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం 1950 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చింది. గణతంత్ర దినోత్సవం గొప్ప జాతీయ పండుగ. స్వాతంత్ర్య సాధన కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ఎందరో స్వాతంత్ర్య సమరయోధులను, త్యాగమూర్తులను, రాజ్యాంగ నిర్మాతలను ఈ సందర్భంగా స్మరించుకుందామన్నారు. తెలంగాణా రాష్ట్రాన్ని భారత దేశంలోను, ప్రపంచ స్థాయిలోనూ అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణా రైజింగ్ 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుంది. తెలంగాణా రాష్ట్ర అభివృద్ధి కి ఆర్థిక, సామజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణా రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించినట్లు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్, తెలంగాణ రైజింగ్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ శాఖల వారీగా అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను మీ ముందు ఉంచుతున్నాను. ఉద్యానవనం, పౌర సరఫరాల సంస్థ, ప్రజా పంపిణీ వ్యవస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మాతా శిశు ఆరోగ్య కేంద్రం, అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమం, దిక్సూచి, విద్యా శాఖ, వనీత టీ, మహిళా శిశు సంక్షేమం, పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్): ఇందిరా మహిళా శక్తి పథకం, వివిధ పథకాల గురించి వివరిస్తూ,శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం నిమగ్నమవుతున్న డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్, జనగామ గారికి, ఇతర పోలీస్ అధికారులకు, సిబ్బందికి అభినందనలు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, నిరంతరం ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ వారిని చైతన్య పరిచి ప్రభుత్వ పథకాల ఫలాలు చివరి గడపకు చేరేలా తమ వంతు సహకారం అందిస్తున్న ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు నా ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాల, బాలికలకు నా ఆశీస్సులు. మరోసారి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రిజ్వాన్ బాషా షేక్, ఐ.ఏ.ఎస్., కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్, జిల్లా ప్రజా ప్రతినిధులకు, జిల్లా న్యాయమూర్తులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, అధికారులకు, పాత్రికేయులకు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమా

- జాన్సన్ నాయక్ భరోసా




**ఖానాపూర్ జనవరి 26 (జనం సాక్షి) :** నియోజకవర్గంలోని అన్ని మండలాల ఆటో డ్రైవర్లకు తన వంతు సహాయంగా రూ.5 లక్షల ప్రమాద బీమా ప్రీమియం చెల్లిస్తానని బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జాన్సన్ నాయక్ భరోసా కల్పించారు. సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నియోజకవర్గ కేంద్రంలోని ఆటో అడ్డా వద్ద ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ ఆటో డ్రైవర్లతో సాధక బాధకాలపై చర్చించారు. రాష్ట్రంలో ఆటో డ్రైవర్లపై కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని తీవ్రంగా విమర్శించారు. గత పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఎల్లప్పుడూ అండగా నిలిచిందని ప్రస్తుత పాలకులు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోతున్నారని ఆరోపించారు. రూ.5 లక్షల బీమా రద్దు చేసి ఆటో అన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్రోహం చేసిందని, కేసీఆర్ ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు రైతు బీమా తరహాలో రూ.5 లక్షల ప్రమాద బీమాను అమలు చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ కె హెచ్ ఖాన్, ఆటో యూనియన్ అధ్యక్షులు, ఆటో డ్రైవర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కరీమాబాద్ విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసలు

**వరంగల్ ఈస్ట్, జనవరి 26 (జనం సాక్షి) :** వరంగల్ నగరంలోని కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు కుష్ మహల్ వద్ద జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో అద్భుతమైన నృత్య ప్రదర్శన ప్రదర్శించి జిల్లా కలెక్టర్ మరియు అధికారుల ప్రశంసలు పొందారు. గైడ్ టీచర్ కర్ణకుమారి ఆధ్వర్యంలో విద్యార్థినిలు వైశాలి, అక్షయ, సహస్ర,శ్రీజ, సహస్ర భవాని కావ్య మనీషా, చందన ప్రియ, రాధాంజలి, వర్ష లు సమ్మక్క ,సారక్క ల శక్తి మరియు గొప్పతనం మీద రచించిన పాటకు అద్భుతమైన నృత్యాన్ని ప్రదర్శించి ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నారు ఈ సందర్భంగా గైడ్ టీచర్ కరుణ కుమారిని విద్యార్థులను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ప్రశంసా పత్రాలతో అభినందించారు.


## ఉత్తమ సేవకు పురస్కారం



**పాలకుర్తి, జనవరి 26 (జనంసాక్షి)** విధి నిర్వాహ ణలో ఉత్తమ సేవ. అంకిత భావం. క్రమశిక్షణతో విధులు నిర్వహించిన పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి ఉత్తమ ఉద్యోగి పురస్కారం అందుకోవడంతో పాలకుర్తి ప్రాంత ప్రజలు అభినందించారు. ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రాన్ని అందుకున్న సిఐ జానకిరామ్ రెడ్డిని పాలకుర్తి. కొడకండ్ల దేవరుప్పుల ఎస్సైలు అభినందనలు తెలిపారు.

## అక్రిటేషన్ కలిగిన జర్నలిస్టులే వాహనాలకు ప్రెస్ స్టిక్కర్ వాడాలి

**డిపిఆర్ఓ విష్ణు వర్ధన్**



**నిర్మల్ రూరల్, జనవరి 26, (జనంసాక్షి)** సమాచార పౌర సంబంధాల శాఖ నుంచి అధికారిక అక్రిడిటేషన్ కార్డు పొందిన జర్నలిస్టులు మాత్రమే తమ వాహనాలపై 'ప్రెస్' స్టిక్కర్లు వినియోగించాలని జిల్లా పౌరసంబంధాల అధికారి విష్ణువర్ధన్ తెలిపారు. అక్రిడిటేషన్ లేని వారు 'ప్రెస్' అని రాసుకోవడం మోటారు వాహన చట్టానికి విరుద్ధమని స్పష్టం చేశారు. అనధికారికంగా 'ప్రెస్' స్టిక్కర్లు వాడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులు అక్రిడిటేషన్ కార్డు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
27 జనవరి 2026

# ఏదులాపురం మున్సిపాలిటీని రోల్ మోడల్‌గా తీర్చుదిద్దుతా..

- రూ. 2.5 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- గత ప్రభుత్వం కమీషన్ల కోసమే కాళేశ్వరం కట్టింది
- అర్హులైన ప్రతి పేదవానికీ ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు.
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం రూరల్, జనవరి 26 (జనం సాక్షి) :** రాబోయే రోజుల్లో ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన (రోల్ మోడల్) మున్సిపాలిటీగా తీర్చుదిద్దడమే తన లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో సుమారు రూ. 2.5 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సి.సి. రోడ్లు, డ్రైనేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

### నిధుల వరద.. అభివృద్ధి బాధ్యత నాదే..

ఈ పర్యటనలో భాగంగా మంత్రి పొంగులేటి కోట నారాయణపురంలో రూ. 22.6 లక్షలతో సి.సి. డ్రైను నిర్మాణానికి, ఎస్సీ బీసీ కాలనీలో రూ. 72 లక్షల వ్యయంతో అంతర్గత సి.సి. రోడ్లు, డ్రైన్ల పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే గుదిమళ్ళలో రూ. 44.55 లక్షలతో, ఇందిరమ్మ కాలనీ-1లో రూ. 75.85 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సి.సి. రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. వీటితో పాటు నంద్యాతండాలో రూ. 26.55 లక్షల వ్యయంతో డ్రైన్లు, జంగాల కాలనీలో రూ. 14.10 లక్షలతో సి.సి. రోడ్లు, డ్రైన్ల పనులకు శంకుస్థాపన చేశారు. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే పూర్తి బాధ్యతను తాను తీసుకుంటున్నట్లు ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

### కమీషన్ల కోసమే గత ప్రభుత్వం ఆరాటం..

ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన సభల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మంత్రి ఘాటు విమర్శలు చేశారు. "కాళేశ్వరం ప్రాజెక్టు కడితే లక్షల కోట్ల కమీషన్లు వస్తాయనే ఆశతోనే గత పాలకులు దానిపై దృష్టి పెట్టారు. కానీ పేదలకు ఇళ్లు కడితే కమీషన్లు రావనే సాకుతో ఆ పథకాన్ని పూర్తిగా విస్మరించారు" అని మండిపడ్డారు. పేదవారి కష్టం తెలిసిన ప్రభుత్వం తమదని, అందుకే అర్హులైన ప్రతి పేదవానికీ ఇళ్లతో పాటు ఇళ్ల స్థలాలు కూడా ఇస్తామని ప్రకటించారు.

### రైతు సంక్షేమానికి పెద్దపీట

సంక్షేమ పథకాల అమలులో ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. గత ప్రభుత్వం రైతు బంధు కింద రూ. 10 వేలు మాత్రమే ఇస్తే, తమ ప్రభుత్వం రైతు భరోసా కింద రూ. 12 వేలు అందిస్తూ రైతులకు అండగా నిలుస్తోందని వెల్లడించారు. భవిష్యత్తులో కూడా ప్రజల దీవెనలు తమ ప్రభుత్వంపై ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు తోట చిన్న వెంకటరెడ్డి, రంజిత్ నాయక్, తోట శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ఐ శ్రీనివాస్‌కు ఉత్తమ పోలీస్ పురస్కారం



**చౌటుప్పల్, జనవరి 26 (జనం సాక్షి) :** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఏఎస్ఐ కాట్రగడ్డ శ్రీనివాస్ జిల్లా స్థాయి ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. సోమవారం భువనగిరిలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవం వేడుకల్లో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ చేతుల మీదుగా ఆయన ఈ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ట్రాఫిక్ నియంత్రణలోనూ, ప్రజలకు సేవ చేయడంలోనూ శ్రీనివాస్ చూపిన ప్రతిభకు ఈ అవార్డు లభించింది. గతంలో కూడా ఆయన తన అద్భుత సేవలకు గాను ప్రతిష్టాత్మకమైన 'ఇండియన్ పోలీస్ మెడల్' తో పాటు పలు రాష్ట్ర స్థాయి అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ.. విధి నిర్వహణను తన కర్తవ్యంగా భావిస్తానని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందిస్తానని తెలిపారు. అదే విదంగా చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్?లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఎస్. సుధీర్ రెడ్డి తన ఉత్తమ ప్రతిభకు కలెక్టర్, ఎస్పీల నుంచి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ పిఈటి అవార్డ్ అందుకున్న కొప్పుల సుజాత



**పెనుబల్లి, జనవరి 26 (జనం సాక్షి) :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా ఉత్తమ పిఈటి అవార్డు అందుకున్నపెనుబల్లి గ్రామానికి చెందిన కొప్పుల సుజాత. పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామానికి చెందిన కొప్పుల సుజాత ములకలపల్లి మండలం పిఎం శ్రీ టిజిఎస్ డబ్ల్యుఆర్ఎస్ అండ్ కాలేజ్‌లో పిఈటిగా చేస్తున్న సుజాత 2026 సంవత్సరంలో వృత్తిపరంగా బాధ్యత విధంగా కర్తవ్య నిర్వహణలో చేసిన అవిరళ కృషికి గుర్తింపుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందించింది.

## తుమ్మల నాగేశ్వరరావుకి రజకులందరూ రుణపడి ఉండాలి

- కాంగ్రెస్ రాష్ట నాయకులు తుపాకుల యలగొండ స్వామి



**ఖమ్మం, జనవరి 26 (జనం సాక్షి) :** ఖమ్మం 36 వ డివిజన్లో 63 లక్షలతో దశాబ్దాల రజక భవన్ నిర్మాణానికి శంకుస్థాపన నేడు ఉదయం 10 గంటలకు జరుగుతున్న సందర్భంగా పనులు పర్యవేక్షించిన మేయర్ పునుకొల్లు నీరజ, కాంగ్రెస్ రాష్ట నాయకులు తుపాకుల యలగొండ స్వామి, కాంగ్రెస్ జిల్లా నాయకులు యర్రం బాలగంగాధర్ తిలక్ ఈ సందర్భంగా తుపాకుల యలగొండ స్వామి మాట్లాడుతూ దశాబ్దాలుగా రజకులు ఎదురుచూస్తున్న రజక భవన్ శంకుస్థాపన చేయడం గొప్ప కార్యక్రమం ఎన్నో సంవత్సరాల కలను నిజం చేసిన తుమ్మల నాగేశ్వర రావుకి 36వ డివిజన్లోని రజక కుటుంబాలతో పాటు ఖమ్మం జిల్లా లోని రజకులంతా అండగా నిలబడాలని, అలాగే నేడు జరిగే శంకుస్థాపన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో నగరంలో ఉన్న రజకులు హాజరుకావాలని , రేపు జరిగే కార్యక్రమంలో మన రజకులుకు రఘునాథపాలెం మండలం లో 2 ఎకరాలు రజక భవన్ నిర్మాణానికి కోరుతానని తెలిపారు , ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు యర్రం బాలగంగాధర్ తిలక్, కాంగ్రెస్ 36 వ డివిజన్ ప్రెసిడెంట్ గూడెపు నాగరాజు రజక సంఘ నాయకులు కణతాల నరసింహారావు, తుపాకుల మధు, సట్టు మంగ, పిల్లుట్ల వెంకన్న, మామిడాల మహేష్, వంశీ, రాజేష్, నరసింహారావు, అఖిల్, గంధం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో బీజేపీని గెలిపిస్తే గ్యాస్ కష్టాలు తీరుస్తాం

**చండూరు, జనవరి 26 (జనంసాక్షి) :** చండూరు మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ (బీ.జే.పీ) అభ్యర్థులను గెలిపిస్తే... పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న గ్యాస్ ఏజెన్సీ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని బీ.జే.పీ మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ గంగడి మనోహర్ రెడ్డి హామీ ఇచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చండూరులో పోటీ చేసే బీజేపీ అభ్యర్థులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల ఇబ్బందులే ప్రధాన అజెండా చండూరు మున్సిపాలిటీ పరిధిలో గ్యాస్ ఏజెన్సీ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గ్యాస్ రీఫిల్లింగ్ కోసం ఇతర ప్రాంతాలపై ఆధారపడాల్సి వస్తోందని మనోహర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని, చండూరు ప్రజలు బీజేపీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపిస్తే... ఇక్కడికి గ్యాస్ ఏజెన్సీని తీసుకువచ్చే పూర్తి బాధ్యతను తాను తీసుకుంటానని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల వ్యూహాలు, ప్రచార తీరుతెన్నులపై నాయకులు చర్చించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఎన్నికల రాష్ట్ర ఇంచార్జ్ ధనంజయ, జిల్లా కన్వీనర్ బొబ్బిలి మనోహర్ రెడ్డి, కో-కన్వీనర్ తడకమల్ల శ్రీధర్ హాజరై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ముఖ్య నాయకులు రాష్ట్ర ఓబీసీ అధికార ప్రతినిధి: కోమటి వీరేశం పార్టీ పట్టణ అధ్యక్షులు: పందుల సత్యం గౌడ్ కౌన్సిల్ సభ్యులు మరియు అభ్యర్థులు: భూతరాజు శ్రీహరి, బోడ ఆంజనేయులు, రావిరాల శ్రీను, పేర్ల గణేష్, ఇరిగి ఆంజనేయులు, బిజిలి యాదయ్య. పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమశంకర్. పార్టీ నాయకులు



కోమటి ఓంకారం, చనగోని శేఖర్, దోటి కిరణ్, మన్యం ప్రవీణ్, బొబ్బిలి శివ, భూతరాజు వేణు, పున్న అరుణోదయ తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవంలో ఉత్తమ ఉద్యోగి అవార్డు పొందిన బిల్ కలెక్టర్

**హాలియా, జనవరి 26 (జనం సాక్షి) :** 77వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మున్సిపాలిటీ బిల్ కలెక్టర్ మిట్టపల్లి కరుణాకర్ ఉత్తమ ఉద్యోగి అవార్డు స్వీకరించాడు. ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన కరుణాకర్ ఈ అవార్డుతో జిల్లా స్థాయిలో ప్రాశంసలు



పొందాడు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అందుకోవాలని స్నేహితులు, పరిచయస్తులు ఆకాంక్షించారు.

## అంబులెన్స్ సర్వీసులకు స్పందించిన అధికారులు

- జనంసాక్షి ఎఫెక్ట్




**అన్నపురెడ్డిపల్లి, జనవరి 26 (జనం సాక్షి) :** అన్నపురెడ్డిపల్లి పట్టణంలోని 108 సర్వీస్ ను సుధీర ప్రాంతాలకు తరలించడం తో స్థానికంగా జరుగుతున్న ప్రమాదాల బాధితులను ప్రథమ చికిత్స కోసం ప్రభుత్వ వైద్యశాలకు తరలించేందుకు సౌకర్యాలు లేకపోవడంతో పసికట్టిన జనం సాక్షి దినపత్రిక 25వ తారీకు ప్రశ్నార్థకంగా మారిన అంబులెన్స్ సర్వీసులు కథనానికి స్పందించడం జరిగింది. మండలంలోని పలు గ్రామాలలో జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని ఆ మండలానికి పరిమితం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజరుద్దీన్ తెలపడం జరిగింది నేటితో 108 సర్వీస్ మండలానికి పరిమితం చేయడం జరుగుతుందని చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజలు ఇటువంటి సౌకర్యాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేయాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి, జనవరి 26 (జనంసాక్షి) :** అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన చివరి వ్యక్తి వరకు అందే విధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన, తెలంగాణ రాష్ట్రీయ గీతాలాపన చేశారు. అనంతరం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నేటితో రాజ్యాంగం అమల్లోకి వచ్చి 77 సంవత్సరాలు పూర్తయిందని అన్నారు. ఉద్యోగులు రాజ్యాంగ నిబంధనలు ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు. సమాజంలో వెనుకబడిన ఎస్టీ, ఎస్సీ, బీసీల కొరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి అందే విధంగా అధికారులు కృషి చేయాలని సూచించారు. అందరు ఐక్యంగా ఉంటూ అన్ని రంగాల్లో భారతదేశాన్ని బలోపేతం చేసేదిశగా ముందుకు వెళ్లాలని కోరారు. ఒక్కొక్క ఫైలు క్షేత్రస్థాయిలో జీవితంపై ఆధారపడి ఉంటుంది కాబట్టి వేగవంతంగా క్షేత్రస్థాయిలో ఫైల్స్ ను పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కె. సీతారామరావు, జిల్లా అధికారులు, పరిపాలనాధికారి సుదర్శన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డుకు ఎంపికైన ఉద్యోగులకు ప్రశంసపత్రాలు అందించిన జిల్లా కలెక్టర్ అనుదీప్



**కల్లూరు, జనవరి 26 (జనం సాక్షి) :** కల్లూరు మండలంలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులుగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలకు ఉత్తమ సేవలందించిన కల్లూరు మున్సిపాలిటీ మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు, టౌన్ ప్లానింగ్ అధికారి ఇటుకల భాస్కరరావు, ఎస్.ఎం.ఆర్ కట్టా నరసింహారావు, మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ మాదాభత్తుల రూప, జల వనరుల శాఖ డి ఈ రాజా రత్నాకర్, తదితరులనుప్రభుత్వం ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులకు ఎంపిక చేయటం జరిగింది. ఈ నేపథ్యంలో సోమవారం ఖమ్మం లోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురి శెట్టి చేతుల మీదుగా ప్రశంస పాత్రాలను అందించారు . కల్లూరు మండలంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం, పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, వీధి దీపాలు ఏర్పాటు ,స్వచ్ఛమైన త్రాగునీటి సరఫరా, తదితర అంశాలతో పాటు పరిపాలన విభాగంలో ప్రజలకు అందించిన సేవలకు, మున్సిపాలిటీ మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు సహచర సిబ్బంది ని ఉత్తమ అధికారులుగా ఎంపిక చేశారు. అదేవిధంగా రైతులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు రైతులకు సకాలంలో ఎరువుల పంపిణీ, ధాన్యం కొనుగోలు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, బోనస్ , ధాన్యం కొనుగోలు బిల్లుల చెల్లింపు వ్యవసాయ పంటల సాగుపై రైతులకు కల్పించిన అవగాహన ,తదితర అంశాలను పరిగణలో తీసుకొని మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ మాదాబత్తుల రూప సేవలను గుర్తించి ఉత్తమ అధికారిగా ఎంపిక చేయడం జరిగింది. అదేవిధంగా జల వనరుల శాఖ ఆధ్వర్యంలో రైతుల పంట పొలాలకు సాగర్ జలాలను గోదావరి జలాలను సకాలంలో రైతుల ఆయకట్టు చివరి భూముల వరకు నీటి సరఫరా లో సేవలందించి న డి ఈ రాజా రత్నాకర్ ను ఉత్తమ అధికారిగా ఎంపిక చేయటం జరిగింది. విధి నిర్వహణలో అంకితభావంతో ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన అధికారులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రశంస పత్రాలు అందించడం పట్ల మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు ,రైతులు ఆయా శాఖ లకు చెందిన అధికారులు సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

# అప్పు అడిగితే గొంతు కోసి చంపారు

- చంపి హోటల్లోనే పాతిపెట్టిన నిందితులు
- 24 గంటల్లోనే కేసును ఛేదించిన పోలీసులు
- సిసి ఫుటేజ్ ఆధారంగా విచారణ వేగవంతం

**హాలియా, జనవరి 26 (జనంసాక్షి) :** ఇచ్చిన డబ్బులు అడిగేందుకు వెళ్తే బంగారం కోసం ఆశపడి వృద్ధురాలిని అతి కిరాతకంగా హత్య చేసి పాతిపెట్టిన ఘటన హాలియా పట్టణంలో సంచలనంగా మారింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హాలియా పట్టణంలోని రెడ్డి కాలనీలో ఒంటరిగా నివాసం ఉంటున్న సుంకిరెడ్డి అనసూర్యమ్మ( 65) గత కొన్నేళ్లుగా వ్యవసాయ కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నది. ఈ క్రమంలోనే హాలియాలోని దేవరకొండ రోడ్డులో గల ధనలక్ష్మీ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యజమాని చిన్నపాక రాములు కు మృతురాలు అనసూయమ్మ గత కొన్ని రోజుల క్రితం కొన్ని డబ్బులు అప్పుగా ఇచ్చింది. కాగా ఈనెల 24వ తేదీన అనసూయమ్మ డబ్బులు అడిగేందుకు ఉదయం సుమారు ఎనిమిది గంటల సమయంలో వెళ్లగా డబ్బుల కోసం గొడవపడిన నిందితులు అదే సమయంలో మృతురాలు అనసూర్యమ్మ పై ఉన్న పుస్తెలతాడు కోసం ఆశపడి నిందితుడు చినపాక రాములు భార్య ధనలక్ష్మి పెద్ద కుమారుడు గౌరీ లు కలిసి హోటల్లో ఉన్న కత్తిపీటతో అనసూర్యమ్మ తలపై గట్టిగా కొట్టగా అక్కడికక్కడే పడిపోవడంతో అదే కత్తిపీటతో అనసూర్యమ్మ గొంతు కోసి హత్య చేశారు. హత్య చేసే సమయంలో అనసూయమ్మ నిందితులతో గొడవ పడినట్లుగా ఆనవాళ్లు గుర్తించారు.

### చంపి హోటల్ లోనే పాతిపెట్టిన నిందితులు..

ఈనెల 24వ తేదీన అప్పు డబ్బుల కోసం హోటల్ కు వచ్చిన అనసూర్యమ్మను నిందితులు గొడవపడి అనసూర్యమ్మను కొట్టడంతో పడిపోయిన మృతురాలని అతి కిరాతకంగా గొంతు కోసి చంపి హోటల్ లోనే గోతి తీసి పాతి పెట్టడం సంచలనంగా మారింది. ఎవరికి అనుమానం రాకుండా నిందితులు గత రెండు రోజులుగా హోటల్ ను మూసివేసి స్థానికంగానే తిరుగుతున్నట్లుగా గుర్తించారు. ఎవరికి అనుమానం రాకుండా నిందితులు తప్పించుకునే ప్రయత్నం చేసినట్లుగా విచారణలో వెల్లడైంది.

### మిస్సింగ్ కేసుగా నమోదు చేసి ఆపై విచారణ...

ఈనెల 24వ తేదీన మృతురాలు అనసూర్యమ్మ ఇంటి నుండి వెళ్లి రాకపోవడంతో అదేరోజు సాయంత్రం మృతురాలి అక్క కూతురు సుశీల పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు విచారణ వేగవంతం చేశారు. ఈ క్రమంలోనే సిసి ఫుటేజీల ఆధారంగా అనసూర్యమ్మ ఉదయం సుమారు ఎనిమిది గంటల సమయంలో ధనలక్ష్మి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ కు వెళ్లినట్లు గుర్తించారు. దీంతో అనుమానితుల కోసం విచారిస్తుండగా 26వ తేదీ ఉదయం నిందితులు అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో పట్టుకొని విచారించగా తామే హత్య చేసినట్లుగా ఒప్పుకున్నట్లు హాలియా సీఐ సతీష్ రెడ్డి తెలిపారు. కేసు రీకన్స్ట్రక్షన్ చేసిన సమయంలో




నిందితులను ఘటనా స్థలానికి తీసుకువచ్చే సమయంలో కొంత ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఎటువంటి ఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. రెవిన్యూ అధికారుల సమక్షంలో పాతిపెట్టిన శవానికి పంచనామా నిర్వహించారు.

### 24 గంటల్లోనే కేసును చేదించిన హాలియా పోలీసులు

హాలియా పట్టణంలో సంచలనంగా మారిన సుంకిరెడ్డి అనసూర్యమ్మ హత్య కేసును హాలియా ఎస్ఐ బండి సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో 24 గంటల్లోనే కేసును చేదించారు. మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకున్న పోలీసులు విచారణను రేవంతం చేసి నిందితులు తప్పించుకోకుండా పథకం ప్రకారమే వ్యవహరించిన పోలీసులను స్థానికులు అభినందించారు.




## ఐరోపాతో ట్రేడ్ డీల్

### వెండి రీసైక్లింగ్‌లోకి ఎంఎంటీసీ-పాంప్

**న్యూఢిల్లీ:**విలువైన లోహాలను శుద్ధి చేసే సంస్థ ఎంఎంటీసీ-పాంప్, తమ విక్రయశాలల్లోనూ వెండి రీసైక్లింగ్ ప్రారంభించడానికి సిద్ధమవుతోంది. వచ్చే 3 నెలల్లోనే ప్రయోగాత్మక పద్ధతిలో వెండి రీసైక్లింగ్ ప్రక్రియ చేపడతామని సంస్థ ఎండీ, సీఈఓ సమిత్ గుహ తెలిపారు. వెండికి అధిక గిరాకీ ఏర్పడుతున్న నేపథ్యంలో, ధరలు గణనీయంగా పెరిగాయి. పాత వెండి ఆభరణాలను మార్చుకుని, కొత్తవి తీసుకోవాలనుకున్నా, విక్రయించాలనుకున్నా.. అందులో వెండి స్వచ్ఛతను నిర్ధారించడం ముఖ్యమవుతోంది. పాత వెండి అమ్ముకునే వారి వద్ద తీసుకుని, కొత్తగా విక్రయించేందుకు, దానిని శుద్ధి చేయాల్సి ఉంటుంది. ఇప్పుడు ఆర్థిక వ్యవస్థ మరింత అనుకూలంగా ఉండటంతో, కంపెనీ వెండి రీసైక్లింగ్‌లోకి అడుగుపెడుతున్నట్లు సమిత్ పేర్కొన్నారు. వెండికి గిరాకీ గణనీయంగా పెరిగినా, అందుకు తగ్గట్టుగా అంతర్జాతీయ ఉత్పత్తి సామర్థ్యాలు పెరుగుతున్న సంకేతాలు కనిపించడం లేదని వివరించారు. వెండికి గిరాకీ ఇదే విధంగా కొనసాగితే, సరఫరా ఇబ్బందులు తలెత్తుతాయని, ఈ లోటును పూడ్చడంలో రీసైకిల్ చేసిన వెండి కీలక పాత్ర పోషిస్తుందని అంచనా వేస్తున్నారు. తొలుత దిల్లీలో: వెండి రీసైక్లింగ్‌ను ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని గుహ కోరారు. మన దేశంలో కుటుంబాల చేతిలో 25,000 టన్నుల బంగారం, అంతకంటే పది రెట్లు ఎక్కువ వెండి ఉన్నట్లు అంచనా వేస్తున్నట్లు వివరించారు. 'వెండి రీసైక్లింగ్ కోసం మా స్టోర్‌లలో పరికరాలను అప్‌గ్రేడ్ చేయాల్సి ఉంది.

### లగ్జరీ కార్లపై 40 % తగ్గనున్న టారీఫ్‌లు!



భారతదేశం- ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం త్వరలో ఖరారయ్యే అవకాశాలు కనిపిస్తున్నా యి. చర్చల దశలో ఉన్న ఈ ఒప్పందంలో లగ్జరీ కార్లపై టారిఫ్‌లకు సంబంధించిన కీలక ప్రతిపాదనలు ఉన్నట్లు తెలుస్తోంది. ఐరోపా యూనియన్ నుంచి దిగుమతి అవుతున్న ఆ కార్లపై భారత్ సుంకాలు తగ్గించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 110 శాతంగా ఉన్న టారిఫ్‌లు 40 శాతానికి తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించినట్లు సమాచారం. 15వేల యూరోల కంటే ఎక్కువ ధర ఉన్నవాటికి ఈ వెసులుబాటు కల్పించనుందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. రానున్న రోజుల్లో ఆ సుంకాలు మరింత తగ్గొచ్చని పేర్కొన్నాయి. ఈ తగ్గింపు అమలైతే వోక్స్‌వ్యాగన్, మెర్సిడెజ్ బెంజ్, బీఎండబ్ల్యూ వంటి ఐరోపా సంస్థలకు భారత మార్కెట్‌లో సులభతర వాణిజ్యం వీలుకానుంది ఈ కథనాలపై భారత వాణిజ్య శాఖ, యూరోపియన్ యూనియన్ కమిషన్ నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. భారత్‌తో ట్రేడ్ డీల్‌ను ఉద్దేశించి ఇటీవల ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ఈ ఒప్పందం దిశగా ఇంకా చేయాల్సిన పని ఉంది. మేం చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే దిశగా పయనిస్తున్నాం. కొందరు దీనిని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా పిలుస్తారు. దీనివల్ల కోట్లాదిమంది ప్రజలకు వస్తువులు, సేవలు ఎగుమతి-దిగుమతి చేసుకొనే సౌలభ్యం కలుగుతుంది. ఇది ప్రపంచ జీడీపీలో 25 శాతానికి సమానం" అని దావోస్ వేదికగా ఉర్సులా వెల్లడించిన సంగతి తెలిసిందే. కాగా.. ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న ఆమె.. గణతంత్ర వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగానే ట్రేడ్ డీల్ ఖరారయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

### విలాసవంత ఇళ్ల ధరలు తగ్గొచ్చు!

దిల్లీ: వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27)లో దేశంలోని ప్రధాన నగరాల్లో విలాసవంత ఇళ్లు/ఫ్లాట్లకు గిరాకీతో పాటు ధరలూ తగ్గొచ్చని ఒక సర్వే పేర్కొంది. 'ఇండియా లగ్జరీ రెసిడెన్షియల్ అవుట్‌లుక్ 2026' నివేదికలో ఈ విషయాన్ని ప్రాపర్టీ కన్సల్టెంట్ ఇండియా సోథెబైస్ ఇంటర్నేషనల్ రియాల్టీ (ఐఎస్ఐఆర్) తెలిపింది. సుమారు 700 మంది అధిక నికర విలువ కలిగిన వ్యక్తులు (హెచ్ఎన్ఐ), అల్ట్రా హెచ్ఎన్ఐల అభిప్రాయాల ఆధారంగా ఈ నివేదిక రూపొందించినట్లు సంస్థ తెలిపింది. ఈ సర్వేలో అభిప్రాయాలు తెలిపిన వారిలో 53% మంది మూలధన పెట్టుబడులు పెరుగుతాయనే విలాసవంత ఇళ్లపై పెట్టుబడి పెట్టారు. 47% మంది వ్యక్తిగత వినియోగం కోసం కొన్నారు. ఈ నివేదిక ప్రకారం.. విలాసవంత ఇళ్లపై పెట్టుబడి పెట్టారు. 47% మంది వ్యక్తిగత వినియోగం కోసం కొన్నారు. ఈ నివేదిక ప్రకారం..అభిప్రాయాలు తెలిపిన వారిలో 56% మంది ధరలు తగ్గుతాయనే భావిస్తున్నారు. 2026-27లో జీడీపీ వృద్ధి 6-7 శాతంగా ఉండొచ్చని 72% మంది పేర్కొన్నారు. స్థిరాస్తిపై వార్షిక రాబడి 15% ఉంటుందని 67% మంది ధనిక పెట్టుబడిదారులు అంచనా వేస్తున్నారు. 2025లో దిల్లీ-ఎన్‌సీఆర్, ముంబయి, గోవా, అలీబాగ్ వంటి ప్రాంతాల్లో విలాసంతవంత ఇళ్లు/ఫ్లాట్ల మార్కెట్ బాగానే రాణించింది. అంకుర సంస్థల వ్యవస్థాపకులు, తదుపరితరం ఔత్సాహికులు, సీనియర్ వృత్తి నిపుణుల వంటివారు విలాసవంత ఇళ్ల కొనుగోలుకు ముందకు రావడం ఇందుకు కారణం.

## ఈ వారమూ ఒత్తిడిలోనే ?

- **బడ్జెట్‌పైనే మార్కెట్ దృష్టి**
- **వాహన, యంత్రపరికరాల షేర్లకు ప్రతికూలతలు**
- **సిమెంటు స్క్రిప్‌లకు సానుకూలతలు**



**న్యూఢిల్లీ:**దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారమూ ఒత్తిడిలోనే ఉండొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. టారిఫ్ అనిశ్చితులు, విదేశీ మదుపర్ల అమ్మకాలతో సెంటిమెంటు దెబ్బతినడం ఇందుకు కారణం. ఫిబ్రవరి 1న (ఆదివారం) ప్రవేశపెట్టే కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనలు, సానుకూలతలు తేవచ్చని మార్కెట్ వర్గాలు ఆశిస్తున్నాయి. ఆరోజు బీఎస్ఈ, ఎన్ఎస్ఈ సాధారణ పనిగంటల్లో పనిచేయనున్నాయి. మూలధన లాభాల పన్నులో కొన్ని మార్పులు వస్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు. కార్పొరేట్ సంస్థల డిసెంబరు త్రైమాసిక ఫలితాలు, పారిశ్రామికోత్పత్తి వృద్ధి గణాంకాలు, విదేశీ మదుపర్ల ధోరణి, రూపాయి కదలికలు ప్రభావం చూపుతాయి. నిఫ్టీ-50 కంపెనీలు 2025 తరహాలోనే ఈ ఏడాదీ 10% వృద్ధిని సాధించొచ్చని బ్రోకరేజీ సంస్థలు పేర్కొంటున్నాయి. శనివారం వెల్లడైన అల్ట్రాటెక్ సిమెంట్, కోటక్ మహీంద్రా బ్యాంక్ ఫలితాల ప్రభావం మంగళవారం కనిపించొచ్చు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మార్కెట్లకు సోమవారం సెలవు కావడం ఇందుకు నేపథ్యం. రేట్ల కోతపై అమెరికా ఫెడరల్ రిజర్వ్ సంకేతాలనూ గమనించాలి. వివిధ రంగాలపై విశ్లేషకులు ఏమంటున్నారంటే..టారిఫ్ పెంపు సమీప భవిష్యత్తులో ఉండకపోవచ్చు కనుక, టెలికాం షేర్లకు కంపెనీల ఆర్థిక ఫలితాలే కీలకంగా మారనున్నాయి. భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా సాంకేతిక చార్టుల్లో బలహీనంగా కనిపిస్తున్నాయి. భారతీ ఎయిర్‌టెల్ రూ.1900 స్థాయికి పడొచ్చు. రూ.2020 వద్ద నిరోధం ఉంది. వొడాఫోన్‌ఐడియాకు రూ.8.8 వద్ద మద్దతు, రూ.10.20 వద్ద నిరోధం కనిపిస్తోంది. కోటక్ మహీంద్రా బ్యాంక్ ఫలితాలతో పాటు సోమవారం వెలువడే యాక్సిస్ బ్యాంక్ ఫలితాలు నిఫ్టీ బ్యాంక్ సూచీకి దిశానిర్దేశం చేయొచ్చు. బ్యాంక్ నిఫ్టీ 58,000 కంటే కిందకు వస్తే 57,500-57,100కు దిద్దుబాటు కావచ్చు. పైకి కదిలితే మాత్రం 59,350 - 59,500కు పుంజుకోవచ్చు. దేశీయంగా సంకేతాలు లేనందున ఐటీ షేర్లు ఒక శ్రేణికి లోబడి చలించొచ్చు. తాత్కాలిక దిద్దుబాటు కనిపించొచ్చు. అమెరికా ఫెడ్ సమావేశంపై దృష్టిసారించాలి. ఐటీ సూచీకి 37,000 వద్ద మద్దతు, 39,000 వద్ద నిరోధం కనిపిస్తోంది. యంత్రపరికరాల కంపెనీల షేర్లు నష్టపోవచ్చు. బుధవారం వెల్లడయ్యే ఎల్ అండ్ టీ ఫలితాల నుంచి ఈ రంగ కంపెనీలు సంకేతాలు అందిపుచ్చుకోవచ్చు. రాబోయే బడ్జెట్‌లో మూలధన వ్యయాల పెంపులో వృద్ధి పెద్దగా ఉండకపోవచ్చున్నది అంచనా. సిమెంటు కంపెనీల షేర్లు రాణించొచ్చు. ఇటీవల పెంచిన సిమెంటు ధరలు ఇందుకు దోహదం చేయొచ్చు. ఉత్తర భారత్‌లో బస్తా ధన మరో రూ.5 చొప్పున పెరిగే అవకాశం ఉందని ఓ బ్రోకరేజీ అంటోంది. ఏసీసీ ఫలితాలు బుధవారం ఉన్నాయి. ప్రాథమిక, విలువైన లోహ ధరల చలనాలతో పాటు బడ్జెట్ నుంచీ లోహ తయారీ కంపెనీ షేర్లు సంకేతాలు అందుకోవచ్చు. శుక్రవారం వెల్లడయ్యే జిందాల్ స్టీల్, సెయిల్, నాల్కో గణాంకాలను గమనించాలి. ముడి చమురు ధరలు పెరుగుతుండడంతో నిఫ్టీ చమురు-గ్యాస్ సూచీ నష్టపోవచ్చు. దీనికి 11,000-10,900 వద్ద మద్దతు, 11,500-11,550 వద్ద నిరోధం కనిపిస్తున్నాయి. చమురు మార్కెటింగ్ కంపెనీ షేర్లపై ప్రభావం పడొచ్చు. ఔషధ కంపెనీల షేర్లు ఫలితాల నుంచి సంకేతాలు అందుకోవచ్చు. క్యాన్సర్ మందు రెవ్లిమిడ్ విక్రయాలకు అనుగుణంగా, వీటి మార్జిన్లు తగ్గుతున్నాయి. సన్ ఫార్మా ఈ వారం ఫలితాలు వెల్లడించనుంది. వాహన కంపెనీల షేర్లు ఒత్తిడిని ఎదుర్కోవచ్చు. జీఎస్‌టీ కోత నేపథ్యంలో, డిసెంబరు ఫలితాలు కావడంతో వాహన కంపెనీలు వృద్ధిని నమోదు చేయొచ్చు. బుధవారం మారుతీ సుజుకీ, టీవీఎస్ మోటార్; శుక్రవారం బజాజ్ ఆటో, ఎక్సైడ్ ఫలితాలు ప్రకటించనున్నాయి.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.00 | ₹ 5.02 |

**బంగారం ధరలు** (10 గ్రాములు)
హైదరాబాద్

| | |
|---|---|
| ₹ 1,41,450 (22 క్యారెట్లు) | ₹ 1,54,310 (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 3,40,000

## నిర్మలమ్మ పద్దు రెడీ



**న్యూఢిల్లీ:**మరికొద్ది రోజుల్లో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. వరుసగా తొమ్మిదోసారి ఆర్థిక పద్దు ను ప్రవేశపెట్టి.. మాజీ మంత్రి పి.చిదంబరం రికార్డును సమం చేయనున్నారు. ఫిబ్రవరి 1న లోక్‌సభ వేదికగా ఆమె చేయబోయే బడ్జెట్ ప్రకటనలపై యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ప్రధాని మోదీ మూడో హయాంలో ప్రవేశపెట్టనున్న మూడో పూర్తిస్థాయి బడ్జెట్ ఇది. ఈ సందర్భంగా కేంద్ర పద్దు లెక్కలేసిన నిర్మలమ్మ టీమ్ ఎవరో చూద్దాం..!బడ్జెట్ రూపకల్పనలో ప్రధాన అధికారి ఈమెనే. 2026-27 సంవత్సరానికి వనరుల కేటాయింపుతో స్థూల-ఆర్థిక ఫ్రేమ్‌వర్క్‌ను ఈమే నిర్ణయిస్తారు. బడ్జెట్ డాక్యుమెంట్లను సిద్ధం చేసే బడ్జెట్ డివిజన్‌కు నాయకత్వం వహిస్తారు. ఆర్థికశాఖ అధికారిగా అనురాధకు ఇదే తొలి బడ్జెట్. 1994 హిమాచల్ కేడర్ ఐఏఎస్ అధికారిణి అయిన అనురాధ.. గతేడాది జులైలో ఆర్థిక వ్యవహారాల కార్యదర్శిగా బాధ్యతలు అందుకున్నారు. ఈ పదవి చేపట్టిన తొలి మహిళా ఐఏఎస్ ఈమే కావడం విశేషం. బడ్జెట్ ప్రసంగంలోని పార్ట్-బిలో ఉండే పన్ను ప్రతిపాదనలను రూపొందించేది ఈయనే. ఆదాయ పన్ను, కార్పొరేట్ ట్యాక్స్ వంటి ప్రత్యక్ష పన్నులు, జీఎస్టీ, కస్టమ్స్ వంటి పరోక్ష పన్నుల లెక్కలన్నీ ఈయన బృందమే పర్యవేక్షిస్తుంది. రెవెన్యూ కార్యదర్శిగా అరవింద్‌కు ఇదే తొలి బడ్జెట్ అయినప్పటికీ.. ఆర్థిక మంత్రిత్వ శాఖలో పనిచేసిన అనుభవం ఉంది. గతంలో ఆయన బడ్జెట్ డివిజన్‌కు జాయింట్ సెక్రెటరీగా వ్యవహరించారు. ఈసారి ఆర్థిక పద్దులో కస్టమ్స్ సుంకాలు, టీడీఎస్ హేతుబద్ధీకరణ వంటివి ఉండొచ్చన్న అంచనాలున్నాయి.

ఉమ్లున్‌మంగ్ వ్యాల్నామ్, ఎక్స్‌పెండిచర్ సెక్రెటరీ: కేంద్ర ప్రభుత్వ పర్స్‌కు ఈయనే గార్డియన్. ప్రభుత్వ వ్యయాలు, రాయితీ హేతుబద్ధీకరణ, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలను పర్యవేక్షిస్తారు. ద్రవ్య లోటును పరిమితం చేయడంతో పాటు వచ్చే ఆర్థిక సంవత్సరానికి మార్గనిర్దేశనం చేయడం వంటివి ఉమ్లున్‌మంగ్ బృందం చూస్తుంది.

ఎం. నాగరాజు, ఆర్థిక సేవల కార్యదర్శి:ప్రభుత్వ ఆర్థిక సమ్మిళిత, సామాజిక భద్రతా పథకాలను అమలు బాధ్యతలను ఆర్థిక సేవల విభాగం చూసుకుంటుంది. ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా కంపెనీలు, పింఛను వ్యవస్థల ఆర్థిక పరిస్థితిని ఈ విభాగం పర్యవేక్షిస్తుంది. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక అజెండాను ముందుకు తీసుకెళ్లడంలో ఈ విభాగానిదే కీలక పాత్ర.

అరునిష్ చావ్లా, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ సెక్రెటరీ: ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణ, ప్రైవేటీకరణ వంటి వ్యవహారాలను ఈయన బృందమే పర్యవేక్షిస్తుంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో వాటాలను విక్రయించడంతో వచ్చే పన్నేతర ఆదాయ లక్ష్యాలను అందుకోవడంలో ఈయన విభాగం కీలక పాత్ర పోషిస్తుంది. కె. మోజస్ చాలై, డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ సెక్రెటరీ:ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల మూలధన వ్యయ ప్రణాళికలను ఈయన విభాగమే పర్యవేక్షిస్తుంది. బడ్జెట్ కేటాయింపులు సమర్థవంతంగా వినియోగించేలా చూస్తారు. ఆస్తుల విక్రయం, ప్రభుత్వ రంగ సంస్థల ఆర్థిక పరిస్థితిని సమీక్షించడంలో ఈ విభాగం కీలక పాత్ర పోషిస్తుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఈ విభాగాలతో పాటు ప్రధాన ఆర్థిక సలహాదారు కార్యాలయం కూడా బడ్జెట్ రూపకల్పనలో కీలకంగా వ్యవహరిస్తుంది. ప్రస్తుతం వి. అనంత నాగేశ్వరన్ కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారుగా ఉన్నారు. ఆర్థిక వృద్ధిని అంచనా వేయడం, రంగాల వారీగా పనితీరు, ప్రపంచవ్యాప్తంగా వచ్చే ఆర్థిక సంక్షోభాలను అధ్యయనం చేయడం వంటివి ఈయన బృందం పరిశీలిస్తుంది. ఇక, ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరీ కూడా బడ్జెట్ రూపకల్పనలో భాగమవుతారు.



### రష్యా నుంచి భారత్‌కు చమురు దిగుమతులు తగ్గాయ్

**న్యూఢిల్లీ:** రష్యా నుంచి మన దేశానికి చమురు దిగుమతులు గణనీయంగా తగ్గుతున్నాయి. ఈనెల తొలి 3 వారాల్లో సగటున రోజుకు 1.1 మిలియన్ బ్యారెళ్ల చమురు మాత్రమే దిగుమతి అయ్యింది. 2025 డిసెంబరులో రోజుకు 1.21 మి.బ్యారెళ్ల చమురు దిగుమతి అయ్యింది. గతేడాది మధ్యలో చూస్తే రోజుకు 2 మి.బ్యారెళ్ల చొప్పున ముడిచమురును రష్యా నుంచి భారత్ దిగుమతి చేసుకుందని విశ్లేషణా సంస్థ కెప్లర్ వెల్లడించింది. దేశీయ ముడిచమురు అవసరాల్లో 90 శాతాన్ని మనదేశం దిగుమతి చేసుకుంటోంది. ఇక్కడి రిఫైనరీల్లో దీన్నుంచి పెట్రోలు, డీజిల్ వంటి ఇంధనాలను ఉత్పత్తి చేస్తుంటారు. పాశ్చాత్య దేశాల ఆంక్షలు తీవ్రమవ్వడంతో.. డిసెంబరు నుంచి రష్యా ముడిచమురు దిగుమతులను మనదేశం వ్యూహాత్మకంగా తగ్గించుకుంటూ వస్తోంది. పశ్చిమాసియాలోని సంప్రదాయ సరఫరాదార్ల నుంచి మనదేశం దిగుమతులు పెంచుకుంటోంది. కెప్లర్ డేటా ప్రకారం, ఇరాక్ ఇప్పుడు రష్యా స్థాయిలో మనకు ముడిచమురు సరఫరా చేస్తోంది. 2025 డిసెంబరులో సగటున రోజుకు 9,04,000 బ్యారెళ్ల చమురును ఇరాక్ సరఫరా చేసింది. సౌదీ అరేబియా నుంచి చమురు దిగుమతి పరిమాణం ఈ నెలలో రోజుకు సగటున 9,24,000 బ్యారెళ్లకు చేరింది. డిసెంబరులో ఇది 7,10,000 బ్యారెళ్లుగా ఉంది. 2025 ఏప్రిల్‌లో కనిష్ఠంగా 5,39,000 బ్యారెళ్లుగా నమోదైంది.

2022 తరవాత రష్యా నుంచి అధికంగా

ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభించిన రష్యాపై పాశ్చాత్య దేశాలు ఆంక్షలు విధించడంతో, 2022 నుంచి భారీ తగ్గింపు ధరకు ముడిచమురును మనకు రష్యా ఆఫర్ చేసింది. అప్పటివరకు మనదేశానికి ముడిచమురును ఇరాక్ అధికంగా సరఫరా చేసేది. దాన్ని అధిగమించి మన దేశానికి అత్యధికంగా ముడి చమురు సరఫరా చేసే దేశంగా రష్యా నిలిచింది. 2022కు ముందు మన చమురు దిగుమతుల్లో రష్యా వాటా 1% కంటే తక్కువ కాగా, ఈ పరిణామాల్లో అది గరిష్ఠంగా సుమారు 40 శాతానికి చేరింది. రష్యా సరఫరాదార్లపై అమెరికా మరిన్ని ఆంక్షలను డిసెంబరులో విధించడంతో, మన కొనుగోళ్లు మందగించాయి.

### కర్రెగుట్టల్లో పేలిన మందుపాతరలు

కోబ్రా బెటాలియన్‌కు చెందినవారు. గాయపడిన భద్రతా సిబ్బందికి ప్రాణాపాయం తప్పినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనతో కర్రెగుట్టల్లో హైఅలర్ట్ ప్రకటించి కూంబింగ్ ఆపరేషన్‌ను ముమ్మరం చేశారు. గతేడాది ఇదే ప్రాంతంలో 21 రోజుల పాటు దేశంలోనే అతిపెద్ద మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ నిర్వహించిన విషయం తెలిసిందే.



### మరింత ఆకర్షణీయంగా ఉడాన్ పథకం!

**న్యూఢిల్లీ:**దేశంలో చిన్న నగరాలకూ విమాన సర్వీసులు అందుబాటులోకి తెచ్చేందుకు అమలు చేస్తున్న ప్రాంతీయ అనుసంధానత పథకాన్ని (ఉడాన్) మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు రంగం సిద్ధమవుతున్నట్లు సమాచారం. మారుమూల ప్రాంతాలకు నడుస్తున్న సర్వీసుల వల్ల విమానయాన సంస్థలకు ఏర్పడుతున్న నష్టాలను పూడ్చడానికి, వాటికి ఆర్థికంగా మద్దతు ఇచ్చే ప్రణాళికకు కేంద్ర మంత్రివర్గ ఆమోదం లభించాల్సి ఉంది. ఉడాన్ పథకాన్ని 2016లో తొలిసారి ప్రారంభించారు. విమాన ప్రయాణాన్ని సామాన్యులకూ అందుబాటు ధరల్లో అందించడానికి వీలుగా ఈ పథకాన్ని చేపట్టారు. విమానంలో సగం సీట్లకు ఛార్జీల గరిష్ఠస్థాయిపై పరిమితి (సీలింగ్) విధించారు. అయితే రద్దీ తక్కువగా ఉండటం, టికెట్ ఛార్జీల పరిమితుల కారణంగా కొన్ని సర్వీసులు లాభదాయకంగా ఉండటం లేదు. ఆయా సర్వీసులను సంస్థలు నిర్వహించ లేకపోతున్నాయి. దీన్ని పరిష్కరించడానికి, ప్రభుత్వం విమానయాన సంస్థలకు ప్రోత్సాహకాలు అందిస్తోంది. విమాన ల్యాండింగ్, నావిగేషన్ ఛార్జీలపై మినహాయింపులు, సబ్సిడీలు వీటిల్లో ఉన్నాయి.

ప్రస్తుత సబ్సిడీలు ఇలా

ప్రస్తుతం ఒక్కో వాణిజ్య విమాన సర్వీసుకు ఇస్తున్న సబ్సిడీలో సుమారు 80% (రూ.6,500) రుసుము రూపేణ సబ్సిడీ ఇస్తున్నారు. మిగిలిన భాగాన్ని విమానాశ్రయాలు ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తున్నాయి.



ఇప్పటివరకు రూ.4,352 కోట్లు

ఉడాన్ పథకం ప్రారంభించినప్పటి నుంచి సబ్సిడీగా రూ.4,352 కోట్లకు పైగా సబ్సిడీగా అందించారు. విమానాశ్రయాలను అభివృద్ధి చేసేందుకు అదనంగా రూ.4,638 కోట్లు పెట్టుబడి పెట్టారు. అయినా మిశ్రమ ఫలితాలే లభించాయి. 649 మార్గాల్లో 60% మాత్రమే ప్రస్తుతం పని చేస్తున్నాయి. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ 15 ప్రాంతీయ విమానాశ్రయాలపై సుమారు రూ.900 కోట్లు ఖర్చు చేసినా, అవి ప్రస్తుతం పని చేయడం లేదు.

ఇవీ ప్రతిపాదనలు

ప్రస్తుతం ఉడాన్ మార్గాన్ని బిడ్‌లో గెలుచుకున్న సంస్థ, 4 నెలల్లో విమాన సర్వీసును ప్రారంభించాలి. మూడేళ్ల పాటు ఆ సంస్థ విమానాలే నడుస్తాయి. సబ్సిడీ వ్యవధిని ప్రస్తుత 3 సంవత్సరాలకు మించి పొడిగించాలి. మారుమూల ప్రాంతాల విమానాశ్రయాల్లో విమాన ఇంధనం (ఏటీఎఫ్)పై తక్కువ పన్నులుంటాయి. విమానాశ్రయ ఫీజులుండవు.

### భారత్‌తో ప్రపంచం మరింత సుస్థిరం

యురోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాతో కలిసి ఉర్సులా ఈ ఏడాది గణతంత్ర వేడుకల్లో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న విషయం తెలిసిందే. ఐరోపా సమాఖ్యకు చెందిన అగ్రనేతలు భారత రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరవడం ఇదే మొదటిసారి. ఈయూ నేతలు తమ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంతో కలిసి మంగళవారం ప్రధాని మోదీతో చర్చలు జరపనున్నారు. చరిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే దిశగా భారత్- ఈయూలు పయనిస్తున్నట్లు ఉర్సులా ఇటీవల దావోస్ వేదికగా వెల్లడించారు. ఈ ఒప్పందంతో కోట్లాదిమంది ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని, ప్రపంచ జీడీపీలో ఇది 25 శాతానికి సమానమని తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌కు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం ఎక్స్‌లో పోస్ట్ చేసింది. "గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత ప్రభుత్వానికి, ప్రజలకు అమెరికా తరఫున హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# జిల్లాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





- ఆర్డీవో రాధాబాయికి ఉత్తమ సేవా అవార్డు
- రాజన్న ఆలయ అభివృద్ధికి రూ.980 కోట్ల ప్రతిపాదనలు
- మహిళలు, రైతులకు ప్రభుత్వ పథకాలు వివరించిన కలెక్టర్

**రాజన్న సిరిసిల్ల, జనవరి 26 (జనంసాక్షి) :** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జిల్లా క్యాంపు కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ గితే మహేష్ బి, వేములవాడ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రాధాబాయి, రాజన్న ఆలయ ఈవో రమాదేవి, ఏఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ రుతిక్ సాయి, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, పలు విద్యాసంస్థలు, కుల సంఘాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.
ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, రైతు బంధు, మహాలక్ష్మి పథకం, ఇందిరా మహిళా శక్తి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్ల పథకాల ద్వారా ప్రజలకు సంక్షేమం అందిస్తున్నట్లు వివరించారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన రాజన్న ఆలయంలో విస్తరణ, అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, బద్ది పోచమ్మ గుడి అభివృద్ధి, రోడ్ల విస్తరణ, నిత్య అన్నదాన సత్రం నిర్మాణం, గుడి చెరువు అభివృద్ధి, బోటింగ్ సౌకర్యాలు, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సహకారంతో నాంపల్లి గుట్టపై యుద్ధ విమానం ఏర్పాటు వంటి పనులు చేపట్టామని తెలిపారు. ఇప్పటివరకు రూ.291 కోట్లు మంజూరు కాగా, మరిన్ని అభివృద్ధి పనులకు రూ.980 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు.
భూభారతి చట్టం ద్వారా భూమి సమస్యల పరిష్కారానికి ఏప్రిల్ 2025లో పోర్టల్ ప్రారంభించినట్లు, జిల్లాలో 66 మంది లైసెన్స్ సర్వేయర్లను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో జంక్షన్ల సుందరీకరణ, ఆధునిక మరుగుదొడ్లు, డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణం, అమృత్ 2.0 పథకం కింద మంచినీటి సరఫరా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు.
గణతంత్ర దినోత్సవ సందర్భంగా వేములవాడ డివిజన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఆర్డీవో రాధాబాయికి ఉత్తమ సేవా పథకం అవార్డును ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాబాయి, డీఎస్పీ నాగేంద్రచారి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

- క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం
- మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి

గెలుపొందిన అలుగునూర్ టీంకు 30వేల నగదుతోపాటు ట్రోఫీ అందజేత..
చిగురుమామిడి జనవరి26 (జనంసాక్షి):క్రీడా పోటీల్లో గెలుపు,ఓటములు సహజమని ఓటమి చెందిన వారు నిరుత్సాహ పడకుండా భవిష్యత్తులో మరింత కృషి చేయాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామంలో గత 25రోజులుగా నిర్వహిస్తున్న ఓగులాపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సోమవారంతో ముగిసింది. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేసేందుకు ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,సర్పంచ్ గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి,స్పాన్సర్ గడ్డం స్వామి రెడ్డి మౌనికలు హాజరై మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి టోర్నమెంట్ లు ఎంతో ఉపయోగపడతాయని ఇంత పెద్ద టోర్నమెంట్ ఏర్పాటు చేసేందుకు సహకరించిన గడ్డం స్వామి రెడ్డి మౌనికలను అతిథులు అభినందించారు.చదువుతోపాటు క్రీడలను రాణించాలని,క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని చెప్పారు.గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించి గ్రామానికి మంచి పేరు తేవాలని వారు ఆకాంక్షించారు.చివరి ఫైనల్ మ్యాచ్‌లో అలుగునూరు వర్సెస్ ఇందుర్తి టీములు హోరాహోరీగా తలపడగా అలుగునూర్ టీం మొదటి బహుమతిగా ఘనవిజయం సాధించిందని నిర్వాకులు తెలిపారు.అలుగునూర్ టీం కు



మొదటి బహుమతిగా 30వేల రూపాయల నగదుతోపాటు ట్రోఫీ,ద్వితీయ బహుమతి ఇందుర్తి టీంకు 15వేల రూపాయల నగదుతోపాటు ట్రోఫీని అందజేశారు.క్రీడాకారులను ఉత్సాహపరిచేందుకు టోర్నమెంట్ నిర్వహించిన గడ్డం స్వామి రెడ్డికీ అతిథులు,క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పరుశురాములు, కుదుపుద్దిన్,ఉప సర్పంచ్ శంకరి స్వరూప,వార్డు సభ్యులు ఎంద్రా నారాయణ,జెల్ల అజయ్, ఓగులాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎంద్రా అనిల్,లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి,కోహెడ సాయికృష్ణ హాస్పిటల్ ప్రతినిధి కనగండ్ల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బద్దం నారాయణరెడ్డి,గట్టు ప్రశాంత్, బొమ్మగాని వెంకటేశం,సుంకర శ్రీనివాస్, గంగిపెల్లి సురేష్,తిరుపతి రెడ్డి, ఒదయ్య,నిర్వాకులు ఇల్లందుల రాధా కిషన్,జెల్ల హరీష్,బద్దం ప్రవీణ్ రెడ్డి, కవ్వంపల్లి రమణ, నవీన్, తాటిపల్లి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర ఫలాలు అన్ని వర్గాలకు

# అందినప్పుడే నిజమైన సామాజిక న్యాయం

**ప్రతి ఒక్కరూ రాజ్యాంగ అంశాలు అవగాహన చేసుకోవాలి : మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్**



**బోడుప్పల్, జనవరి 26 (జనం సాక్షి):** సమాజంలోని అన్ని వర్గాల వారు తమ హక్కులను, రాజ్యాంగం ద్వారా ఇచ్చిన అవకాశాలను గుర్తుచేసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాల ని మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, హైదరాబాద్ బోడుప్పల్ సర్కిల్ కార్యాలయం, ఇందిరానగర్ చౌరస్తా వద్ద జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత పెద్ద, సమగ్ర రాజ్యాంగంగా ప్రసిద్ధి చెందిందని తెలిపారు. రాజ్యాంగం ద్వారా దేశంలోని అన్ని వర్గాలకు హక్కులు, ఆత్మగౌరవం లభించాయని, ప్రశ్నించే తత్వం కూడా రాజ్యాంగం ద్వారానే సాధ్యమైందని అజయ్ యాదవ్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగంలోని ప్రతి అంశాన్ని అవగాహన చేసుకోవాలని, దాని ఆధారంగా జీవించి దేశ ప్రగతికి తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు. గణతంత్ర ఫలాలు అన్ని వర్గాలకు సమానంగా అందినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, సీనియర్ నాయకులు రాపోలు రాములు, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, పీరజాదిగూడ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ శివ గౌడ్, స్థానిక మాజీ కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మాజీ ప్రజాప్రతిని ధులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఢిల్లీ అంతర్జాతీయ వేదిక మీద మారుమోగిన వికారాబాద్ జిల్లా డిల్లెం.. బల్లెం

**బొంరాస్ పేట, జనవరి 26 (జనం సాక్షి):** దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో వికారాబాద్ జిల్లా బొంరాస్ పేట, కొడంగల్, దౌల్తాబాద్, యాలాల, తాండూరు,ధరూర్ మండలాలకు చెందిన 16 మంది ఒగ్గుడోలు కళాకారులు తమ ఒగ్గుడోలు ప్రదర్శనను నిర్వహించి అబ్బుర పరిచారు.బొంరాస్ పేట మండలం నుండి జాతీయ ఒగ్గు కళాకారుడు సందం బీరప్ప, సందం శివకుమార్,జోగు మల్లేష్,తాండూరు మండలం నుండి అరవింద్,దౌల్తాబాద్ మండ లం నుండి కుర్వ కిష్టప్ప,కొడంగల్ మండలం నుండి శివకుమార్,యాలాల మండలం నుండి నవీన్ కుమార్,నరేష్, నరేందర్, నితిన్, మహేష్, లక్ష్మప్ప తదితరులు ఢిల్లీ స్థాయిలో గొప్ప అవకాశం కల్పించిన ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత ఒగ్గు రవి,సౌత్ సెంట్రల్ జోన్ కల్చర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఢిల్లీ స్థాయిలో ఒగ్గుడోలు ప్రదర్శన నిర్వహించిన జిల్లా కళాకారులను వికారాబాద్ జిల్లా ప్రజలు అభినందించారు.

## మంచిగా చదువుకో బిడ్డ..

# ఆపదలో హరీష్ రెడ్డి ఆదుకుంటాడు



- పేద విద్యార్థికి ల్యాప్‌టాప్ అందజేసిన కేటీఆర్
- రామగుండంలో ఐటీ టవర్ ఏర్పాటుకు సహకరిస్తాం
- హరీష్ రెడ్డి సేవలను అభినందించిన కేటీఆర్

**గోదావరిఖని, జనవరి 26 (జనం సాక్షి):** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని గోదావరిఖని చౌరస్తాకు చెందిన మేకల రవి సుమన్ (పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీలో బీఏ ఆనర్స్ ఇన్ మాస్ మీడియా కమ్యూనికేషన్ చదువుతున్నారు)కు ల్యాప్‌టాప్ అవసరం ఉండగా, ఆ ఇబ్బందిని తెలుసుకున్న రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి సోమవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామన్న (కేటీఆర్) చేతుల మీదుగా ల్యాప్‌టాప్ అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో పేదల పక్షపాతిగా హరీష్ రెడ్డి చేస్తున్న సేవలను అభినందించారు. నిరుపేదలు, విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, వివిధ వర్గాలకు చెందినవారికి ఆపదలో అండగా నిలుస్తున్న హరీష్ రెడ్డి కృషిని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో యువతకు ఉపాధి కల్పించేలా ఐటీ టవర్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.
రవి సుమన్‌ను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడుతూ “మంచిగా చదువుకో బిడ్డ.. ఏదైనా ఆపద ఉంటే హరీష్ రెడ్డి ఆదుకుంటాడు. ఈ ప్రాంతానికి ఆదర్శంగా నిలవాలి” అని సూచించారు. ఇలాంటి పేద విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో అవసరమైన సహాయ సహకారాలు అందించాలని హరీష్ రెడ్డికి సూచనలు చేశారు. రవి సుమన్ కుటుంబ సభ్యులు హరీష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ కోఆప్షన్ మెంబర్ తస్నిం బాను, బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, యువజన విభాగం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ పాల్గొన్నారు.

# రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శం

- ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో స్ఫూర్తిదాయక సాంస్కృతిక ప్రదర్శనలు
- విజేతలకు బహుమతులు అందజేత : ఆల్ఫోర్స్ అధినేత డా.వి. నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జనవరి 26 (జనం సాక్షి):** భారతదేశ రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయమైన దని, అభివృద్ధికి నాంది పలికినదని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం సంస్థల్లో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ నాయకుల చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ నిరంతర కృషి, మేధస్సుతో రూపొందిన రాజ్యాంగం ఇతర దేశాలకు స్ఫూర్తిగా నిలుస్తోందని, అతిశయోక్తి లేదని పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారానే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని, ప్రజాస్వామ్య ఆశయాలు, ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోందని వివరించారు. కులమత భేదాలు లేకుండా సమాన అవకాశాలు కల్పించిన గొప్ప రాజ్యాంగమని, పౌరుల హక్కులకు రక్షణ కల్పించేది, శాసన, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలను సక్రమంగా నడిపించేది రాజ్యాంగమేనని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగానికి లోబడి విధులు నిర్వర్తించి దేశ ప్రగతికి చేయూతనివ్వాలని సూచించారు.
వేడుకల్లో నిర్వహించిన పలు ప్రతిభా పాటవ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా సాగి అందరినీ అలరించాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధి, సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెడుతు న్నాయని, వాటిని ప్రజలకు తెలియజేయడమే కాకుండా విజయవంతంగా అమలు చేయడానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపా ల్స్, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా వ్యక్తి మృతి

**కొడంగల్, జనవరి 26 (జనం సాక్షి):** కొడంగల్ మండలం ఉడిమేశ్వరం గ్రామంలో ట్రాక్టర్ తో వరి దుక్కి చదును చేస్తుండగా బోల్తా పడి వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ సత్యనారా యణ కథనం ప్రకారం గ్రామానికి చెందిన చిన్న దస్తప్ప (36) ఉడుమేశ్వరం గ్రామా నికి చెందిన అంజిలప్ప పొలాన్ని చదును చేస్తుండగా ట్రాక్టర్ బోల్తా పడింది.ఈ సంఘట నలో దస్తప్ప అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య శ్యామల నలుగురు పిల్లలు ఉన్నారు.మృతుడి సోదరుడు శ్రీనివాస్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది

- పెద్దపల్లిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- డబుల్ బెడ్ రూమ్‌ల వద్ద రూ.1.3 కోట్లతో అభివృద్ధి
- ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు 29 మందికి అందజేత






**పెద్దపల్లి, జనవరి 26 (జనం సాక్షి):** 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సోమవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని, యువత చెడు దారులకు పోకుండా ఉన్నత మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారి మేధోకృషితోనే రాజ్యాంగం రూపుదిద్దుకుందని, ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం వర్ధిల్లుతున్నది మనందరికీ గర్వకారణమని అన్నారు. రాజ్యాంగ నిర్మాతలను స్మరిస్తూ పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు, స్వాతంత్ర్య సమరయోధులకు శుభాకాంక్షలు తెలిపారు.
పట్టణ అభివృద్ధిలో భాగంగా యూఐడీఎఫ్ నిధులతో కూనరం రోడ్డులోని డబుల్ బెడ్ రూమ్‌ల వద్ద రూ.1.3 కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. చందపల్లి డబుల్ బెడ్ రూమ్‌ల వద్ద దాదాపు రూ.2 కోట్లు ఖర్చు చేస్తున్నామని, రాంపల్లి డబల్ బెడ్ రూమ్‌ల వద్ద రూ.1.3 కోట్లతో ఇంటర్నల్ రోడ్లు, స్టార్మ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. డబల్ బెడ్ రూమ్‌ల వద్ద లైట్లు ఏర్పాటు చేసి, రోడ్ల ఇరువైపులా చెట్లు పెంచి ఆహ్లాదకరమైన వాతావరణం సృష్టిస్తామని హామీ ఇచ్చారు. అనంత రం క్యాంపు కార్యాలయంలో పట్టణంలోని 3, 21, 36 వార్డులకు చెందిన 29 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోనూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. రాజ్యాంగ నిర్మాతలను స్మరిస్తూ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.
సుల్తానాబాద్ మున్సిపల్‌లో 11, 12, 13, 14, 15, 1, 7 వార్డుల్లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ అభివృద్ధిలో రాజీ పడేది లేదని, ఎన్ని కోట్ల నిధులైనా కేటాయిస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తోందని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రెస్ క్లబ్‌లోనూ ఘనంగా వేడుకలు జరిగాయి. అధ్యక్షులు నారాయణదాస్ అశోక్, ప్రధాన కార్యదర్శి పోగుల విజ య్ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి జాతీయ జెండా ఆవిష్కరించారు. రాజ్యాంగ విశిష్టత, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, అంబేద్కర్ కృషిని వివరించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మేనేజర్ లింగయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, మెప్మా సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు, ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు

- కొత్తగా చేరిన వారికి టికెట్లు ..పాత వారికి మొండిచేయి
- అసంతృప్తి వ్యక్తం చేస్తున్న పార్టీ కార్యకర్తలు
- మున్సిపల్ ఫలితాలపై ప్రభావం చూపుతాయంటున్న విశ్లేషకులు



**చొప్పదండి, జనవరి 26 (జనం సాక్షి):** చొప్పదండి పట్టణంలో జరిగే మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులను పార్టీలో చేర్చుకుంటూ పార్టీని నమ్ముకుని కష్టపడుతున్న కార్యకర్తలకు మొండి చేయి చూపుతూ కొత్తవారికి పార్టీ టికెట్ ఇస్తానని హామీ ఇవ్వడంతో అధికారిక పార్టీ కాంగ్రెస్లో లుకలుకలు మొదలైనట్లు ఆ నోట ఈ నోట బయట పడుతున్నాయి. 2014 నుండి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ నమ్ముకొని పార్టీ పటిష్టతకు కృషి చేస్తూ ఇతర పార్టీలు నాయకులు ఎన్ని ప్రలోభాలకు చేసిన ఒత్తిళ్లకు లొంగకుండా పార్టీని నమ్ముకుని శాసనసభ ఎన్నికల్లో పార్టీ గెలుపుకు తీవ్రంగా కష్టపడిన సీనియర్ నాయకులను కాకుండా ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులను పార్టీలోకి తీసుకొని ఎన్నికల్లో పార్టీ బీఫామ్ అందజేస్తానని మాట ఇవ్వడం తో పార్టీలో వర్గ పోరు చోటుచేసుకుందని అధికారిక పార్టీ నాయకులు గుసగుసలు పెడుతున్నారు. మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న చొప్పదండి పట్టణం మున్సిపల్ గా అప్గ్రేడ్ అయిన తర్వాత 2020లో జరిగిన మొదటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరు అభ్యర్థులే గెలుపొందారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ఇన్ని రోజులు పార్టీ కోసం కష్టపడ్డ అధికార పార్టీ నుండి పోటీ చేసి గెలుపొంది కౌన్సిలర్ గా అవుదామని ఆశతో ఉన్న సీనియర్ నాయకులు మున్సిపల్ రిజర్వేషన్ల ఉత్తర్వులు వెలువడక ముందే గత కొన్ని రోజుల నుండి ఆయా వార్డులలో ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేశారు. అయితే మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్సీ మహిళా కావడంతో గెలిచే వారిని పోటీల్లో నిల్పోబెట్టి మున్సిపల్ చైర్ పర్సన్ సీటును కైవసం చేసుకుందామనే ఆలోచనతో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇతర పార్టీల నాయకులను, స్వతంత్ర అభ్యర్థులను పార్టీలో చేర్చుకుంటూ వారికి కాంగ్రెస్ పార్టీ నుండి బీఫామ్ అందజేసి వారి గెలుపుకు కృషి చేస్తామని హామీ ఇస్తూ టికెట్ ఆశించిన వారికి తగిన ప్రాధాన్యత ఇచ్చి వారికి నామినేటెడ్ పదవి ఇస్తానని హామీ ఇస్తున్నారని పార్టీ నాయకులు చెబుతున్నారు. కొన్ని వార్డులలో అభ్యర్థులు సర్దుమనిగిన, మరికొన్ని వార్డులలో రెబెల్ గా పోటీ చేసే అవకాశాలు ఉన్నట్లు నాయకులు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనాప్పటికీ టికెట్ ఆశించి టికెట్ దక్కని వారు పార్టీ బీఫామ్ అందజేసిన అభ్యర్థులకు మద్దతు తెలపకపోతే మునిసిపల్ ఎన్నికల ఫలితాలలో తగిన ప్రభావం చూపుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## కరీంనగర్‌లో ఘనంగా


# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి
- ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు, దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు
- బీఆర్ఎస్ కార్యాలయంలోనూ జెండా ఆవిష్కరణ






**కరీంనగర్, జనవరి 26 (జనం సాక్షి):** కరీంనగర్ జిల్లాలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన ముఖ్య కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తన ప్రసంగంలో వివరించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేశారు.
చిన్నారులు ఏకరూప దుస్తుల్లో దేశభక్తి గీతాలు ఆలపిస్తూ, సాంస్కృతిక నృత్య ప్రదర్శనలతో హాజరైన అందరినీ అలరించారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకర్షణీయంగా నిలిచాయి. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తదితర జిల్లా అధికారులు, పురప్రముఖులు, స్వాతంత్ర్య సమరయోధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, క్యాంపు ఆఫీసు, కరీంనగర్ క్లబ్‌లో కలెక్టర్ పమేలా సత్పతి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.
అలుగునూరు శ్రీ వెంకటేశ్వర కాలనీలో కాలనీ అధ్యక్షులు చిందం నరసయ్య జాతీయ జెండా ఆవిష్కరించారు. రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగమని, ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పిస్తుందని, స్వాతంత్ర్య సమరయోధులు, డా. బి.ఆర్. అంబేద్కర్‌ను స్మరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణ రావు, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంలో నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్ జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న మహనీయులను స్మరించుకు న్నారు. మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్ స్థలం... అక్రమార్కుల ఫలం

'వడ్డించేవాడు మనోడే..' అన్నట్టుగా ఉంది భూ అక్రమార్కుల బాగోతం..! అధికారులే అన్ని సలహాలూ సూచనలూ అందిస్తుండగా ఇక 'దండుకోవడానికి' అడ్డూఆపూ ఎవరూ..? అది ఎలాంటి వ్యవహారమైనా, ఏ బాగోతమైనా ఇక అడ్డుకునేదెవరూ..!? ఔను.. బోడుప్పల్‌లో భూమాఫియాకు తెరదీసిన కొందరు ఈ ఫార్ములానే ఫాలో అవుతున్నారు. అధికారులను ప్రసన్నం చేసుకుని కోట్ల రూపాయల స్థలాలు కనుమరుగు చేసేందుకు కంకణం కట్టుకున్నారు. ఉన్నతాధికారులను సైతం ఏమారుస్తున్న సదరు అధికారులు.. అక్రమార్కులకు అన్నివిధాలా సహాయసహకారాలు అందిస్తున్నారు. పత్రాలు, సర్వే నెంబర్లు, కోర్టు నిబంధనలు.. మరేదైనా.. ఎలాంటి జంకూబొంకూ లేకుండా మార్చేస్తున్నారు. వాటి ఆధారంగా విలువైన వక్ఫ్ భూములను కొల్లగొటేందుకు పూనుకున్నారు. తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి ఎకరాలకెరాలే మాయం చేస్తున్న ఉదంతాలు తెలుసుకోవాలంటే సర్వే నెంబర్ 69కు వెళ్లాల్సిందే..!!

## బోడుప్పల్‌లో 40 కోట్ల విలువైన భూములకు ఎగనామం

### వక్ఫ్ ఇన్‌స్పెక్టర్, సబ్ రిజిస్ట్రార్ కనుసన్నల్లో రిజిస్ట్రేషన్?

- సర్వే నెంబర్ 69లో ఇప్పటికే నిర్మాణాల ప్రక్రియ షురూ..
- స్థానిక మాజీ ప్రజాప్రతినిధి అండదండలతో వ్యవహారం
- గెజిట్ నెంబర్లు మార్చి.. కోర్టు ఆర్డర్‌తో అధికారులను ఏమార్చి
- కలెక్టర్, రెవెన్యూ, కమిషనర్‌కు చేసిన ఫిర్యాదు బుట్టదాఖలు



**బోడుప్పల్, జనవరి 26 (జనంసాక్షి) :** బోడుప్పల్ పరిధిలోని సర్వే నెంబర్ 69లో నిషేధిత భూములున్న విషయం అందరికీ తెలిసిందే. అందులో రెండెకరాల భూమి వక్ఫ్ బోర్డు కింద చూపెడుతుండగా కొన్ని నెలల క్రితం నిర్మాణాలు ప్రారంభం కావడం ఒక్కసారిగా చర్చనీయాంశమైంది. బోడుప్పల్‌కు చెందిన ఓ మాజీ ప్రజాప్రతినిధి అండదండలతో కొందరు ఈ వ్యవహారానికి తెరలేపగా మొత్తం 36 ప్లాట్లలో నిర్మాణాలకు పూనుకున్నారు. ఇటీవలే ఓ నిర్మాణం ప్రారంభంకాగా మిగతా స్థలాల్లోనూ అక్రమ పద్ధతుల్లో నిర్మాణాలు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మేడ్చల్‌కు చెందిన వక్ఫ్ అధికారి కనుసన్నల్లో జరుగుతున్న ఈ తతంగమంతా మొదట్నుంచీ అక్రమ పద్ధతుల్లోనే సాగుతుండటం గమనార్హం. ఓ సామాజిక కార్యకర్త దీనిపై జిల్లా కలెక్టర్‌కు, వక్ఫ్ ఉన్నతాధికారులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి నష్టనివారణ చర్యలు చేపట్టకపోవడం ఎన్నో సందేహాలకు దారితీస్తోంది.

**అక్రమ మార్గంలో రిజిస్ట్రేషన్‌కు..**

సర్వే నెంబర్ 69లో ఉన్న వక్ఫ్ భూమిని కొందరికి అక్రమ మార్గంలో రిజిస్ట్రేషన్ చేసేందుకు మార్గం సుగమమైంది. ఇప్పటికే దీనికి సంబంధించిన సరంజామా మొత్తం సిద్ధంకాగా.. నేడో రేపో రిజిస్ట్రేషన్ పర్వానికి తెరపడనుంది. మేడ్చల్ వక్ఫ్ అధికారికి భారీగా ముడుపులు అందడంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియకు అన్నీ తానై ముందుకు నడిపిస్తున్నాడు. వక్ఫ్ భూమి కాజేతదారులు దాదాపు కోటిన్నర వరకు ఆయనకు సమర్పించుకున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఈ నేపథ్యంలో గెజిట్‌లోని సీరియల్ నెంబర్లను కూడా తారుమారు చేసి, వేర్వే స్థలాన్ని సాకుచూపి సర్వే నెంబర్ 69లో రిజిస్ట్రేషన్ పూర్తిచేసేందుకు రంగం సిద్ధం చేశారు. వక్ఫ్ బోర్డు సీఈవోకు కూడా ఓ తప్పుడు నివేదిక అందజేసి పక్కదారి పట్టించినట్టు సమాచారం. ఈ విషయంలో ఫిర్యాదులు వెల్లడంతో సదరు మేడ్చల్ వక్ఫ్ అధికారికి మొట్టికాయలు కూడా పడ్డట్టు తెలిసింది.

**గెజిట్‌నే తప్పుడు చూపుతూ..**

సర్వే నెంబర్ 69లో ఆర్ఆర్/104, వక్ఫ్ బోర్డు గెజిట్ నెంబర్ 6ఏ, డీటీ 9-2-89, సీరియల్ నెంబర్ 2748 ప్రకారం ఆ పరిధిలో వక్ఫ్ భూములున్నట్టు రికార్డులు చెబుతున్నాయి. కానీ ఆర్ఆర్/102, వక్ఫ్ బోర్డు గెజిట్ నెంబర్ 6ఏ, డీటీ 9- 2-89, సీరియల్ నెంబర్ 2746ను 10/10 (ఖాళీ స్థలం)ను చూపెడుతూ కోర్టు నుంచి ఆర్డర్ కూడా పొందినట్లు తెలిసింది. దీంతో అక్కడ వక్ఫ్ భూములు లేవంటూ మేడ్చల్ వక్ఫ్ అధికారి సైతం అధికారులను ఏమారుస్తున్నాడు. ఈ సాకుతో అక్రమార్కులకు రెండెకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేసేందుకు భారీ ఒప్పందమే కుదుర్చుకున్నాడు. సబ్ రిజిస్ట్రార్ సహకారం కూడా దండిగా ఉండటంతో, ఈ ప్రక్రియను గుట్టుగా ముగించేందుకు సర్వం సిద్ధమైనట్టు సమాచారం. స్థానిక మాజీ ప్రజాప్రతినిధి, అధికారులు అంతా ఏకమై కోట్ల రూపాయల విలువైన భూములను కొల్లగొట్టేందుకు ఓ పద్ధతి ప్రకారం ముందుకెళ్లడం చూసి స్థానికులు ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ అక్రమాల ఉదంతం ఇక్కడితో ముగియలేదు, దీని వెనుకాముందు ఇంకెన్నో కథాకమామీషులున్నాయి.



**లొసుగుల ఆధారంగా భూబాగోతాలు**

*మరాటి మల్లేష్, సామాజిక కార్యకర్త*



బోడుప్పల్‌లో వందల ఎకరాల వక్ఫ్ భూములు అన్యాక్రాంతమవు తున్నాయి. వక్ఫ్ బోర్డు లొసగులను కొందరు తమ స్వలాభానికి వాడుకుంటున్నారు. తప్పుడు మార్గంలో సబ్ రిజిస్ట్రార్, వక్ఫ్ ఇన్‌స్పెక్టర్ సహకారంతో కోట్లు కొల్లగొడుతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ చేసి వక్ఫ్ బోర్డు భూములను రక్షించాలి.

## సేఫ్ ల్యాప్రోస్కోపిక్ కొలీసిస్టెక్టమీపై సీఎంఈ



**కరీంనగర్ (జనంసాక్షి) :** కరీంనగర్‌లోని ప్రతిమ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (పీఐఎంఎస్) సాధారణ శస్త్రచికిత్స విభాగం ఆధ్వర్యంలో జనవరి 24, 25వ తేదీల్లో 'సేఫ్ ల్యాపరోస్కోపిక్ కొలీసిస్టెక్టమీ' అంశంపై రెండు రోజుల పాటు నిరంతర వైద్య విద్యా కార్యక్రమం (సీఎంఈ) ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రసిద్ధ మినిమల్ యాక్సెస్ శస్త్రచికిత్స నిపుణుడు డా.సి. పళనివేలు తన అనుభవాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని, మినిమల్ యాక్సెస్ సర్జరీ అభివృద్ధిలో తన విశేష కృషిని వైద్యులతో పంచుకున్నారు. ఆయన వైద్య ప్రస్థానం యువ శస్త్రచికిత్స వైద్యులకు ఎంతో ప్రేరణగా నిలిచింది. సీఎంఈ రెండవ రోజు తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ శస్త్రచికిత్స నిపుణులు లైవ్ ల్యాప్రోస్కోపిక్ కొలీసిస్టెక్టమీ శస్త్రచికిత్స ప్రదర్శనలు నిర్వహించి, సురక్షిత శస్త్రచికిత్స విధానాలపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి అనేక మంది జనరల్ సర్జన్లు, పీజీ విద్యార్థులు హాజరై శాస్త్రీయ చర్చల్లో పాల్గొన్నారు. ఈ విజయవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రతిమ ఇనిస్టిట్యూట్ సాధారణ శస్త్రచికిత్స విభాగానికి హాజరైన వైద్యులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాధారణ శాస్త్ర చికిత్స విభాగం హెచ్‌ఓడి డాక్టర్ అరుణ్ కటారి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గీతారెడ్డి, డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వర బాబు, సాధారణ వైద్య చికిత్స విభాగం డాక్టర్లు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐఓబీలో స్ఫూర్తిమంతంగా వేడుకలు



**హైదరాబాద్ జనవరి 26 (జనంసాక్షి) :** హైదరాబాద్‌లోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (ఐఓబీ) ప్రాంతీయ ప్రధాన కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహంగా, దేశభక్తి పూరిత వాతావరణంలో జరిగాయి. ముఖ్యంగా ఈ ఏడాది "150 సంవత్సరాల వందేమాతరం" అనే విశిష్ట థీమ్‌తో ఈ వేడుకలను నిర్వహించడం విశేషం. జాతీయ స్ఫూర్తిని, బ్యాంకు నిబద్ధతను చాటిచెప్పేలా సాగిన ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ గోపాల్ ఎస్, డెప్యూటీ జనరల్ మేనేజర్ శివరామ కుమార్, ఎన్‌ఏఓ డీజీఎం చంద్రమణి జల్లి, ఆర్‌ఎల్పీసీ ఏజీఎం షాబాజ్ అహ్మద్, ఏజీఎం సందీప్ కుమార్ చౌదరి, చీఫ్ మేనేజర్ విశ్వాష్, చీఫ్ మేనేజర్ సమీర్ బిస్వాస్, డోలా శ్రీధర్ సత్యనారాయణ స్వామి పాల్గొన్నారు.

## స్వర్ణ నంది పురస్కారం అందుకున్న సంజయ్ ఆనంద్

**శేరిలింగంపల్లి, జనవరి 26 (జనంసాక్షి) :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా కళా నిలయం స్వచ్ఛంద సేవ సొసైటీ వారి ద్వారా స్వర్ణ నంది పురస్కారాన్ని గచ్చిబౌలి కి చెందిన పిల్లి సంజయ్ ఆనంద్ అందుకున్నారు.సరస్వతి ఉపాసకులు శ్రీ దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా అవార్డు అందుకోగా,సినీ నటులు గుండు సుదర్శన్ శాలువతో సన్మానించారు.పిల్లి ఆనందరావు, జయశ్రీ దంపతుల కుమారుడైన సంజయ్ ఆనంద్ ఎం బి ఎ విద్యని అభ్యసించి, హైదరాబాద్ లో వ్యాపార వేత్తగా స్థిరపడి గోగ్రీన్ సొసైటీ ద్వారా అనేక సేవ కార్యక్రమాలు చేపడుతుంటారు.ముఖ్యంగా గో సంరక్షణ కార్యకర్తగా గోవుల పోషణ కోసం ప్రతి సంవత్సరం అనేక రకాలుగా తన సంపాదనలో కొంత బాగాన్ని గోవుల కోసం కేటాయిస్తారు.గో రక్షణ తో పాటుగా నిరుపేద, అనాధ పిల్లల విద్య కోసం పుస్తకాల పంపిణి మరియు ఆరోగ్య రక్షణ కోసం మందుల ను అందజేస్తారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ అవార్డు నా భాద్యత నీ మరింత పెంచిందని రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తానని అన్నారు. ఈ సేవ చేయడానికి కారణం అయినా తల్లి దండ్రులకు ఎప్పటికి రుణపడి ఉంటానని తెలిపారు. తన తండ్రి పెంపకం లో సేవ దృక్పదాన్ని అలవర్చు కొన్నానని గుర్తు చేశారు. ప్రస్తుతం గో గ్రీన్ సొసైటీ కి సంజయ్ ఆనంద్ ప్రెసిడెంట్ గా ఉన్నారు.ఈ కార్యక్రమం లో బ్రాహ్మశ్రీ జోషి మధుసూదన శర్మ, సామాజిక వేత్త చందు ఆంజనేయులు,సొసైటీ సభ్యులు సురేందర్ తదితరులు పాల్గొన్నారు

## నాంపల్లి సీఐ దూది రాజుకు ఉత్తమ సేవా పురస్కారం

### జిల్లా కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం



**మర్రిగూడ, జనవరి 26( జనం సాక్షి) :** శాంతిభద్రతల పరిరక్షణలో అంకితభావంతో పనిచేస్తూ, వృత్తిపరంగా ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను, నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ దూది రాజును జిల్లా యంత్రాం గం అభినందించింది. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా, నల్లగొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో, ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనకు ఈ గౌరవం దక్కింది. జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ల చేతుల మీదుగా సీఐ దూది రాజు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. నాంపల్లి సర్కిల్ పరిధిలో లాఅండ్‌ఆర్డర్‌ను సమర్థవంతంగా నిర్వహించడం, ప్రజలకు అందుబాటులో ఉంటూ, అంకితభావంతో విధులను నిర్వర్తించడం, తన పరిధిలోని నేరాలను అదుపు చేయడంలో కీలక పాత్ర పోషించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఈ గౌరవం దక్కింది.. ఈ సందర్భంగా సీఐ దూది రాజు మాట్లాడుతూ.. తన విధి నిర్వహణను గుర్తించి, ఈ పురస్కారాన్ని అందించినందుకు గాను జిల్లా ఉన్నతాధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు తనపై బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. సీఐ పురస్కారం అందుకోవడం పట్ల పలువురు తోటి అధికారులు, సిబ్బంది, స్థానిక నేతలు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు అభినందనలు తెలిపారు.

**జిల్లా ఉత్తమ వైద్య అధికారిగా డాక్టర్ దీపక్**



మర్రిగూడలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దీపక్ ఆస్పత్రిలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను గణతంత్ర దినోత్సవ సందర్భంగా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్, డిఎంహెచ్వో పుట్ల శ్రీనివాస్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ మెడికల్ ఆఫీసర్ అవార్డున అందుకున్నారు.జిల్లా ఉత్తమ మెడికల్ ఆఫీసర్ అవార్డు అందుకున్న డాక్టర్ దీపక్ మండల ప్రజలు, రాజకీయ నాయకులు,ఆసుపత్రి సిబ్బంది అభినందించారు.



## ప్రజలు చైతన్యవంతులై ముందుకు సాగాలి

### మియాపూర్ సర్కిల్ డిసి

**శేరిలింగంపల్లి, జనవరి 26 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి మియాపూర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. సర్కిల్ పరిధి ఆయా డివిజన్ల కార్పొరేటర్లు జాతీయ పతాకావిష్కరణోత్సవ కార్యక్రమానికి హాజరై వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఉప కమిషనర్ శశిరేఖ జాతీయ పతాకావిష్కరణ గావించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి భారతీయుడు దేశభక్తిని కలిగి ఉండి చైతన్యవంతమైన ఆలోచనతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని, దేశ కీర్తిని ప్రపంచ పటంపై ఇనుమడింప చేయాల్సిన బాధ్యతను ఆమె గుర్తుచేశారు. ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాలను ఆవుపోసన పట్టి భారతరత్న బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్దదని, నేడు ప్రపంచ పటంపై సగర్వంగా భారతదేశం తలెత్తుకుంటుందంటే అది ఆయన చలవేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ తదితర విభాగాల అధికారులు, ఆయా ప్రాంతాల నాయకులు, కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

*యాచారం : విధి నిర్వహణలో ఉన్న ఎస్సై మధుపై కారుతో దాడికి పాల్పడ్డ నిందితులు కేసరి శ్రీకర్, నితిన్‌లను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఆదివారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఉండగా, నిందితులు ఎస్సైని ఢీకొట్టి పరారయ్యారు. చట్టం ముందు అందరూ సమానమేనని, విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ నందీశ్వర్ రెడ్డి హెచ్చరించారు.*





## మానవత్వం చాటిన మర్రిగూడ తహసీల్దార్

- నిరాశ్రయులకు కొండంత అండగా నిలిచిన జక్కర్తి
- రూ.2.80 లక్షల ఆర్థిక సాయం 20 కుటుంబాలకు
- గణతంత్ర దినోత్సవంలో సామాజిక బాధ్యత చాటిన అధికారి

**మర్రిగూడ, జనవరి 26 (జనం సాక్షి) :** గణతంత్ర దినోత్సవ వేళ మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్, తన ఉదారతను చాటుకుని అందరి ప్రశంసలు అందుకున్నారు. కేవలం పరిపాలనకే పరిమితం కాకుండా, సామాజిక బాధ్యతతో నిరాశ్రయులకు కొండంత అండగా నిలిచారు.

2 లక్షల 80 వేల ఆర్థిక సహాయాన్ని, 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని, మండలంలోని సుమారు 20 నిరుపేద కుటుంబాలకు, తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ ఆర్థిక భరోసాను కల్పించారు. తన స్నేహితుల సహకారంతో సేకరించిన, మొత్తం రెండు లక్షల ఎనభై వేల రూపాయల నగదును ఆయా కుటుంబాలకు అందజేశారు.. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు, ఈ సాయం అందడం పట్ల బాధితులు హర్షం వ్యక్తం చేసారు. స్నేహితుల తోడ్పాటుతో బృహత్తర కార్యం, వృత్తిరీత్యా బిజీగా ఉన్నప్పటికీ, సమాజంలో అణగారిన వర్గాల కోసం ఏదైనా చేయాలనే తపనతో, తహసీల్దార్ తన స్నేహితుల బృందాన్ని సమన్వయం చేశారు. వారందరి భాగస్వామ్యంతో ఈ భారీ మొత్తాన్ని సమకూర్చి, అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, నేరుగా సాయం అందేలా ఆయన చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ అధికారిగా విధి నిర్వహణలో ఉంటూనే, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో జక్కర్తి చూపిన చొరవను, మర్రిగూడ మండల ప్రజలు కొనియాడుతున్నారు. అధికారి అంటే కేవలం సంతకాలు పెట్టే వ్యక్తి మాత్రమే కాదు, ప్రజల కష్టాలను గుర్తించి సహాయం చేసే గుణం ఉండాలని ఆయన నిరూపించారని స్థానికులు చర్చించుకుంటున్నారు. గణతంత్ర దినోత్సవం అంటే కేవలం జెండా ఎగురవేయడమే కాదు, పౌరులందరికీ సామాజిక న్యాయం అందించడం, మా వంతుగా కొంత మందికైనా సాయం చేయగలిగినందుకు సంతోషంగా ఉందని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ అన్నారు.


## ఎస్‌బీఐలో 150 సంవత్సరాల వందేమాతరం



**హైదరాబాద్ :** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్థానిక ప్రధాన కార్యాలయం, హైదరాబాద్ 77వ గణతంత్ర దినోత్సవాన్ని "150 సంవత్సరాల వందేమాతరం" అనే థీమ్‌తో జరుపుకుంది. ఎస్ బీఐ, హైదరాబాద్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్ రాధాకృష్ణన్, ఎల్‌హెచ్‌ఓ ప్రాంగణంలోని నార్తర్న్ లాన్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాధాకృష్ణన్ అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు, సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు, బ్యాంకు సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నమ్మకంతో కూడిన రవాణా సేవలు సంస్థకు ఎంతో ముఖ్యం

### బస్ భవన్లో గణతంత్ర దినోత్సవ వేడుకలో వీసీ అండ్ ఎండీ



**హైదరాబాద్ :** బస్ భవన్లో గణతంత్ర దినోత్సవ సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ వీసీ అండ్ ఎండీ నాగిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. సంస్థ ఉన్నతాధికారులతో కలిసి మహనీయుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సంస్థ అధికారులు, సిబ్బందితో పాటు ప్రజా రవాణా వ్యవస్థను ఆదరిస్తోన్న ప్రయాణికులకు 77 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. టీజీఎస్ ఆర్టీసీని దేశానికి ఆదర్శమైన సురక్షిత ప్రజారవాణా సంస్థగా నిలబెడదాం. ఉద్యోగులందరి సంక్షేమం, సంతృప్తి, ప్రజలకు నాణ్యమైన సేవలను అందించడం..ఈ రెండింటి కోసం నేను నా శాయశక్తులా కృషి చేస్తాను అని తెలియజేశారు. ఈ వేడుకలో ఈడీలు మునిశేఖర్, వెంకన్న, సీటీఎంలు శ్రీధర్, శ్రీదేవి, సీపీఎం ఉషాదేవి, జాయింట్ డైరెక్టర్ (విఅండ్ఎస్) నర్మద పాల్గొన్నారు.



## ఎన్‌ఎండీసీలో ఘనంగా గణతంత్ర వేడుక

**హైదరాబాద్, జనవరి 26 (జనంసాక్షి) :** భారతదేశంలో అతిపెద్ద ఇనుప ఖనిజ ఉత్పత్తిదారు, బాధ్యతాయుతమైన గని సంస్థ ఎన్‌ఎండీసీ హైదరాబాద్ లోని తన కార్పొరేట్ కార్యాలయంలో, దేశవ్యాప్తంగా మైనింగ్ ప్రాజెక్టులలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని దేశభక్తి ఉత్సాహంతో, పురోగతి స్ఫూర్తితో జరుపుకుంది. భారతదేశ మౌలిక సదుపాయాల వృద్ధికి, స్థిరమైన భవిష్యత్తుకు కీలక పాత్ర పోషించే పాత్రను పునరుద్ఘాటిం చింది. అమితవ ముఖర్జీ, ఎన్‌ఎండీ సీనియర్ మేనేజ్ మెంట్, ఉద్యోగుల సమక్షంలో ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించా రు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (టెక్నికల్) వినయ్ కుమార్, డైరెక్టర్ (ప్రొడక్షన్) జయ్‌దీప్ దాస్‌గుప్తా, డైరెక్టర్ (హెచ్ఆర్) జి ప్రియదర్శిని, సీవీవో సి నీలకంఠ రెడ్డి, ఇతర సీనియర్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
27 జనవరి 2026

# జూబ్లీహిల్స్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- జూబ్లీహిల్స్‌లో పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, జనవరి26 (జనంసాక్షి) :** నగరంలోని జూబ్లీహిల్స్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. ఈ నియోజకవర్గం నుంచి చదువుకున్న యువకుడిని నిలబెట్టి ప్రజలే గెలిపించారని పేర్కొన్నారు. రాజకీయాలు వ్యవస్థలో చాలా ముఖ్యమైనవని, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అన్ని రోడ్ల పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సోమవారం జూబ్లీహిల్స్‌లో పర్యటించిన ఆయన.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు ప్రజలకు సేవ చేయాలనే తపన ఉందని, అలాంటి నాయకుడితో కలిసి అభివృద్ధి పనులు చేయించుకోవాలని ప్రజలకు మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. భవిష్యత్తులో నవీన్ యాదవ్ పెద్ద స్థాయి నాయకుడిగా ఎదుగుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ అంటే చాలా అభివృద్ధి చెందిన ప్రాంతమని అనుకున్నప్పటికీ, ఇంకా ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. హైదరాబాద్ నగరంలో కాలుష్యం తీవ్రంగా పెరిగిందని, పరిశ్రమలను నగరానికి దూరంగా ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని వెల్లడించారు. అలాగే కమలాపురి కాలనీలో ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పట్టణ సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

# ఎన్నికల ప్రక్రియలో పెరిగిన మహిళల భాగస్వామ్యం

- ఎన్నికల హామీలు అమలుకు నిలదీస్తున్న మహిళలు
- ఐద్వా సమావేశంలో ప్రొఫెసర్ శాంతాసిన్హా



**హైదరాబాద్, జనవరి 26 (జనంసాక్షి) :** దేశవ్యాప్తంగా ఎన్నికల పక్రియలో మహిళల భాగస్వామ్యం పెరుగు తున్నదని, పోలింగ్ కేంద్రాల్లో వారి ఓటింగ్ శాతమే అధికంగా ఉంటోందని రామన్ మెగసెసే అవార్డు గ్రహీత, ఐద్వా రిసెప్షన్ కమిటీ చైర్పర్సన్ ప్రొఫెసర్ శాంతాసిన్హా తెలిపారు. ఎన్నికల హామీలు అమలు చేయకుంటే ప్రజాప్రతినిధులను నిలదీస్తున్నది కూడా మహిళలేనని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా మహిళల్లో పెరుగుతున్న రాజకీయ చైతన్యానికి ఇది నిదర్శనమన్నారు. ఐద్వా 14వ అఖిల భారత మహాసభలో ఆమె స్వాగతోపన్యాసం చేశారు. మహిళా చైతన్యం మరింత విస్తరించాల్సి ఉందని, పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోగలమని పేర్కొన్నారు. రాష్ట్రంలో మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలా దేవి, మంత్రాల రాములమ్మ, సుగుణమ్మ, చాకలి ఐలమ్మ వంటి మహిళల పోరాట స్ఫూర్తి కొనసాగుతూనే ఉందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దళిత మహిళలు పురుషులతో కలిసి పోరాడారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా వారు తమ ఇళ్లలోనే హింస, నిర్బంధాలను ఎదుర్కొన్నారని తెలిపారు. ఈ ప్రతిఘటనే మహిళా వర్గపోరాట ఉద్యమాన్ని నిర్మించిందన్నారు. దేశవ్యాప్తంగా అనేకమంది మహిళలు మిల్లులు, పొలాలు, అసంఘటిత రంగాల్లో అణచివేతకు గురవుతున్నారని, వారికి అండగా ఐద్వా నిలుస్తోందని తెలిపారు. కోయంబత్తూరులోని మహిళా మిల్లు కార్మికులు పోలీసుల అణచివేతకు వ్యతిరేకంగా దృఢంగా నిలిచారని, కోల్కత్తాలో జ్యూట్ కార్మికులు సామూహిక తొలగింపులను ప్రతిఘటించారని, ముంబైలోని ధన్రాజ్ కాటన్ మిల్లులోని మహిళా కార్మికులు లేఆఫ్ కు వ్యతిరేకంగా పోరాడాలని, లారీఛార్జి నుంచి కూడా ఎదుర్కొన్నారని వివరించారు. పోరాటాలన్నీ మహిళాశక్తికి స్ఫూర్తివంతమైవన్నారు. 2024 లోక్సభ ఎన్నికల్లో 19 రాష్ట్రాల్లో మహిళా ఓటర్లు పురుషుల కంటే ఎక్కువగా ఉన్నారని. వారే నిర్ణయాత్మక శక్తిగా మారుతున్నారని శాంతా సిన్హా పేర్కొన్నారు. ఈ ప్రమాదాన్ని గమనించే ఇప్పుడు ఎస్ఐఆర్ పేరుతో మహిళల ఓట్లను తొలగించే చర్యలకు పాల్పడుతున్నారని వివరించారు. రాజ్యాంగం ప్రకారం లింగభేదం లేకుండా చట్టం ముందు అందరూ సమానమేనని, కానీ ఉపాధిలో, సమాన పనికి సమాన వేతనంలో భేదాలున్నాయని తెలిపారు. మహిళలకు ప్రసూతి ఉపశమనం, రాజకీయ ప్రాతినిధ్యం, గౌరవం వంటివి అవిశ్రాంత పోరాట ఫలితంగా వచ్చాయని గుర్తు చేశారు. మహిళల పోరాటాల ఫలితంగానే వరకట్నం, గృహహింస, లైంగిక హింసకు వ్యతిరేకంగా చట్టాలు సాధించుకోగలిగామన్నారు. మహిళా సాధికారతలో ప్రధానంగా పనిచేసే హక్కు, విద్యా హక్కు, ఆరోగ్య హక్కు విషయంలో అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయని వివరించారు. కులం, లింగం, తరగతి వంటి విభజన ద్వారా అత్యంత అవమానకరమైన, అసురక్షిత పనులకు మహిళలను పరిమితం చేస్తున్నారని, దీన్ని వ్యతిరేకించాలని కోరారు. దేశవ్యాప్తంగా ఆశా వర్కర్లు, అంగన్వాడీలు చేస్తోన్న పోరాటాలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయన్నారు. అనేక రాష్ట్రాల్లో 8వ తరగతి తర్వాత పెద్ద సంఖ్యలో బాలికలు చదువు మానేస్తున్నారని, ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలు లేకపోవడం, రక్షణలేదని ప్రయాణం వంటి కారణాలు శ్రామిక తరగతి కుటుంబాలకు విద్యను దూరం చేస్తున్నాయని, ఫలితంగా బాల్య వివాహాలు పెరుగుతున్నాయని వివరించారు. దళిత, ఆదివాసీ బాలికలు ఈ ముప్పును తీవ్రంగా ఎదుర్కొంటున్నారన్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణ బాధ్యతలు ప్రభుత్వాలవేనని స్పష్టం చేశారు. దీనికోసం పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు, పని స్థలం నుంచి వీధి వరకు సమిష్టి పోరాటాలకు 'ఐద్వా' మహాసభరూపకల్పన చేయాలని అభిలాషించారు. ఐద్వా అఖిల భారత మహాసభలో పలువురు సౌహార్ద సందేశాలు ఇచ్చారు. ఆలిండియా మహిళా సాంస్కృతిక సంఘటన్ అధ్యక్షులు శోభ మాట్లాడుతూ 21వ శతాబ్దంలో కూడా ఆడపిల్లను పుట్టనివ్వని దుస్థితిని చూస్తున్నామన్నారు. మహిళల పట్ల సమాజ దృక్పథం ఇంకా పాతకాలపు ఆలోచనలతోనే ఉందన్నారు. భూస్వామ్య విలువలే అనుసరించబడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు కరువయ్యాయన్నారు. పెట్టుబడిదారీ విధానం వల్ల పేదరికం, నిరుద్యోగం వంటి అనేక సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. పాత కాలపు ఆలోచనలను విడనాడి భూస్వామ్య, పెట్టుబడిదారీ భావజాలాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని కోరారు. సమాజంలోని సమానత్వ భావనకు పెను ముప్పు పొంచి ఉందని ఆలిండియా ప్రోగ్రెసివ్ ఉమెన్స్ అసోసియేషన్ కార్యదర్శి నాగమణి అన్నారు. మహిళలు పోరాటాల ద్వారా సాధించుకున్న పురోగతిని, కష్టార్జితాన్ని నిర్వీర్యం చేసేలా చట్టాలను మారుస్తున్నారని విమర్శించారు. ఆశారాం బాపు, కుల్దీప్ సింగ్ వంటి లైంగిక దాడి నిందితులను విడుదల చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.. రాజకీయాల్లో మహిళలకు సమాన ప్రాతినిధ్యం అనేది అందని ద్రాక్షలాగే ఉందన్నారు. తెలంగాణ బాస్కెట్ బాల్ క్రీడాకారిణి విహారెడ్డికి సన్మానం ఐద్వా అఖిల భారత మహాసభ వేదికపై తెలంగాణ బాస్కెట్ బాల్ క్రీడాకారిణి విహారెడ్డిని నాయకులు సన్మానించారు. ఆమె మరింత రాణించాలని ఆకాంక్షించారు.

# వివాదంలో చైనా ఉన్నత సైన్యాధికారి

- అణ్వాయుధ రహస్యలు లీక్ చేశారన్న ఆరోపణలు

**బీజింగ్, జనవరి 26 (జనంసాక్షి) :** చైనాలో అత్యంత శక్తిమంతమైన సైనికాధికారి ఒకరు అవినీతి, రహస్యాల చేరవేత వివాదంలో ఇరుక్కున్నారు. అవినీతితో పాటు కీలకమైన అణ్వాయుధాల రహస్యాలను అగ్రరాజ్యానికి లీక్ చేశారన్న ఆరోపణలు రావడంతో ఆయనపై దర్యాప్తు మొదలైనట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ వార్త చైనా మిలిటరీలో తీవ్ర చర్చనీయాంశమైంది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు సన్నిహితుడైన జనరల్ జాంగ్ యూక్సియా.. ప్రస్తుతం ఆ దేశ సెంట్రల్ మిలిటరీ కమిషన్ వైస్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీలో అత్యున్నత స్థాయి అధికారి కూడా అయిన ఆయన, ఇలాంటి ఆరోపణలు ఎదుర్కోవడంతో తీవ్ర చర్చగా మారింది. ఇటీవల జాంగ్‌పై అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ సంచలనాత్మక కథనం ప్రచురించింది. చైనా అణ్వాయుధ ప్రోగ్రామ్‌కు సంబంధించిన కీలక సాంకేతిక డేటాను జాంగ్ అమెరికాకు లీక్ చేశారన్నది దాని సారాంశం. చైనీస్ మిలిటరీలోని ఉన్నతస్థాయి వర్గాలను ఉటంకిస్తూ వాల్‌స్ట్రీట్ జర్నల్ ఆ కథనం రాసింది. అంతేకాదు.. ప్రమోషన్ల విషయంలో జాంగ్ యూక్సియా పెద్దఎత్తున లంచాలు తీసుకున్నాడని, కిందిస్థాయి ఉద్యోగులపై వేధింపులు, ఆయుధ పరికరాల కొనుగోళ్లలో అవినీతికి పాల్పడ్డాడని ఆయనపై ఆరోపణలు వచ్చినట్లు ఆ కథనం తెలిపింది. దీంతో చైనా రక్షణ మంత్రిత్వశాఖ ఆయనపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించినట్లు పేర్కొంది. అవినీతి నిర్మూలనకు చైనా కమ్యూనిస్ట్ పార్టీ చేపట్టిన కఠిన చర్యల్లో భాగంగానే జాంగ్‌పై దర్యాప్తు జరుగుతోందని వాషింగ్టన్‌లోని చైనా ఎంబసీ అధికార ప్రతినిధి చెప్పినట్లు ఆ కథనం తెలిపింది. అయితే, దీనిపై చైనా నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటనేదీ రాలేదు. ఇదిలాఉండగా.. ఈ కథనం తర్వాత సామాజిక మాధ్యమాల్లో జాంగ్‌పై మరిన్ని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు వ్యతిరేకంగా సైనిక తిరుగుబాటుకు ప్రయత్నం జరిగిందనే ప్రచారం జోరందుకుంది. ఈ క్రమంలోనే జాంగ్‌తో పాటు మరికొంతమంది సీనియర్ జనరల్స్‌ను నిర్బంధించినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే, వీటిని చైనా అధికారులు గానీ.. పశ్చిమదేశాల నిఘా సంస్థలు గానీ ధ్రువీకరించలేదు. దీంతో ఇది చర్చగానే సాగుతోంది.

# రాజ్యాంగాన్ని కాలరాసిన ఇందిర

- అదేబాటలో కాంగ్రెస్ పాలకులు
- బిజెపి కార్యాలయంలో జెండా ఎగరేసిన రామ్



**హైదరాబాద్, జనవరి26 (జనంసాక్షి) :** రాజ్యాంగంలో కల్పించిన మౌలిక హక్కులను మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కాలరాశారని.. ఇందిరా, రాజీవ్ గాంధీల బాటలోనే రాహుల్ గాంధీ నడుస్తున్నారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు. భారతీయులకు మాత్రమే ఓటు హక్కు ఉండాలని... ఇతర దేశాలకు చెందిన వారికి ఓటు హక్కు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చాలా మంది రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేశారని... నెహ్రూ రాజ్యాంగాన్ని పక్కకు పెట్టారని విమర్శించారు. మొదటిసారి రాజ్యాంగాన్ని అవమానించింది నెహ్రూ అని... అంబేద్కర్‌ను అవమానించారని ఆరోపించారు. అంబేద్కర్‌ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్‌ది అంటూ విరుచుకుపడ్డారు.సీఐఆర్ పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. గ్రామీణ ఉపాధి పథకంలో కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. పేదలకు మేలు చేయాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమని తెలంగాణ బీజేపీ చీఫ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ 60 ఏళ్లపాటు దేశాన్ని దోచుకుందని.. పేదలకు మేలు చేసే పథకాలను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని రాష్ట్ర బీజేపీ చీఫ్ విమర్శించారు. రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. అంబేద్కర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం భారతరత్న ఇవ్వలేదని గుర్తుచేశారు. అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని గౌరవించింది మోదీ ప్రభుత్వమని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రైతులకు ఏమీ చేయలేదని, ప్రధాని కిసాన్ యోజన ద్వారా రైతులకు మోదీ మేలు చేస్తున్నారని పేర్కొన్నారు. మజ్లిస్‌తో కలిసి కాంగ్రెస్ పని చేస్తోందని... కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు అవినీతి పార్టీలంటూ వ్యాఖ్యలు చేశారు. రెండు పార్టీలను తరిమికొట్టి బీజేపీని ఆదరించాలని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఎంపీ లక్ష్మణ్ సహా పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకల్లో విషాదం

- గుండెపోటుతో ఎస్ఐ మృతి

**ముంబై, జనవరి26 (జనంసాక్షి) :** మహారాష్ట్రలోని ధరాశివ్ జిల్లాలో రిపబ్లిక్ వేడుకల సందర్భంగా సోమవారంనాడు విషాద ఘటన చోటుచేసుకుంది. జెండా ఆవిష్కరణ జరుగుతుండగా విధి నిర్వహణలో ఉన్న పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ మోహన్ జాదవ్ గుండెపోటుతో ఒక్కసారిగా కుప్పకూలారు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన సిబ్బంది ఆయనను ఆసుపత్రికి తరలిస్తుండగా కన్నుమూశారు. ఈ ఘటన స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ధరాశివ్ జిల్లా ఉమర్గా టౌన్‌లో గణతంత్ర వేడుకలు జరుగుతుండగా మోహన్ జాదవ్ గుండెపోటుతో కన్నుమూసినట్టు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపింది. జాతీయపతాకానికి అధికారులు, సిబ్బందితో కలిసి వందనం చేస్తుండగా అకస్మాత్తుగా ఆయన గుండెపోటుతో వెనక్కి పడిపోయారని, దీంతో తలకు తీవ్రగాయమైందని తెలిపింది. వెంటనే సిబ్బంది ఆయనను ఉమర్గాలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని పేర్కొంది. గుండెపోటుతో ఆయన మరణించినట్టు ప్రాథమిక సమాచారంలో వెల్లడైంది.

## తలకిందులుగా జెండా ఆవిష్కరణ

**మెదక్, జనవరి 26 (జనంసాక్షి) :** మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని ఆర్టీవో కార్యాలయంలో జాతీయ జెండా అవమానానికి గురైన ఘటన కలకలం రేపింది. స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల సందర్భంగా ఆర్డీవో మహిపాల్ రెడ్డి జాతీయ జెండాను తలక్రిందులుగా ఆవిష్కరించడం వివాదానికి దారితీసింది. జెండా ఆవిష్కరణ అనంతరం అక్కడ ఉన్న స్థానికులు ఈ విషయాన్ని గమనించి అధికారులకు సూచించారు. దీంతో అప్రమత్తమైన ఆర్డీవో వెంటనే జెండాను సరిచేసి రెండోసారి సక్రమంగా ఎగరవేశారు. అయితే అప్పటికే ఈ ఘటనపై విమర్శలు మొదలయ్యాయి. జాతీయ జెండా ఆవిష్కరణ వంటి కార్యక్రమంలో ఈ తరహా నిర్లక్ష్యం ఎలా జరిగిందని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయంలోనే ఇలాంటి తప్పిదం జరగడం బాధాకరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## చైనా మాంజాకు మరొకరు బలి

**హైదరాబాద్, జనవరి26 (జనంసాక్షి) :** కూకట్‌పల్లిలో నిషేధిత చైనా మాంజా ఒక నిండు ప్రాణాన్ని బలిగొంది. సంగారెడ్డి జిల్లా కాజీపల్లికి చెందిన తండ్రి తన ఇద్దరు కుమార్తెలతో కలిసి బైక్‌పై కూకట్‌పల్లికి వస్తుండగా, వివేకానందనగర్ జాతీయ రహదారి వద్ద గాలిపటం చైనా మాంజా ఐదేళ్ల చిన్నారి నిష్విక ఆదిత్య మెడకు బలంగా చుట్టుకుంది. ఒక్కసారిగా చిన్నారి కేకలు వేయడంతో తండ్రి బైక్ ఆపి చూసేసరికి, మాంజా కోసుకుపోవడంతో మెడ భాగం నుంచి తీవ్ర రక్తస్రావం జరిగింది. వెంటనే బాధితుడిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే చిన్నారి మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. కళ్ల ముందే కూతురు ప్రాణాలు కోల్పోవడంతో ఆ తండ్రి రోదనలు మిన్నంటాయి. ఈ హృదయ విదారక ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, నిషేధం ఉన్నప్పటికీ చైనా మాంజా విక్రయిస్తున్న వారిపై దర్యాప్తు ప్రారంభించారు. ప్రభుత్వ హెచ్చరికలను బేఖాతరు చేస్తూ ఇలాంటి ప్రమాదకర దారాలను వాడటం వల్ల సామాన్యుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పద్మ అవార్డు ఘనత మీదే

- నన్ను ఆదరించిన తెలుగు ప్రేక్షకులదే
- నటకిరీటి రాజేంద్రప్రసాద్ వెల్లడి



**హైదరాబాద్, జనవరి26 (జనంసాక్షి) :** 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వం పద్మ అవార్డు గ్రహీతల పేర్లు విడుదల చేయగా నటకిరీటి రాజేంద్రప్రసాద్ కి పద్మ శ్రీ లభించింది. తనకు పద్మశ్రీ అవార్డు రావడంతో రాజేంద్రప్రసాద్ స్పందించారు. నా ప్రాణానికి ప్రాణమైన తెలుగు ప్రేక్షక దేవుళ్ళందరికీ నమస్కారం. ఈ రోజు నా జీవితంలో ఎంతో సంతోషకరమైన రోజు. భారత ప్రభుత్వం నాకు పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించింది అని తెలిసినప్పటినుండి నా కళ్ళు ఆనందంతో నిండిపోయాయి. ఒక నటుడిని గుర్తించి ఇంతటి గొప్ప గౌరవాన్ని అందించిన భారత ప్రభుత్వానికి నా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. అలాగే నా పేరుని ఈ పురస్కారానికి సిఫార్సు చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, పెద్దలందరికీ నా ప్రత్యేక కృతజ్ఞతలు అని అన్నారు. కానీ నిజం చెప్పాలంటే అవార్డు నాది కాదు, మీది. 48 ఏళ్లుగా నన్ను ఒక నటుడి గానే కాకుండా, మీ ఇంట్లో ఒక మనిషిగా, మీలో ఒకటిగా గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారు. నేను నవ్వించిన, ఏడిపించిన, మా రాజేంద్రప్రసాద్ అని మీరు చూపించిన ఆప్యాయత నాకు దక్కిన నిజమైన అదృష్టం. ఆ ప్రేమే ఈరోజు నన్ను ఇక్కడ వరకు నడిపించింది. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు నన్ను సొంత బిడ్డలాగా ఆదరించారు. మీ రుణం ఈ జన్మలో తీర్చుకోలేను. నాతోపాటు ఈ ఏడాది పద్మ పురస్కారాలను అందుకుంటున్న దేశంలోని మహానుభావులు అందరికీ నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మీ ఆశీస్సులు ఎప్పుడూ నామీద ఇలాగే ఉండాలి. బ్రతికున్నంత వరకు సర్వదా, మీ రాజేంద్రప్రసాద్.' అని పేర్కొన్నారు.

# మురళీమోహన్, రాజేంద్రప్రసాద్‌లకు చిరు సత్కారం

- స్వయంగా ఇంటికి వెళ్లి శాలువ కప్పి సన్మానం





**హైదరాబాద్, జనవరి 26 (జనంసాక్షి) :** తెలుగు రాష్ట్రాల నుంచి ఐదుగురు ప్రముఖులతో పాటు సీనియర్ నటులు మురళీ మోహన్, రాజేంద్ర ప్రసాద్‌లు పద్మశ్రీ అవార్డులకు ఎంపిక అయ్యారు. అయితే ఈ ఆనందాన్ని మరింత ప్రత్యేకంగా మార్చారు మెగాస్టార్ చిరంజీవి. చిరంజీవి స్వయంగా మురళీ మోహన్, రాజేంద్ర ప్రసాద్‌ల నివాసాలకు వెళ్లి వారిని శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందించి హృదయపూర్వక అభినందనలు తెలిపి తెలుగు సినిమాకు లభించిన ఈ జాతీయ గౌరవం ఒక మైలురాయిగా పేర్కొన్నారు. ఈ ముగ్గురి మధ్య జరిగిన ఆత్మీయ సంభాషణలు, దశాబ్దాల పాటు కలిసి ప్రయాణించిన అనుబంధాన్ని, పరస్పర గౌరవాన్ని ప్రతిబింబించాయి. 2006లో పద్మభూషణ్, 2024లో పద్మవిభూషణ్ అందుకున్న చిరంజీవి, ఇది చిత్ర పరిశ్రమకు నిజంగా ఒక ఆనందకరమైన రోజు అని అభివర్ణించారు. ఇదే సందర్భంలో సోషల్ మీడియా ద్వారా కూడా చిరంజీవి పద్మ అవార్డు పొందినవారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మమ్ముట్టీ, మాధవన్‌తో పాటు క్రీడారంగం నుంచి రోహిత్ శర్మ, వరల్డ్‌కప్ విజేత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, అలాగే డాక్టర్ దత్తాత్రేయుడు నోరికి అభినందనలు తెలియజేశారు.


# పదివేల కిలోల పేలుడు పదార్థాల స్వాధీనం

## రాజస్థాన్‌లో దాడులు చేసి పట్టుకున్న అధికారులు

**జయపుర, జనవరి26 (జనంసాక్షి) :** రిపబ్లిక్ డే వేళ ఇంటెలిజెన్స్ అధికారులు స్మగ్లింగ్ నెట్‌వర్క్‌ను ఛేదించారు. నిఘా వర్గాల సమాచారం మేరకు గాలింపు చర్యలు చేపట్టిన అధికారులు రాజస్థాన్‌లో 10వేల కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. నాగౌర్ జిల్లాలోని ఓ ఫామ్‌హౌస్‌లో స్మగ్లింగ్ నెట్‌వర్క్ పని చేస్తున్నట్లు సమాచారం రావడంతో ఫామ్‌హౌస్‌పై దాడి చేయగా.. 187 బస్తాల అమ్మోనియం నైట్రేట్‌తో పాటు డిటోనేటర్లు, డిటోనేటర్ వైర్లు, ఇతర పేలుడు పదార్థాలు లభ్యమైనట్లు తెలిపారు. వీటిని అక్రమ మైనింగ్‌లో వాడుతున్నట్లు అనుమానం వ్యక్తంచేశారు. సులేమాన్‌ఖాన్ అనే వ్యక్తి అరెస్ట్ చేసి, విచారణ చేపట్టామన్నారు. ప్పటివరకు ఈ పేలుడు పదార్థాలను ఎవరెవరికి సరఫరా చేశారు?, ఇందులో ఇతర రాష్ట్రాల ముఠాలకు కూడా సంబంధం ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. అక్రమ మైనింగ్ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు నిందితుడు ఈ పేలుడు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు ప్రాథమిక విచారణలో గుర్తించినట్లు అధికారులు తెలిపారు. వీటి విలువ రూ.కోట్లలో ఉంటుందన్నారు. నిందితుడిపై గతంలోనూ పేలుడు పదార్థాల సరఫరాకు సంబంధించి పలు కేసులు నమోదయ్యాయన్నారు.

# ప్రత్యేక ఆకర్షణగా మోడీ తలపాగా

- ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులాతో మోడీ
- పరేడ్ వివరాలను ఎప్పటికప్పుడు వివరిస్తూ కనిపించిన ప్రధాని



**న్యూఢిల్లీ, జనవరి26 (జనంసాక్షి) :** దేశంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ధరించిన తలపాగా అందరి దృష్టిని ఆకర్షించింది. అలాగే ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ భారతీయత ఉట్టిపడేలా డ్రెస్ ధరించారు. అయితే మరో అరుదైన దృశ్యం ఆవిష్కృతమయ్యింది. ఉర్సులాకు ప్రధాని మోదీ పరేడు వివరాలను ఎప్పటికప్పుడు వివరించారు. మోడీ వివరాలను ఆమె ఆసక్తిగా విన్నారు. ఇకపోతే ప్రధాని మోదీ ప్రకాశవంతమైన ఎరుపు, పసుపు, ఉదా, ఆకుపచ్చ రంగులు కలగలిసిన తలపాగాను ధరించారు. జరీతో నేసిన బంగారు రంగు మోటిఫ్‌లతో అది ఆకర్షణీయంగా కనిపించింది. ఈ రాజస్థానీ సంప్రదాయ తలపాగా.. పండగ వాతావరణాన్ని ప్రతిబింబించింది. అందులోని ఎరుపు.. అభిరుచి, ఉత్సుకత, ధైర్యసాహసాలకు నిదర్శనంగా చెప్తారు. అలాగే ముదురునీలం, తెలుపు రంగుల్లో ఉన్న కుర్తా పైజామా ధరించారు. పైన లేత నీలంలో ఉన్న జాకెట్ వేసుకున్నారు. మరోవైపు ఉర్సులా.. మెరూన్ రంగులో గోల్డ్ డిజైన్ చేసిన డ్రెస్ ధరించారు. ఈ వస్త్రధారణతో ఈ వేడుక కు తగ్గట్టుగా ఆమెలో భారతీయ సంప్రదాయం ఉట్టిపడింది. ఆమె సాధారణంగా ధరించే ప్యాంట్‌సూట్స్‌కు భిన్నంగా ఈ దుస్తులు వేసుకున్నారు. ఐరోపా సమాఖ్యకు ఉర్సులా తొలి మహిళా అధ్యక్షురాలు. 2019లో తొలిసారి బాధ్యతలు చేపట్టిన ఆమె.. 2024లో రెండోసారి ఎన్నికయ్యారు. 2029 వరకు ఆ బాధ్యతల్లో కొనసాగుతారు. అంతకుముందు ఆమె 2005 నుంచి 2019 వరకు జర్మనీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె ఇండియా-ఈయూ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. మరోవైపు, భారత్-ఐరోపా యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్నాయి. ఈ పర్యటనలో ఆ ఒప్పందం జరిగే అవకాశం ఉంది.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370